Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

30- 1 - 2025 | 21 | 133 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



# తొక్కిసలాట


## మహాకుంభమేళాలో భారీ విషాదం

### తొక్కిసలాటలో 30మంది మృత్యువాత

మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు

- చీకట్లో ఎటు వెళ్లాల్లో తెలియక గందరగోళంతో ఘటన
- భారీ చెత్తడబ్బాలు కూడా కారణమంటున్న సాక్షులు
- తక్షణం స్పందించిన యూపి ప్రభుత్వం
- అంబులెన్సుల్లో హుటాహుటిన క్షతగాత్రుల తరలింపు

**ప్రయాగ్‌రాజ్, (నినాదం):** పక్షంరోజులుగా కోట్లాది మంది వచ్చినా..సాఫీగా సాగిన మహాకుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట చోటు చేసుకుంది. బుధవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 30మంది మృతిచెందారని ప్రాథమిక సమాచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువుకలు అప్పగించనున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు మూడు గంటల పాటు తరలింపు పక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో.. కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం.. ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.మౌని అమావాస్య కారణంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.



### దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ తక్షణ స్పందన
సహాయక చర్యలపై సిఎంతో ప్రధాని పలుమార్లు సమీక్ష
ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా




### విఐపి సంస్కృతి వల్లనే ..

కాంగ్రెస్ నేతలు రాహుల్, ఖర్గేల విమర్శలు
యూపి సిఎం యోగిని తప్పించాలన్న అఖిలేశ్

### కుంభమేళా విషాదంపై
## చంద్రబాబు విచారం

2

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



### నేటి నుంచి వాట్సాప్
# గవర్నెన్స్‌కు శ్రీకారం


## వాట్సాప్ గ్రూప్ ద్వారా అందుబాటులోకి పౌరసేవలు

ప్రభుత్వ సమాచారంతో పాటు, ప్రజల వినతులకు అవకాశం
పౌరసేవలపై అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు

- అమరావతి, (నినాదం)

*దేశంలోనే తొలిసారిగా... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు, ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది. గురువారం నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాట్సప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మొదటిదఫాలో 161 సేవలు పౌరులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అధికారిక వాట్సప్ నంబర్‌ను ప్రకటించనుంది. ఆ ఎకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంటుంది. ఈ నంబరు వన్‌స్టాప్ సెంటర్‌లా పనిచేస్తుంది. తొలిదశలో ఇందులో 161 రకాల సేవలు అందించనున్నారు. భవిష్యత్తులో వీటిని మరింత విస్తృతం చేయనున్నారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే... ఈ వాట్సప్ ఖాతా ద్వారా సందేశం పంపిస్తుంది.*

02



ఉదాహరణకు. భారీవర్షాలు, వరదల కారణంగా.. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నాం. . మీ ప్రాంతంలో విద్యుత్తుసబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా.. ఫలానా సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదు. వైరస్‌లు వ్యాప్తిలో ఉన్నందున ఈ జాగ్రత్తలు తీసుకోండి. మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశముంది. అప్రమత్తంగా ఉండండి. మీప్రాంతంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి లాంటి సమాచారాన్ని ఒకేసారి కోట్లమందికి చేరవేస్తారు. ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే..ఈనంబరుకు మెసేజ్ చేస్తే... వెంటనే వారికి ఒక లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి.. వినతిని టైప్ చేస్తే సరిపో తుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాముఇచ్చిన వినతి పరిష్కారం ఎంత వరకూ వచ్చింది? ఎవరివద్ద ఉందనేది తెలుసుకోవచ్చు. తమ పరిధిలో మురుగు కాలవల లీకేజీలు, రోడ్లు గుంతలు వంటివి ఫొటోలు తీసి పెట్టొచ్చు. వాతావరణ కాలుష్యంపైనా ఫిర్యాదులు చేయొచ్చు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు, పథకాలలబ్ధి గురించిఈవాట్సప్‌నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు.రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు.అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్‌చేసుకోగలరు. విద్యుత్తుబిల్లులు,ఆస్తిపన్నులు ఈఅధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్,వసతిబుకింగ్,విరాళాలుపంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు పొందొచ్చు.



### ఇస్రో ప్రయోగాలకు
# వందనం

- వందో రాకెట్ ప్రయోగం విజయవంతం
- నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ రాకెట్-15
- హర్షాతిరేకం వ్యక్తంచేసిన ఇస్రో ఉద్యోగులు

02

### విద్యావ్యవస్థను
# భ్రష్టు పట్టించిన జగన్

## ప్రచారం కోసం వందల కోట్లు తగలేశారు

- అసర్ నివేదికతో అసలు గుట్టు బట్టబయలు
- గాడితప్పిన వ్యవస్థను బాగు చేస్తున్నాం
- కనీస వసతులు కల్పించేలా చర్యలు
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడి



02

ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం జాతీయ సర్వే సంస్థ 'అసర్' నివేదికతో బయటపడిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. జగన్.. ప్రచారానికి మేనమామ, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని ధ్వజమెత్తారు. పబ్లిసిటీ కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేశారు తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. 2018లో తెదేపా హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు.. వైకాపా పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదికలో స్పష్టంగా వెల్లడించిందన్నారు. అడ్డగోలుగా జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల మూసివేత, అక్షరాలు, అంకెలు గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు.. తగ్గిన హాజరు శాతం, తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం.. ఇలా అనేక అంశాలు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతున్నాయని మండిపడ్డారు.



### నందిగం సురేశ్‌కు
# భారీ ఊరట

**అమరావతి,**
ఓ మహిళ హత్య కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఎంపీ, వైసీపీ నేత నందిగం సురేశ్‌కు భారీ ఊరట లభించింది. ఈ కేసులో గుంటూరు జిల్లా ప్రత్యేక న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో దాదాపు 145 రోజుల తర్వాత ఆయన జైలు నుంచి విడుదలయ్యారు.కాగా, 2020 డిసెంబర్ 27న వెలగపూడిలో రెండువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో మరియమ్మ అనే మహిళ మరణించిన విషయం తెలిసిందే.

05

### పెద్దిరెడ్డి అటవీభూముల
# కబ్జాపై విచారణ

## ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్‌ను ఆదేశించిన పవన్ కళ్యాణ్

**వైకాపా నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల ఆక్రమణలపై డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ విచారణకు ఆదేశించారు. పెద్దిరెడ్డిపై చిత్తూరు జిల్లా మంగళంపేట సమీపంలోని అడవుల్లో భూకబ్జా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్‌ను పవన్ ఆదేశించారు.**



అటవీ భూముల ఆక్రమణలు, అడవుల ధ్వంసంపై విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. రికార్డుల తారుమారులో ఎవరి పాత్ర ఉంది? లబ్ది పొందిందెవరో తేల్చాలని.. దీనిపై చట్టపరంగా ముందుకెళ్లాలన్నారు. సత్వరమే ప్రాథమిక నివేదిక అందించాలని పీసీసీఎఫ్‌ను పవన్ ఆదేశించారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల కబ్జాపై ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. 'ఈనాడు-ఈటీవీ'లో వచ్చిన కథనాలపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఆక్రమణల వ్యవహారంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పులిచర్ల మండలం మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో జరిగిన ఈ భూ అక్రమాలపై అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. 75ఎకరాల అటవీ భూములు అక్రమంగా పెద్దిరెడ్డి కుటుంబం పరిధిలో చేర్చడంపై ఇప్పటికే సీఎం వద్దకు ప్రాథమిక నివేదిక చేరింది. మరోవైపు పుంగనూరు, తంబళ్లపల్లి, రేణిగుంట మండలాల్లో రికార్డుల తారుమారు, బినామీ పేర్లతో వందల ఎకరాలను ఆక్రమించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటిపై పక్కా ఆధారాల సేకరణతో కఠిన చర్యలకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

### ఆందోళన కలిగిస్తున్న
# ట్రంప్ నిర్ణయాలు

ఉద్యోగుల సంఖ్యను తగ్గించే యత్నాలు
బై అవుట్‌ను ప్రకటిస్తూ మెమో విడుదల



**వాషింగ్టన్, (నినాదం):** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆందళన కలిగిస్తున్నాయి. తాజాగా అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బైఅవుట్‌ను ప్రకటించింది. ఈమేరకు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో వెలువడింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు, ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఒక ఈమెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాల ను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు.

### వైసిపి నేతల
### భూకబ్జాలకు
# అడ్డేది

- పెద్దిరెడ్డి వ్యవహారం కొంత మాత్రమే
- జగన్, పెద్దిరెడ్డి, సజ్జల, విజయసాయి భూదోపిడీదారులే
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

02



### పంచగ్రామాల భూసమస్యకు
# పరిష్కారం

## 12,149 ఇళ్లను రెగ్యులరైజ్ చేసేందుకు నిర్ణయం

- సింహాచలానికి ప్రత్యమ్నాయంగా 500 ఎకరాలు
- సిఎం చంద్రబాబు సమక్షంలో విశాఖ నేతలతో చర్చ
- మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి,**
విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం పంచగ్రామాల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం ముఖ్య నేతలతోపాటు రెవెన్యూ, దేవాదాయ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులతో ఈరోజు కీలక సమీక్ష నిర్వహించారన్నారు. ఈ క్రమంలో చాలా ఏళ్లుగా ఉన్న ఈ సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ఉన్నతాధికారులందరితో మాట్లాడారని తెలిపారు. అందులోభాగంగా సింహచలం పంచ గ్రామాల సమస్యపై పరిష్కారాన్ని ఆయన సూచించారని వివరించారు.



### క్రిటికల్ మినరల్స్ రంగంలో
## స్వయంసమృద్ధి
# లక్ష్యం

02

- నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేబినేట్ ఆమోదం
- రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు
- సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

### 31నుంచి పార్లమెంట్ బడ్జెట్


తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

30న స్పీకర్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం

02

### కాకినాడలో ఐటి దాడుల కలకలం

కంపెనీ మేనేజర్ అశోక్ ఇంట్లో అధికారులు సోదాలు



02

### బాబుపై
## తప్పుడు కథనాలు


ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీరెడ్డి

### సౌదీలో ఘోర రోడ్డు
# ప్రమాదం

9మంది భారతీయుల దుర్మరణం

- న్యూఢిల్లీ, (నినాదం)

సౌదీ అరేబియా పశ్చిమ ప్రాంతంలోని జిజాన్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. మృతుల కుటుంబ సభ్యులతో పాటు భారత్‌లోని అధికారులతో నిరంతరం మాట్లాడుతున్నామని.. వారికి పూర్తి సహకారం అందిస్తున్నట్లు 'ఎక్స్'లో తెలిపింది. అయితే, ఈ ప్రమాదం ఎలా జరిగింది? మృతులు ఏయే ప్రాంతాలకు చెందినవారనే వివరాలు మాత్రం తెలియలేదు. 'సౌదీ అరేబియా పశ్చిమ ప్రాంతంలోని జిజాన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మంది భారతీయులు మరణించడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం.



02

### కనురెప్పే
# కాటేసింది..

## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం చెల్లిని..



కనురెప్పే కాటేసింది.. రక్షించాల్సిన సోదరుడే కర్కశంగా చంపేశాడు.. అదీ ప్లాన్ చేసి మరీ హత్య చేసి యాక్సిడెంట్‌గా చిత్రీకరించాడు. ప్రకాశంజిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటన. బీమా సంస్థల నుంచి క్లైం పొందేందుకు సొంత చెల్లెలను హత్యచేసిన ఘటన గతేడాది ఫిబ్రవరి 24న ప్రకాశం జిల్లా కాటూరివారిపాలెం సమీపంలో చోటుచేసుకొంది.

➤ 5వ పేజిలో..

# విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్

ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు సరిగా చదవలేని పరిస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వపు పాలకులు అడ్డగోలు జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారన్నారు. అక్షరాలు, అంకెలు కూడా గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు ఉన్నారని, స్కూళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని విమర్శించారు. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు కూడా సరిగా చదవలేని స్థితిలో ఉన్నారని, విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నానని వివరించారు. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికానని చెప్పారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారో తెలుసుకుని, మారుతున్న కాలానికి తగ్గట్టుగా పాఠ్యప్రణాళిక సిద్ధం చేయడం, విలువలతో కూడిన విద్య అందించే ప్రయత్నాలు చేయడం ప్రారంభించామన్నారు. విద్యార్థులకు క్రీడలతో సహా ఇతర రంగాల్లో కూడా గైడెన్స్ ఇవ్వడం, పాఠశాలలో కనీస మౌలికవసతులు కల్పించడం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం మొదలైన అనేక అంశాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్నామన్నారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నామని లోకేష్ ప్రకటించారు. విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికానని వెల్లడించారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నామన్నారు.

# ఇస్రో ప్రయోగాలకు వందనం

**తిరుపతి,** ఇస్రో వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరి కోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్-15 నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని రోదసిలోకి తీసుకెళ్లింది. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించ ుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది. భారత్ తన మొదటి పెద్ద ఉపగ్రహాన్ని 1970, ఆగస్టు 10న శ్రీహరికోట నుంచి ప్రయోగించింది. ఇస్రో 99 ప్రయోగాలు చేయడానికి 46 ఏండ్ల సుదీర్ఘ కాలం పట్టింది. ఇప్పటివరకు ఇస్రో సాధించిన ప్రగతి వెనుక పలు తరాల శాస్త్రవేత్తల కృషి ఉన్నదని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం సంచాలకులు రాజరాజన్ మంగళవారం మీడియాకు తెలిపారు.

# మహాకుంభమేళాలో



అనేకమంది గాయపడ్డారు. ఆ భయానక క్షణాలను కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో పంచుకున్నారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడంతో చాలామంది కింద పడిపోయారని పేర్కొన్నారు. 'తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మౌని అమావాస్య నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ఒక్కసారిగా భక్తులు బయల్దేరారు. తలపై పెద్దపెద్ద లగేజీలతో భక్తులు తరలివచ్చారు. అయితే, ఎటునుంచి వెళ్లాలి.. ఎక్కడ స్నానమాచరించాలన్న దానిపై ఎవరికీ అవగాహన లేదు. పైగా.. యాత్రికుల కోసం ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఇనుప చెత్త డబ్బాలను ఏర్పాటుచేశారు. చిమ్మచీకట్లో అవి ఎవరికీ కన్పించలేదు. దీంతో వాటికి తగిలి చాలామంది కింద పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. చెత్త డబ్బా తగిలి తాను కూడా కింద పడిపోయాయని, ఎలాగోలా అక్కడినుంచి కుటుంబంతో బయటపడ్డానని చెప్పారు. వేరే భక్తులను కాపాడే క్రమంలో స్వల్పంగా గాయపడినట్లు వివరించారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతం నుంచి బయటకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. దానివల్లే పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చాలామంది మా కళ్ల ముందే కింద పడిపోయారని తెలిపారు. త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భక్తులంతా సంగమం ప్రధాన ఘాట్ వద్దే స్నానాలు చేసేందుకు యత్నించగా ఆ మార్గంలోని బారికేడ్లు విరిగి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే, మృతుల సంఖ్యపై యూపీ సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొంతసేపు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్ కు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు దాదాపు 3 కోట్ల మంది పుణ్య స్నానమాచరించినట్లు అధికారులు తెలిపారు. 12 పూర్ణ కుంభమేళాలతో సమానమైన మహా కుంభమేళాను 144 ఏళ్లకోసారి నిర్వహిస్తారు. అందుకే ఈసారి భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది. ఇప్పటివరకు 20 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాను దర్శించుకొని పుణ్య స్నానాలు ఆచరించారు.

## చంద్రబాబుపై తప్పుడు కథనాలు

### ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి

**అమరావతి, (నినాదం):** ఫైబర్ నెట్ వ్యవహారంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబుపై పెట్టిన కేసులో విచారణాధికారులు దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను న్యాయస్థానం కొట్టివేసిందని ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. ఛార్జ్‌షీట్‌ను కోర్టు తిరస్కరిస్తే జగన్ సొంతపత్రికలో మాత్రం తప్పుడు కథనం ప్రచురించారన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులతో తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించారంటూ వార్త రాశారని జీవీ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టిన మధుసూదన్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డిపై కేసు పెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. సీఐడీపై వచ్చిన ఆరోపణలపై ఆ విభాగం అధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలని ఆయన సూచించారు.

## సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం

బాధిత కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం. జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్ పూర్తి సహకారం అందిస్తోంది. భారత్‌లోని అధికారులు, బాధిత కుటుంబాలతో టచ్‌లో ఉన్నాం. ఈ ఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. మరిన్ని వివరాల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు 8002440003(టోల్ ఫ్రీ), 01226140 93, 0126614276, 0556122301ఏర్పాటు చేశాం' అని పేర్కొంది. మరోవైపు, ఈ విషాద ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ స్పందించారు. ప్రమాదంలో భారత పౌరుల మరణవార్త తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. బాధిత కుటుంబాలతో సంప్రదింపులు జరుపుతోన్న జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం అధికారులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## వరంగల్‌లో కలకలం రేపుతున్న ఉగ్రవాదుల కదలికలు

**న్యూఢిల్లీ,** వరంగల్‌లో ఉగ్రవాదుల కదలికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు గుప్పుమన్నాయి. ఉగ్రవాదుల కదలికల ప్రచారంతో వరంగల్‌లో తీవ్ర కలకలం రేగుతోంది. వరంగల్ జానిపీరీలకు చెందిన జక్రియాకు పాకిస్తాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ మేరకు అతన్ని చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈనెల 25న శ్రీలంకకు వెళ్తుండగా.. జక్రియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, కొంతకాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద నిందితుడు జక్రియా బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. అతనికి కొన్నేళ్లుగా పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

# క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యం

లక్ష్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు చేయాలని నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారంనాడు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు తీసుకుందన్నారు. ఈ రంగంలో స్వావలంభన సాధించాలనే విజన్‌కు అనుగుణం గా 2024-25 బడ్జెట్‌లో క్రిటికల్ మినరల్ మిషన్ ఏర్పాటును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని గుర్తు చేశారు. అరుదైన ఖనిజ వనరులు ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచుకోవడం, దేశీయంగా ఖనిజ నిల్వల అభివద్ధికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటీ కంపెనీలను నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సహిస్తుందని మంత్రి చెప్పారు. మన దేశంలో, ఆఫ్‌షోర్ ప్రదేశాల్లో కీలకమైన ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ మిషన్‌ను చేపట్టనుంది. అరుదైన ఖనిజాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఈ రంగంలో దేశ స్వావలంబనను సాధించడమే ఈ మిషన్ లక్ష్యమన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు కంపెనీలు ఈ తరహా వనరులు అధికంగా ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచడంతో పాటు దేశీయంగా అరుదైన ఖనిజ నిల్వల్ని అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు, సి హెచ్‌వీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధర లీటర్‌కు రూ.56.28 నుంచి రూ.57.97కు పెంచేందుకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడించారు. అలాగే, బి హెవీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్, చెరకు రసం/చక్కెర/చక్కెర సిరప్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదన్నారు. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలపాలన్న లక్ష్యానికి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# పరువు హత్య కేసులో విస్తుపోయే నిజాలు

పరువు హత్య కేసులో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటిని హత్య చేసి మృతదేహాన్ని కారు డిక్కీలో వేసుకుని రాత్రి 8 గంటల పాటు నిందితులు షికారు చేశారు. పరువు హత్యకు భార్గవి నానమ్మే ప్రతీకారమే కారణమని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. కృష్ణను హత్య చేసేందుకు నిందితులు రెండు నెలల క్రితమే ప్లాన్ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. సూర్యాపేటకు చెందిన కృష్ణ అలియాస్ మాలబంటి, పిల్లలమర్రికి చెందిన నవీన్ ఇద్దరి సాధారణ పరిచయమే ఉంది. నవీన్ సోదరి భార్గవిని ఓ యువకుడు లైంగికంగా వేధించాడు. దీంతో నవీన్.. కృష్ణ సహాయంతో ఆ యువకుడిని బెదిరించారు. ఆ తర్వాత నవీన్.. కృష్ణలిద్దరూ స్నేహితులుగా మారారు. కృష్ణ తరుచూ పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి వస్తూపోతూ ఉండేవాడు. ఇదే క్రమంలో భార్గవి, కృష్ణలు ప్రేమలో పడ్డారు. అయితే భార్గవికి ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఇచ్చి పెళ్లి చేసేందుకు కుటుంబ సభ్యులు నిర్ణయించారు. ఇంతలోనే భార్గవి, కృష్ణలు ఆరు నెలల క్రితం ఇంటి నుంచి పారిపోయి స్నేహితుల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. భార్గవి గౌడ కులానికి చెందిన యువతి కాగా, కృష్ణ ఎస్సీ వర్గానికి చెందినవాడు. అయితే వీరి కులాంతర ప్రేమ వివాహాన్ని భార్గవి కుటుంబ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. కొన్ని నెలలుగా తన కుమారుడు, మనుమళ్లను భార్గవి నానమ్మ బుచ్చమ్మ రెచ్చగొడుతోంది. స్నేహితుడుగా వచ్చి తన సోదరిని ప్రేమ పేరుతో పెళ్లి చేసుకోవడాన్ని నవీన్ జీర్ణించుకోలే కృష్ణపై రగిలిపోయాడు. దీనికి తోడు భార్గవి ఇంట్లో ఆధిపత్యాన్ని చలాయించే నానమ్మ బుచ్చమ్మ కూడా నవీన్‌ను మరింత రెచ్చగొట్టింది. కృష్ణ అలియాస్ మాలబంటిని హత్య చేసేందుకు రెండు నెలల క్రితమే పథకం వేశాడు నవీన్. తాళ్లగడ్డకు చెందిన మహేశ్ తోపాటు నల్గొండకు చెందిన యువకుడి సాయాన్ని నవీన్ తీసుకున్నాడు. ఈ ప్లాన్ లో భాగంగానే కృష్ణతో మహేశ్ స్నేహం చేస్తున్నట్లు నటించాడు. కృష్ణను హత్య చేసే పథకాన్ని జనవరి 19వ తేదీన అమలు చేయాలని చూసినా సాధ్యం కాలేదు. చివరికి జనవరి 27వ తేదీ ఆదివారం రాత్రి కాపు కాసి హతమార్చారు. స్నేహితుడు బైరు మహేష్ ఫోన్ చేయడంతో కృష్ణ ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. సూర్యాపేట శివారులో ఉన్న మహేష్ వ్యవసాయ పొలం వద్ద కృష్ణను నవీన్, మహేష్ మరో నలుగురు కలిసి ఉరి వేసి హత్య చేశారు. రాత్రంతా కారులో మృతదేహంతో షికారు. కృష్ణ మృతదేహాన్ని ఎక్కడ పడవేయాలో తెలియక కారు డిక్కీలో వేసుకుని రాత్రివేళ 8 గంటల పాటు ఆరుగురు నిందితులు తిరిగారు. హత్య చేసిన తర్వాత మృతదేహాన్ని కారులో ఆత్మకూర్(ఎస్) మండలం పాత సూర్యాపేటలో బంధువుల ఇంటి వద్ద ఉన్న బుచ్చమ్మకు చూపించి సంతృప్తి పరిచారు. అనంతరం నల్గొండలో ఉన్న మరో మిత్రుడికి డెడ్ బాడీని చూపారు. మృతదేహాన్ని నల్గొండ పరిసరాల్లోనే వదిలేయాలని భావించినా సాధ్యం కాక తిరిగి సూర్యాపేటకు తీసుకొచ్చారు. చివరికి పిల్లలమర్రి సమీపంలోని మూసీ కాల్వకట్టపై మృతదేహాన్ని వదిలేసి నిందితులందరూ పరారయ్యారని పోలీసులు తెలిపారు. భార్గవి నానమ్మ బుచ్చమ్మ తోపాటు సోదరుడు నవీన్, మహేష్ లతో పాటు మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో ఈ పరువు హత్య కేసులో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి.

## వైసిపి నేతల భూకబ్జాలకు అడ్డేది

**అమరావతి,** వైసీపీ నేతలు భూ అక్రమాలకు అడ్డే లేదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన భూ దోపిడీపై ఇవాళ బయటకు వచ్చింది కొంతే అని.. జగన్, పెద్దిరెడ్డి, సజ్జల, విజయసాయి ఇలా అంతా భూదోపిడీదారులే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాంధ్రను కొల్లగొట్టిన విజయసాయి ఇటీవలే రాజీనామా ప్రకటించారన్నారు. పెద్దిరెడ్డితో పాటు అందరి భూభాగోతాలు త్వరలోనే బయటకు వస్తాయని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగమైన ఫించన్ పెంపు, ఉచిత సిలిండర్లు అమలు, డీఎస్సీ ప్రకటన చేయటంతో పాటు సూపర్ 6లో లేని పథకాలు అమలు జగన్‌కు కనిపించట్లేదన్నారు. జగన్‌ను నమ్మక ఆ పార్టీ నేతలే బయటకు వస్తున్నప్పుడు ఇక ప్రజలకెక్కడ నమ్మకం ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. దేశంలో ఎవ్వరూ ఇవ్వనంత పెద్ద మొత్తంలో ఫించన్ ఇచ్చేది ఆంధప్రదేశ్ ప్రభుత్వమే అని మంత్రి డోలా అన్నారు. అమరావతి: గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి కుటుంబం రూ.8 లక్షల కోట్లు దోచుకుందని ఆరోపించారు. జగన్ దుబారా, జల్సాలకు ప్రభుత్వ ధనం రూ.19,871 కోట్లు వృధా చేశారన్నారు. ప్రచార పిచ్చితో సాక్షి పత్రికకు రూ. 1,600 కోట్ల ప్రజాధనాన్ని కట్టబెట్టారని మండిపడ్డారు. జగన్ రెడ్డి బొక్కేసిన ఎగ్ పఫ్‌ల ఖర్చే అక్షరాలా రూ. 3 కోట్లు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇవన్నీ చాలవన్నట్లు అభివృద్ధి పేరుతో చేసిన అప్పుల్లోనూ చేతి వాటం చూపారన్నారు. రూ. పది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్రాన్ని జగన్ రెడ్డి సర్వనాశనం చేశారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆరోగ్య శ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజ్ రియంబర్స్‌మెంట్‌కు జగన్ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 22 వేల కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం దుర్మార్గపుపాలన కారణంగా రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని దుస్థితి దాపురించిందన్నారు. జగన్ రెడ్డి చేసిన అప్పులకు కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ. 71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాల్సి వస్తోందని మంత్రి చెప్పుకొచ్చారు. పల్నాడు జిల్లా: జగన్ స్వార్థ రాజకీయం కోసం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు విమర్శలు గుప్పించారు. 2014-19లో సీఎంగా చంద్రబాబు వేసిన పునాదులను కుప్పకూల్చిన విధ్వంసకారి జగన్ అంటూ మండిపడ్డారు. రూ.10.50 లక్షల కోట్ల అప్పులు ఎందుకు తెచ్చారో... ఏం చేశారో కూడా తెలియని దుస్థితి నెలకొంది. అప్పులు, పెండింగ్ బకాయిలతో జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారన్నారు. బ్జడెట్ 3 లక్షల కోట్లు అయితే జగన్ అప్పులకు ఏడాదికి 71 వేల కోట్లు చెల్లించాల్సి వస్తోందన్నారు. విలాసాలు, సొంత పత్రిక, టీవీకి ప్రకటనలు, పార్టీ అవసరాలకు రాష్ట్రాన్ని దివాళా తీయించారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ధాన్యం బకాయిలు చెల్లించింది తమ ప్రభుత్వం కాదా అని జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు.

# మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

**ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ తక్షణ స్పందన**

**సహాయక చర్యలపై సిఎంతో ప్రధాని పలుమార్లు సమీక్ష**

**ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా**

**న్యూఢిల్లీ,** మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ.. యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్‌లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణ సహాయక చర్యలకు ముఖ్యమంత్రి యోగి ఆదేశించారు. ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోడీ ఇప్పటికే మూడుసార్లు యోగితో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. కుంభమేళా పరిస్థితి పై ప్రధాని మోదీ సమీక్షిస్తూనే ఉన్నారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ప్రధాని ఆదేశించారు. యూపీ ప్రభుత్వ అధికారులతో ఆయన టచ్‌లోనే ఉన్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చేపట్టాల్సిన చర్యల్ని ఆయన సూచించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా యూపి సిఎంతో పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మహాకుంభమేళా లో తొక్కిసలాట జరగడంతో భక్తులకు యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ విజ్ఞప్తి చేశారు. గంగామాతకు సమీపంలోని ఘాట్ వద్ద స్నానాలు చేయాలని సూచించారు. త్రివేణి సంగమం కేంద్రం వైపు వెళ్లి మొక్కులు చెల్లించడానికి ఎవరూ వెళ్లొందంటూ భక్తులను కోరారు. అమృత స్నానం కోసం చాలా ఘాట్‌లు ఏర్పాటు చేశామని, అక్కడ స్నానాలు చేయాలని కుంభమేళాలో ప్రచారం చేశారు. మౌని అమవాస్య సందర్భంగా యుపిలోని ప్రయాగ్ రాజ్ కు భక్తులు తండోపతండాలుగా తరలి రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 20మృతి చెందగా 50 మందికి పైగా భక్తులు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక కుంభమేళాలో విషాదం చోటుచేసుకోవడంతో అంతా దిగ్భ్రాంతి నెలకొంది. మౌని అమావాస్య సందర్భంగా నెలకొన్న రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. 'ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా' అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో రాసుకొచ్చారు.మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం భక్తులు పోటెత్తారు. ఈక్రమంలోనే బుధవారం తెల్లవారుజామున రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. బారికేడ్లు విరగడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో కనీసం 20 మంది మృతిచెందినట్లు పలు మీడియా కథనాలు చెబుతున్నాయి. అయితే, యూపీ సర్కారు మాత్రం మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

# పంచగ్రామాల భూ సమస్యకు పరిష్కారం

సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి అనగాని, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు, ఎంపీ శ్రీభరత్ మీడియాతో మాట్లాడారు. దీనిపై లీగల్ ఓపీనియన్‌ను తీసుకోని కేంద్ర మాజీ మంత్రి పి. అశోక్ గజపతిరాజు అనుమతితో ప్రత్యమ్నాయం గా భూమి ఇచ్చి.. తద్వారా 12 వేల నివాసాలను రెగ్యూలరైజ్ చేసే కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకు వెళ్తోందన్నారు. 70 వేల మందికి మంచి జరిగేలా 296 జీవోను గతంలో టీడీపీ ఇచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదే ప్రభుత్వం ప్రస్తుతం ఆ దిశగా చర్యలు తీసుకోంటుందని తెలిపారు. 0 నుంచి 150 యార్డ్ ఉన్న వాటికి ఎలా అయితే రెగ్యుల రైజ్ చేస్తున్నామో.. అదే విధంగా పంచగ్రామాల సమస్యను పరిష్కరించాలని నిర్ణయించినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఇక పాత తేదీ ప్రకారం పట్టాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. గాజువాక ప్రాంతంలో గతంలో 301 జీవో ఇవ్వడం వల్ల 2018 నుండి ఈ వ్యవహారం నడుస్తోందని గుర్తు చేశారు. జీవోను సైతం సవరించి వారికి కూడా న్యాయం చేయాలని నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాల్లో ఈ తరహా జటిలమయిన సమస్యలను సైతం పరిష్కరిస్తామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత భద్రత, భరోసా వచ్చిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. పెట్టుబడిదారులను ఆహ్వానించేలా ఒక సానుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. ఎవరి వల్ల మంచి జరుగుతుందో రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. ఎప్పటినుంచో ఉన్న సమస్యలకు కూడా పరిష్కా రం చూపిస్తున్నాం. సింహాచలం పంచగ్రామాల సమస్య కూడా త్వరలోనే పరిష్కారం కాబోతోంది. దాదాపు 500 ఎకరాల భూమిని ప్రత్యామ్నా యంగా ఇచ్చి 12,149 ఇళ్లను రెగ్యులరైజ్ చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. గతంలోలో జీవో నెం.225 ఇచ్చాం. ఎంత భూమి ఆక్రమణకు గురైందో.. దానికి సమానంగా భూమి ఇచ్చేందుకు ఆనాడు నిర్ణయించారు. జీవో రాగానే కొంత మంది కోర్టుకు వెళ్లారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేకపోయింది. సుమారు 12,149 కుటుంబాలకు న్యాయం చేయాలనే ఆలోచన కూడా వైకాపా ప్రభుత్వం చేయలేకపోయింది. సింహాచలం భూములను ఆక్రమించి 12,149 ఇళ్లను నిర్మించుకున్నారు. వాటి క్రమబద్ధీకరణకు గతంలోనూ ప్రయత్నాలు చేశాం. ఇప్పుడు సీఎం చంద్రబాబు నిర్ణయం మేరకు 420 ఎకరాలకు బదులుగా 610 ఎకరాలు సింహాచలం దేవస్థానానికి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నాం. దీని రిజిస్ట్రేషన్ విలువ రూ.5,300 కోట్ల వరకూ ఉంది. పెదగంట్యాడ, గాజువాక తదితర ప్రాంతాల్లో సింహాచలం దేవస్థానానికి 610 ఎకరాల భూమి ఇస్తున్నాం. దేవస్థానానికి చందనం చెట్లను పెంచుకునేందుకు అవకాశం ఉన్న చోట భూమి ఇస్తున్నాం. అని వివరించారు. గాజువాకలో ఇనాం భూమిని క్రమబద్ధీకరించేం దుకు నిర్ణయం తీసుకున్నాం. తెదేపా హయాంలో ఇచ్చిన డీడ్‌ను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుకే పట్టాలు ఇచ్చి రెండేళ్లలోనే శాశ్వత హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ అంశంపై గురువారం కౌంటర్ దాఖలు చేయబోతున్నాం. కోర్టులో మాకు సానుకూల స్పందన వస్తుందని భావిస్తున్నాం. తీసుకున్న భూమికంటే ఎక్కువ విలువ ఉండేలా.. అందరికీ వెసులుబాటు కలిగించేలా నిర్ణయం తీసుకుంటు న్నాం. రానున్న రెండు మూడు నెలల్లో పరిష్కార మార్గం లభిస్తుందని ఆశిస్తున్నాం అని అన్నారు.

## పెద్దిరెడ్డి భూములపై విచారణ

### చంద్రబాబు ఆదేశాల మేరకు విచారణకు జాయింట్ కమిటీ ఏర్పాటు

**అమరావతి, :** మాజీ మంత్రి పెద్దిరెడ్డి అటవీ భూముల భక్షణపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయింది. దీనిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు విచారణకు జాయింట్ కమిటీ ఏర్పాటు చేశారు. చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎస్పీ, అనంతపురం కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారులతో జాయింట్ కమిటీ ఏర్పాటు అయింది. జాయింట్ కమిటీలో సభ్యులుగా చిత్తూరు కలెక్టర్ సుమిత్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, ఐఎఫ్ఎస్ అధికారి యశోద బాయ్ ఉన్నారు. దర్యాప్తు నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోనుంది. మరోవైపు వైఎస్సార్సీపీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల ఆక్రమణలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. అటవీ భూముల ఆక్రమణలపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. చిత్తూరు జిల్లా మంగళంపేట సమీపంలోని అడవుల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబం అటవీ భూముల ఆక్రమణలు చేసినట్లు పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ అటవీ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. విచారణ చేసి సత్వరమే ప్రాథమిక నివేదిక ఇవ్వాలని పీసీసీఎఫ్‌ను ఆదేశించారు. అటవీ భూములు ఏ మేరకు ఆక్రమించారు... అక్కడ ఉన్న అడవులను ఏ విధంగా ధ్వంసం చేశారో వివరాలు చేపట్టాలని, పుంగనూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న అటవీ భూముల వివరాలు ఇవ్వాలని... వాటి రికార్డులను పరిశీలించి, ఆక్రమణలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అటవీ భూముల రికార్డులు ఎక్కడైనా తారుమారు చేశారా... చేసిన పక్షంలో అందుకు బాధ్యులెవరు... ఎవరెవరు లబ్ధి పొందారు ఎవరు... అనేది నివేదికలో వివరించాలన్నారు. అటవీ భూముల ఆక్రమణదారులపై చట్టపరంగా ముందుకు వెళ్లాలని సూచించారు. కాగా పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో అటవీ ప్రాంతంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెద్దిరెడ్డి తన అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. ప్రభుత్వం ప్రాజెక్టులకు ఒక్క ఎకరం దరఖాస్తు పైన గజం అటవీ భూములు తీసుకోవాలంటా ఎన్నో అనుమతులు కావాలి. కాని ఎకరాలకొద్దీ భూముల్ని పెద్దిరెడ్డి కబ్జా చేశారు. అందులో విలాసవంతమైన భవనంతో పాటు వ్యవసాయ క్షేత్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. అంతే కాదు అక్కడకు వెళ్లేందుకు ప్రభుత్వ సొమ్ముతో రోడ్డును కూడా వేశారు. ఈ విషయం వెలుగులోకి రావటంతో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనికి సంబంధించిన ప్రాథమిక నివేదిక కూడా ప్రభుత్వానికి చేరింది. పెద్దిరెడ్డి అటవీ భూముల ఆక్రమణలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది చూడాలి.

## ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**అమరావతి, :** ఏపీలో మరో రెండు నెల్లలో ఖాళీ కానున్న రెండు పట్టభద్రులు, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానాల్ని భర్తీ చేసేందుకు భారత ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఉభయగోదావరి జిల్లాలు, గుంటూరు, కృష్ణా నియోజకవర్గాల్లో రెండు పట్టభద్రుల స్థానాలకు, శ్రీకాకుళం,విజయనగరం,విశాఖ జిల్లాలోని ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలను నిర్వహిస్తున్నట్టు వెల్లడించింది. ప్రస్తుతం ఏపీలోని పట్టభద్రుల స్థానాలకు ఇలా వెంకటేశ్వరరావు, కెఎస్ లక్ష్మణరావు, టీచర్ ఎమ్మెల్సీగా పాకాలపాటి రఘువర్మ కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29తో ముగుస్తుంది. ఈ స్థానాలకు , భర్తీ చేసేందుకు గాను ఎన్నికల షెడ్యూలును ఖరారు చేసింది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ, 10వ తేదీన నామినేషన్లకు ఆఖరు గడువు,11న పరిశీలన,13న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, మార్చి 3న కౌంటింగ్, ఫలితాల వెల్లడి ఉంటుందని స్పష్టం చేసింది.

## నిరాధారణ వార్తలు రాస్తే పట్టాలమీద పండబెడుతానని

### మీడియా ప్రతినిధులకు ఎమ్మెల్యే స్ట్రాంగ్ వార్నింగ్

**అమరావతి, :** ఏపీలోని అనంతపురం జిల్లా అధికార పార్టీకి చెందిన గుంతకల్ టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మీడియా ప్రతినిధులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తన నియోజకవర్గంలో వర్తలిందిన ఎమ్మెల్యే అక్రమ వివిధాలుగు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని హెచ్చరికలు జారీ చేశారు. తనకు సంబంధం లేకుండా నిరాధార వార్తలు రాస్తే రైలు పట్టాలపై పండబెడుతానని ఘాటుగానే హెచ్చరించారు. మీడియా అంటే నాకు లెక్కలేదని స్పష్టం చేశారు. అన్ని చేసి వచ్చిన వాడిని. ఏం రాసుకుంటారో రాసుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. తాను చెప్పేవరకు తప్పు చేస్తున్నట్లే తన దృష్టికి తీసుకువస్తే సరిదిద్దుకుంటా. తప్పు చేయనట్లయితే తాట తీస్తానని మరోసారి హెచ్చరిస్తున్నా, వార్తలు రాసేటప్పుడు అన్నివిధాలా ఆలోచించి వార్తలు రాయాలని హితవు పలికారు.

## యూట్యూబ్ ఛానళ్లపై కేసు నమోదు

**అమరావతి,** ఆలయ అధికారులపై తప్పుడు ప్రచారం చేసిన పలు యూట్యూబ్ ఛానళ్లపై పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ఇటీవలే తిరుమల ఆలయన సందర్శనకు వెళ్లారు. అయితే, ఆయనకు దర్శన ఏర్పాట్లు కల్పించడంలో టీటీడీ అధికారులు విఫలమయ్యారంటూ ప్రచారం జరిగింది. చాగంటికి వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని పలు యూట్యూబ్ ఛానళ్లు ప్రసారం చేశాయి. ఇది కాస్తా తిరుమల తిరుపతి దేవస్థానం దృష్టికి వెళ్లింది. దీనిపై అధికారులు సీరియస్ అయ్యారు. ఈ మేరకు ఆయా యూట్యూబ్ ఛానళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదు మేరకు తిరుపతి ... యూనివర్సిటీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఏపీకి 12 వృద్ధాశ్రమాలు మంజూరు

**అమరావతి,** కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏపీలోని వృద్ధులకు తీపికబురును అందించింది. తోడులేని అనాథ వృద్ధులకు అండగా నిలిచేందుకు ఏపీలో కొత్తగా 12 వృద్ధాశ్రమాలను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్రం వీటిని ఆయా చోట్ల నెలకొల్పేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 32 వృద్ధాశ్రమాలు కేటాయిస్తే ఆంధ్రప్రదేశ్‌కు 12 మంజూరు చేసింది. తిరుపతి జిల్లాలో 4, వైఎస్సార్ జిల్లాలో 2, పార్వతీపురం, అనకాపల్లి , కాకినాడ, శ్రీసత్యసాయి, పల్నాడు, మన్యం, ఎన్టీఆర్ జిల్లాలకు ఒక్కోటి చొప్పున మంజూరు చేసింది. ఒక్కో ఆశ్రమానికి కేంద్రం 25 లక్షలు మంజూరు చేసింది. ఆశ్రమంలో కనీసం 25 మంది ఉంటే కేంద్రం ప్రతి సంవత్సరం రూ.21 లక్షలు మంజూరు చేస్తుంది. వీటిని స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహించనున్నాయి. కేంద్రం ఆర్థిక సాయంతో రాష్ట్రంలో 68 వృద్ధాశ్రమాలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడుస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మచిలీపట్నం, చిత్తూరు మాత్రమే నడుస్తున్నాయి. వీటితో పాటు మరో వంద వరకు ప్రైవేట్ నిర్వహణలో పనిచేస్తున్నాయి.

## 31నుంచి పార్లమెంట్ బడ్జెట్

**న్యూఢిల్లీ, (నినాదం):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం ఈ నెల 30న జరగనుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించ నుంది. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు.

పార్లమెంట్ సమావేశాలు రెండు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత సమావేశాలు 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు జరుగుతాయి. ఈ మేరకు పార్లమెంటరీ బులిటెన్ విడుదలైంది.

## విఐపి సంస్కృతి వల్లనే ప్రయాగ్ రాజ్ ఘటన


### యూపి సిఎం యోగిని తప్పించాలన్న అఖిలేశ్

**న్యూఢిల్లీ,** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకున్న ఘటనలో 20మందిక పైగా మృతి చెందగా, అనేకమంది గాయపడినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ ఘటనపై స్పందించారు. పాలనా యంత్రాంగం సాధారణ భక్తుల గురించి కాకుండా వీఐపీల తరలింపుపై ప్రత్యేక దృష్టిసారించడమే దీనికి కారణమని ఆయన విమర్శించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'మహా కుంభమేళా లో తొక్కిసలాట ఘటనలో అనేకమంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం, గాయాలపాలవడం చాలా బాధాకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నా. పాలనా యంత్రాంగం సాధారణ భక్తుల గురించి కాకుండా.. వీఐపీల తరలింపుపై ఎక్కువ దృష్టిపెట్టడమే ఈ విషాద సంఘటనకు కారణం. ఈ మహా కుంభమేళాలో మహాస్నానాలు ఇంకా అనేకం జరగాలి. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఇలాంటి విషాదకర ఘటనలు పునారావృతం కాకుండా వ్యవస్థను మెరుగుపరచాలి. వీఐపీ సంస్కృతిని అరికట్టి.. సామాన్య భక్తులకు ప్రాధాన్యమివ్వాలి' అని రాహుల్ రాసుకొచ్చారు. అరకొర ఏర్పాట్లే ఈ ప్రమాదానికి కారణమని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఎక్స్ వేదికగా ఆరోపించారు. రూ.వేల కోట్లు ఖర్చు పెట్టినా ఏర్పాట్లు అంతంతమాత్రంగా ఉండటం శోచనీయమన్నారు. భక్తుల సౌకర్యాల కంటే స్వీయ ప్రచారం పైనే ఎక్కువ దృష్టి పెట్టారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆయన విరుచుకుపడ్డారు. ప్రభుత్వం మేలుకొని సాధారణ భక్తులకు మౌలిక వసతులు కల్పించి.. వీఐపీల రాకపోకలను నియంత్రించాలన్నారు. కుంభమేళాలో జరిగిన ఘటనపై సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ సైతం స్పందించారు. దీని నిర్వహణ నుంచి యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను తొలగించాలని ఆయన ఈసందర్భంగా డిమాండ్ చేశారు. నిర్వహణ లోపమే ఈ ఘటనకు కారణమన్నారు. కుంభమేళా నిర్వహణను సైన్యానికి అప్పగించాలన్నారు. ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ యోగి రాజీనామా చేయాలని అఖిలేశ్ యాదవ్ డిమాండ్ చేశారు.

# నిరంకుశ విధానాలను మొగ్గలోనే తుంచేయాలి !

ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి కనీసం 8 గంటల పని కాలాన్ని సాధించి మేడే జరుపుకుంటున్న వేళ ఇటీవల అందుకు భిన్నంగా కొందరు కార్పోరేట్లు చేస్తున్న వ్యాఖ్యలు దీనిని అవహేళన చేసేలా ఉన్నాయి. అంతెందుకు ఉద్యోగులను పని యంత్రాలుగా భావిస్తున్నారు. నిరంతరం ఊడిగం చేసేలా..ఇల్లూ వాకిలి వదిలేసి పనికే పరిమితం కావాలన్న వీరి నిరంకుశ ఆలోచన విధానాలను ఆదిలోను తుంచేయాలి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరుగబోతున్న వేళ విపక్షాలు ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించాలి. పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రతల లేకుండా, జీవితంలో ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియ కుండా చేస్తున్నారు. నిజానికి ఈ సమయంలో అయినా ఇక ఉద్యోగాలకు భద్రత కల్పించేలా, పనిగంటలు నిర్దేశించే లా కఠిన చర్యలకు ప్రభుత్వాలు ఉపక్రమించాలి. నిజానికి పనిచేసే ప్రదేశంలో మంచి వాతావరణం ఉంటే చెప్పకుండానే ఉద్యోగులు శ్రమిస్తుంటారు. ఇక అసలు విషయానికి వస్తే....వారానికి 90 పని గంటలు ఉండాలంటూ ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రమణ్యన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గపు వర్గ స్వభావాన్ని బట్టబయలు చేసాయి. 'ఇంట్లో కూర్చుని ఏం చేస్తారు? భార్యను ఎంతసేపు తదేకంగా చూస్తూ కూర్చుంటారు? ఆదివారం పూట కూడా పనిచేయించలేక పోతున్నందుకు బాధపడుతున్నాను' అని అయన అన్నారు. కొన్నాళ్ల క్రితం ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. వారానికి 70గంటలు పనిచేయాలని నారాయణమూర్తి అప్పట్లో చెప్పారు. ఇప్పుడు సుబ్రమణ్యన్ మరో 20 గంటలు అదనంగా కలిపి 90 గంటలు వారానికి పనిచేసి తీరాలంటున్నారు. అలా చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై కార్మికలోకం సహజంగానే ఆగ్రహిస్తోంది. ఇది పారిశ్రామిక విప్లవం తొలినాళ్లలో కనిపించిన బానిస మనస్తత్వానికి నిదర్శనం. దీనిని ఆదిలోనే అరికట్టాలి. కేంద్రం దీనిపై ఎలాంటి స్పందనా చూపలేదు.అందుకే విపక్షాలు పార్లమెంట్ సమావేశాల్లో దీనిని ప్రస్తావించి , ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారి మనస్తత్వాన్ని ఎండగట్టాలి. అవసరమైతే కార్మిక చట్టాలను బలోపేతం చేసేందుకు పూనుకోవాలి. పనిదినాలు, సెలవులు,కార్మిక చట్టాలు చట్టుబండలు అవుతున్న వేళ వీరు ఇలా రెచ్చిపోతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఉద్యోగులను యంత్రాలుగా చూస్తున్నారు. భారతీయ కార్మికుల రక్త, మాంసాలను దోచుకోవడానికి పోటీ పడుతున్నారన్న భావన కలుగుతోంది. ఇలాంటి వారిని నిగ్గదీయాలి. ఇదే సమయంలో కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఐటి ఉద్యోగులే కాకుండా చిన్నాచితక కంపెనీలు, రియల్ ఎస్టేట్‌లో పనిచేస్తున్న దినసరి కూలీలు ఇప్పటికే వెట్టి చాకిరీ చేస్తున్నారు. ఇలాంటి వారి గురించి ఆరా తీయాలి. కార్పొరేట్ ప్రపంచంలో కూడా సుబ్రమణ్యన్ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. హర్ష్ వర్ధన్ గోయెంకా, ఆనంద్ మహీంద్ర తదితరులు ఆ వ్యాఖ్యలలోని హేతుబద్ధతను తప్పు పట్టారు. కార్పొరేట్-మతశక్తుల కూటమిగా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా పనిగంటలను పెంచేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా లేబర్‌కోడ్‌లను రూపొందిం చింది. ప్రస్తుతమున్న గరిష్ట పనివేళలను మార్చడానికి ఆ కోడ్‌లలో ప్రతిపాదించింది. కార్మిక సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో లేబర్ కోడ్‌లను ఇంకా నోట్గి÷ చేయలేదు. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఉన్న కొన్ని బిజెపి ప్రభుత్వాలు కూడా పనిగంటలు పెంచేందుకు చట్టాలు తీసుకు రావడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మిక సంఘాలు అడ్డుకుంటున్నాయి. ఉత్పత్తిని పెంచడానికి, ఆర్థిక వృద్ధిని సాధించడానికి కార్మికులు ఎక్కువ గంటలు పని చేయాలని కొన్ని కార్పొరేట్ శక్తుల మాదిరిగానే ప్రభుత్వాలు కోరుకుంటుం డటం గమనార్హం. ఇది కార్మికుల రక్తమాంసాలతో కార్పొరేట్లకు లాభాలను వండి, వడ్డించే దుర్మార్గ చర్య! పనిగంటలు పెంచితే కార్మికులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉందంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన హెచ్చరిక ఈ సందర్భంగా గర్తించాలి. నిజానికి మనిషి పనిచేయడానికి కొన్ని గంటలు మాత్రమే అవకాశం ఉంటుంది. ఆ తరవాత విశ్రాంతి కూడా అంతే ముఖ్యం. కొంత ఉల్లాసం కూడా అవసరం. అలా చేయలేకపోతే మనిషి శరీరం పనిచేయదు. మెదడు ఆలోచించదు. మొద్దుబారి పోతుంది. నిజానికి దేశాభివృద్ధికి ఆటకం కలిగిస్తున్న అంశాలేమిటి? ప్రస్తుత సంవత్సరం జిడిపి 6.4 శాతానికి తగ్గుతుందని, నాలుగేళ్లలో ఈ స్థాయి పతనం ఎప్పుడూ లేదని జాతీయ గణాంకాల సంస్థ తెలిపింది. ప్రజల వద్ద కొనేందుకు డబ్బు లేకపోవడంతో దేశీయ మార్కెట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కుంటున్న ఫలితమిది. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న వారి వాస్తవ ఆదాయంలోఎటువంటి పెరుగుదల లేదు. దానికి తోడు ద్రవ్యోల్బణం వెంటాడుతోంది. నిరుద్యోగం ఏటికేడాది పెరుగుతూనే ఉంది. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి ప్రభావాలు మార్కెట్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ వ్యయాన్ని తగ్గిస్తోంది. రైతుల పంటలకు కనీస మద్దతు ధర లభించడంలేదు. ఉపాధిహామీ నిధుల్లోనూ కేంద్రం కోత పెట్టింది. కార్మికులు శ్రమించి అధికోత్పత్తి చేసినా మార్కెట్లలో కొనే నాధుడు లేని పరిస్థితి నెలకొంది. ఈ అస్తవ్యస్థ విధానాలు మారాలి. సరైన విశ్రాంతి, వినోదంతోనే కార్మికలోకం అసాధ్యమైన విజయాలను సైతం సుసాధ్యం చేస్తుందన్న నిజాన్ని పాలకవర్గాలు గుర్తించాలి. ఎనిమిది గంటల పని హక్కును పోరాడి సాధించుకున్న కార్మికవర్గం మళ్లీ అలాంటి పోరాటాలు చేసైనా దానిని నిలబెట్టుకోవాల్సిన అవసరాన్ని తాజా ఘటనలు గుర్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలి. మనుషులను బానిసలుగా భావించే వర్గాలను గుర్తించి చీల్చి చెండాడాలి.

# కెన్నడీ హత్యలో నిజాలు బయటకు వచ్చేనా?



### దర్యాప్తు చేసిన కనుగొనాలనే తపాత్రయంలో ట్రంప్

### అధ్యక్షుడి ఆదేశాలతో కదలనున్న ఫైలు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో జోరు పెంచారు. నిత్యం పదుల సంఖ్యలో కార్యనిర్వాహక ఉత్తర్వుల పై సంతకాలు చేస్తున్న ఆయన.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నడీ , మాజీ సెనెటర్ రాబర్ట్ ఎఫ్. కెన్నడీ, పౌర హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యలకు సంబంధించిన దస్త్రాలను బహిర్గతం చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు.జాన్ ఎఫ్.కెన్నడీ హత్యకు సంబంధించిన పూర్తి రికార్డులను ఎలా బహిర్గతం చేస్తారన్న దానిపై 15 రోజుల్లోపు ప్రణాళిక సమర్పించాలని నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌ను ట్రంప్ ఈ ఉత్తర్వుల్లో ఆదేశించారు. ఇక, రాబర్ట్ ఎఫ్. కెన్నడీ, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యల దస్త్రాల విడుదలపై 45 రోజుల్లోగా ప్లాన్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేసిన తర్వాత ఓవల్ ఆఫీసు నుంచి ట్రంప్ మీడియాతో మాట్లాడారు. 'ఇవి చాలా పెద్ద విషయాలు. ఇందులో నిజానిజాల కోసం కొన్ని దశాబ్దాలుగా చాలా మంది ప్రజలు ఎదురుచూస్తున్నారు. హత్యల వెనుక ఏం జరిగిందో తెలుసుకునే హక్కు బాధిత కుటుంబాలు, అమెరికా ప్రజలకు ఉంది. అన్ని విషయాలు బయటకొస్తాయి. ప్రజా ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నా' అని అధ్యక్షుడు వెల్లడించారు. జాన్ ఎఫ్. కెన్నడీ హత్యపై ట్రంప్ గతంలోనూ పలుమార్లు మాట్లాడారు. ఆయన మరణించి 60 ఏళ్లు అవుతోందని, ఇప్పటికీ ఆ హత్య రహస్యంగానే ఉందని వ్యాఖ్యానించారు. తాను తిరిగి వైట్‌హౌస్‌కు వస్తే.. ఆ పత్రాలన్నింటినీ బహిర్గతం చేస్తానని ఎన్నికల ప్రచారం సమయంలో హామీ ఇచ్చారు. 1961లో అమెరికాకు 35వ అధ్యక్షుడిగా జాన్ ఎఫ్.కెన్నడీ బాధ్యతలు చేపట్టారు. 43 ఏళ్లకే ఆ పీఠాన్ని అధిరోహించిన అతి పిన్న వయస్కుడిగా అరుదైన ఘనత సాధించారు. 1963 నవంబరు 22న టెక్సాస్ పర్యటనకు వెళ్లగా ఆయనపై దాడి జరిగింది. కాన్వాయ్‌లో ప్రయాణిస్తుండగా.. దుండగుడు వెనుక నుంచి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఈ హత్య కేసులో తొలుత లీ హార్వే అనే వ్యక్తిని అరెస్టు చేయగా.. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో అతడు కూడా హత్యకు గురయ్యాడు. హార్వేను చంపిన వ్యక్తిని అరెస్టు చేసి శిక్ష వేయగా.. కొంతకాలం తర్వాత అతడు క్యాన్సర్‌తో మరణించాడు. నాటి నుంచి కెన్నడీ హత్య ఘటన రహస్యంగానే ఉంది.కెన్నడీ 1968లో హత్యకు గురయ్యారు. అధ్యక్ష ఎన్నికలకు ముందు డెమోక్రటిక్ పార్టీ ప్రైమరీలు జరుగుతున్న సమయంలో ఇది చోటుచేసుకుంది. అంబాసిడర్ హోటల్‌లో కార్యకర్తల నుద్దేశించి ప్రసంగించి బయటకు వస్తుండగా.. రాబర్ట్‌పై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయ పడిన ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. నిందితుడిని పాలస్తీనాకు చెందిన సిర్హాన్‌గా గుర్తించారు. హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ కూడా 1968లోనే ఓ ర్యాలీలో మాట్లాడుతూ హత్యకు గురయ్యారు.

# ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులు

### ఈ నెలాఖరులోగా టెండర్ ప్రక్రియ పూర్తి

### పనులను పరిశీలించిన మంత్రి నారాయణ



అమరావతి : ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులను ప్రారంభిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణ ప్రకటించారు. రాజధానిలో శాశ్వత సచివాలయం, హైకోర్టు భవనాల పునాదులలో నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనులను మంత్రి శుక్రవారం పరిశీలించారు. టవర్లు, హైకోర్టు రాఫ్ట్ ఫౌండేషన్ వద్ద నీటి పంపింగ్ వద్ద జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాజధాని పనులకు సంబంధించి ఇప్పటివరకు 40 టెండర్లు పిలిచామని అన్నారు. జనవరి నెలలోగా టెండర్ల పక్రియ పూర్తి చేసి ఫిబ్రవరి రెండవ వారంలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. న్యాయపరమైన అంశాల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమైందన్నారు. 2015 జనవరి ఒకటో తేదీన ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తే కేవలం 58 రోజుల్లోనే రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని అన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచంలో టాప్ 5 లో ఒకటి గా చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఐకానిక్ భవనాలు డిజైన్లను నార్మన్ ఫాస్టర్ చేత చేయించామన్నారు. అధికారులు, ఉద్యోగులు, జడ్జీలు కోసం 2019కు ముందే మొత్తం 4,053 అపా÷-టం÷-మెంట్లు పనులు ప్రారంభించామని చెప్పారు. తమపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలు ఆపేసిందన్నారు. అసెంబ్లీ ని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి సమావేశాల నిర్వహణతోపాటు మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్ గా చేయాలని డిజైన్ చేశామన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు అందరూ ఒకేచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్ లు డిజైన్ చేశామని చెప్పారు. కోటి 3 వేల చదరపు అడుగులతో భవనాలు డిజైన్ చేసి పనులు ప్రారంభించామని, గత ప్రభుత్వం నిర్మాణాలన్నింటినీ నీళ్ళలో పెట్టేసిందని ఆరోపించారు. నీళ్లలో ఉండటంతో నాణ్యత కోసం ఐఐటి నిపుణులతో అధ్యయనం చేయించామని మంత్రి చెప్పారు. విద్యుత్ లైన్ లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అన్నీ అండర్ గ్రౌండ్ లో ఉండేలా డిజైన్ చేశామన్నారు. గత ప్రభుత్వం మొత్తాన్ని అడవిగా మార్చేసిందని విమర్శించారు. న్యాయపరమైన కారణాలతో పనుల ప్రారంభం ఆలస్యం అయిందని, ఇప్పటి వరకూ మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామని అన్నారు. జనవరి నెలాఖరు లోగా అన్నీ పూర్తి చేసి ఫిబ్రవరి రెండో వారంలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ డి ఎ, ఇతర శాఖల అధికారులు పాల్గన్నారు.

# యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలి : మాజీ ఎంపీ వినోద్‌కుమార్

హైదరాబాద్ : యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కొత్త నిబంధనలపై అనేక రాష్ట్రాలు నిరసన తెలుపుతున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో కూడా యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం వినోద్ కుమార్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు అసెంబ్లీ యూజీసీ నిబంధనలకు వ్యతిరేకంగా తీర్మానం చేసి పంపింది. ఫెడరల్ స్ఫూర్తిని మంట గలుపుతున్నారని తమిళనాడు సీఎం స్టాలిన్ కేంద్రప్రభుత్వంపై మండిపడ్డారు. కేరళ సీఎం కూడా యూజీసీ ప్రతిపాదనలను వ్యతిరేకించారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైనప్పటికీ జేడీయూకి చెందిన బీహార్ సీఎం నితీష్ కుమార్ కూడా యూజీసీ ప్రతిపాదనలు వ్యతిరేకించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంకా స్పందించలేదు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సీఎం అయినప్పటికీ యూజీసీ ముసాయిదాపై స్పందించడం లేదు. తెలంగాణ అసెంబ్లీలో యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభిప్రాయాలను యూజీసీ చైర్మన్ జగదీశ్ కుమార్‌కు ఈ రోజే పంపామని మాజీ ఎంపీ తెలిపారు. యూజీసీ ముసాయిదా రాష్ట్రాల హక్కులను హరించే విధంగా ఉన్నాయి. తక్షణమే కొత్త ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వీసీలను నియమించే అధికారం గవర్నర్‌కు కట్టబెట్టడం అప్రజాస్వామికం. డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాలి.. వీసీలను మాత్రం కేంద్రం నియమిస్తుందా..? ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ప్రొఫెసర్ల నియామకానికి ఉన్న నిబంధనలు మార్చే ప్రయత్నాన్ని కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. తమకిష్టమైన వారిని బోధనానుభవం లేకున్నా కేంద్రం నియమించే అధికారం కొత్త నిబంధనలతో కలుగుతుంది. దీన్ని కూడా వ్యతిరేకిస్తున్నాం. త్వరలో కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్‌ను కలిసి యూజీసీ ముసాయిదాపై బీఆర్ఎస్ అభ్యంతరాలను తెలియజేస్తాం. తెలంగాణలో జాతీయ రహదారులకు సంబంధించి నితిన్ గడ్కరీని కలిసి వినతి పత్రం ఇస్తాం. సిద్దిపేట, సిరిసిల్ల, వేములవాడలో పెండింగ్ జాతీయ రహదారులపై చర్చిస్తామని వినోద్ కుమార్ తెలిపారు.

# 23 ఏకలవ్య విద్యాలయాల్లో ప్రవేశాలకు వెలువడిన నోటిఫికేషన్

### ఫిబ్రవరి 16వ తేదీలోగా ఆన్‌లైన్ చేసుకోవాలి


హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23 ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది. వీటిల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, విద్య అందిస్తారు. ఇంగ్లిస్ మీడియంలో సీబీఎస్ఈ సిలబస్‌తో విద్యాబోధన చేస్తారు. గిరిజన, ఆదివాసి గిరిజన, సంచార గిరిజన, పాక్షిక సంచార గిరిజన, డీనోటిఫైడ్ ట్రైబ్ కేటగిరీలకు చెందిన విద్యార్థులకు వీటిల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఫిబ్రవరి 16, 2025వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష ద్వారా వీటిల్లో అడ్మిషన్లు ఇస్తారు. తెలంగాణ ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాలు పొందే విద్యార్థులకు ఈఎంఆర్ఎస్ సెలెక్షన్ టెస్ట్ (ఈఎంఆర్ఎస్ఎస్‌టీ)- 2025 ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. మార్చి 16వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. రాష్ట్రంలోని ప్రతి ఏకలవ్య ఆదర్శ గురుకుల స్కూల్‌లో ఆరో తరతగతిలో 60 సీట్ల చొప్పున ఉంటాయి. ఇలా మొత్తం 23 విద్యాలయాల్లో 1,380 వరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 690 బాలురు, 690 బాలికలకు సీట్లు కేటాయిస్తారు. ఏకలవ్య గురుకులాల్లో ఆరో తరతగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగా 2023-24 లేదా 2024-25 విద్యాసంవత్సరంలో ఏదైనా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన స్కూల్‌లో 5వ తరగతి చదివి లేదా చదువుతూ ఉండాలి. ఇంటివద్ద ఐదో తరగతి చదివిన విద్యార్థులు కూడా అర్హులే. అలాగే విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్షన్నరకు మించకూడదు. విద్యార్థుల వయసు మార్చి 31, 2025 నాటికి 10 నుంచి 13 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే మార్చి 31, 2012 నుంచి మార్చి 31, 2015 మధ్య జన్మించి ఉండాలి. రాత పరీక్షలో వచ్చిన ర్యాంకు, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఆరో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ మొత్తం 100 మార్కులకు ఉంటుంది. మెంటల్ ఎబిలిటీలో 50 ప్రశ్నలు, అరిథ్‌మెటిక్‌లో 25 ప్రశ్నలు, తెలుగు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 25 ప్రశ్నల చొప్పున అడుగుతారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో పరీక్ష నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన వారు ఫిబ్రవరి 16, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద ప్రతి ఒక్కరూ రూ.100 చెల్లించాలి. మార్చి 16వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. మార్చి 31, 2025న ఫలితాలు వెల్లడిస్తారు. మొదటి దశ ప్రవేశాలు మార్చి 31, 2025 నుంచి ప్రారంభమవుతాయి.

# బాలకృష్ణుని లీలాభిరామం!

శుకుడు పరీక్షిత్తుతో రాజా! ఒకనాడు తల్లి యశోద పెల్లుబికిన ప్రేమతో చేపు వచ్చిన పాలను ఒడిలో పరున్న నల్లనయ్యకు తాగించింది. ఆ కల్లిబొల్లి పిల్లవాడు అల్లరిగా చిరునవ్వుతో నిద్ర వస్తున్నట్టు మెల్లన లీలగా ఆవులించాడు. కొండగుహ వంటి వాని నోటిలో- అవని, ఆకాశం, జ్యోతిర్మండలం, సూర్యచంద్రులు, పంచభూతాలు, పయోధులు, పర్వతాలు, సర్వనదులు, చరాచర బ్రహ్మాండమంతా కనిపించింది. యశోద అరమోడ్పు కళ్లతో నివ్వెరపోయింది. 'అమ్మా! నేను పాలు తాగుతున్నానంటే నాలో ఉన్న, 'అంతస్థం యస్య విశ్వం సురనర ఖగ గో భోగి గంధర్వ దైత్యైః'- (విష్ణు సహస్ర నామ స్తోత్రం) నేనే అయిన విశ్వమంతా కూడా నీ స్తన్యాన్ని పానం చేస్తోంది' అని సూచించడమే ఈ లీలా పరమార్థం. బలరామకృష్ణులు పెరిగి పెద్దవాళ్లు అవుతున్నారు. తన ఈడు బాలురతో బాల్యక్రీడలు మరగి గోకులంలోని ఆ బాలగోపాలన్నీ చాలా చక్కగా ఆనంద డోలికలలో ఓలలాడిస్తున్నారు. వచ్చీరాని ముద్దుమాటల ముచ్చట్లతో పరమ సుఖానికి ఉన్న సరిహద్దులను చెరిపేస్తున్నారు. 'నాన్నలూ! ఏదీ! నాట్యమాడండి' అని ఇందు వదనలు- గోపికలు అంటే చాలు, వెంటనే కందువ- చతురతతో చేతులు, కాళ్లు అందంగా కదుపుతారు. వారిని ఆలోకించే- చూచే కొద్దీ గోకులంలోని లోకులందరికీ ఒక నిరాకుల- స్వస్థమైన తన్మయత్వం కలుగుతోంది. ఈ బాలలీలా వర్ణనంలో పోతన, భగవత్ వాసుదేవ తత్త్వాన్ని భాసురంగా ద్యోతన పరచే- ప్రకాశింపజేసే నూతన స్ఫురణ కల అమూలకాలైన అనేక అమూల్య కందాలను ఎంతో అందంగా వెలయించాడు%ా

'నగవుల నవిద్య పోఁడిమి
నగుబాటుగఁ జేయనేర్చు నగవరి యంతన్
నగు మొగము తోడ మెల్లన
నగుమొగముల సతులఁజూచి నగనేర్చె నృపా!'

రాజా! బాలకృష్ణుడు చిరునవ్వు చిందిస్తే జన్మజన్మల చాల దట్టమైన అజ్ఞానం ఒక్కపెట్టున నవ్వుల పాలైపోతుంది. విజ్ఞానం పుట్టుకొస్తుంది. అట్టి లోకాంతరంగుడు- సర్వజీవ అంతర్యామి అయిన శ్రీకాంతుడు ఇంతటి వింత బాలకుడై తనను చూచి నవ్వే- ఆనందించే గోపకాంతలను గాంచి రవ్వంత నవ్వడం నేర్చాడు.



ఆధ్యాత్మికం



## జవాబుదారీతనం లేని
# పాలక, ప్రతిపక్షాలు!

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల చివర్లో ప్రారంభమవుతున్న వేళ కొత్తగా ఆశలు చిగురిస్తున్నా.. అందుకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని భావించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే గత పదేళ్ల కాలంలో బడ్జెట్ సమావేశాల ద్వారా ఎలాంటి అద్భుతాలను చూడలేదు. ప్రజలు రక్తమాంసాలు ధారపోసి కడుతున్న పన్నులతో పాలకులు జలసాలు చేస్తున్నారు. ఫస్ట్‌క్లాస్ రైళ్లల్లో, విమానాల్లో తిరుగు తున్నారు. అందమైన భవంతుల్లో ఉంటున్నారు. తమ అవసరాలకు లెక్కకు మిక్కిలి ఖర్చు పెట్టుకుంటు న్నారు, తమకు అవసరమైన మేరకు జీతాలు పెంచేసుకుంటున్నారు. పెన్షన్లు పొందుతున్నారు. కానీ వీరంతా దేశం కోసం, ప్రజల కోసం ఏనాడూ ఆలోచించడం లేదు. ఒక్క సమస్యపైనా చర్చించడం లేదు. బడ్జెట్‌లో గొప్పగా కేటాయింపుల పేరుతో నిర్మలమ్మ విన్యాసాలు చూస్తూనే ఉన్నాం. ఉద్యోగాలు రావడంలేదు. ధరలు తగ్గడంలేదు. ఇన్‌కమ్ ట్యాక్స్ తిప్పలూ తగ్గడం లేదు. ఈ క్రమంలో బడ్జెట్ కొత్తగా ఉంటుందని ఎవరైనా భావించినా, ఊహించినా భంగపాటు తప్పదు. ఈ నెల 31న మొదలయ్యే తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. రెండవ విడత సమావేశాలు నెల రోజుల తర్వాత మార్చి 10 మొదలై ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. గురువారం అంటే 30న అకిలపక్ష భేటీ యధావిధిగా ఉంటుంది. ఫలానా సమస్యలపై చర్చించాలని విపక్షాలు, సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రభుత్వం కోరడం ఏటా జరుగుతున్న తంతు కావడం విశేషం. అందువల్ల మనం అద్భుతాలు సృష్టిస్తారని అనుకోవడానికి లేదు. ప్రధానంగా విపక్షం కూడా పెద్దగా సీరియస్‌గా ఉండడం లేదు. వారికి పదవులు, గద్దెనెక్కే వ్యూహాలపై ఉన్న ధ్యాస, ఆలోచన ప్రజల సమస్యలపై ఉండడం లేదు. అందుకే చిన్నచిన్న సమస్యలను పెద్దవిగా చూపుతూ ఆందోళనలుచేయడం, వాకౌట్లు చేయడం, సమావేశాలను వాయిదా వేయించడం వంటి విన్యాసాలతో సరిపుచ్చుతున్నారు. ఇకపోతే తొలివిడత సమావేశాలు ప్రారంభం రోజున అంటే 31న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసగిస్తారు. ఇదికూడా ఆనవాయితీగా వస్తున్న ఆచారం. మర్నాడు, ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2025– 26 కు వార్షిక బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం ఒక విశేషం అయితే, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్‌డిఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి తొలి బడ్జెట్ కావడం మరో విశేషంగా చూడాలి. ఇవన్నీ కూడా యాంత్రికంగా సాగుతున్న తంతుగానే చూడాలి. వీరు బడ్జెట్ ప్రవేశ పెట్టడం, బాగుందని చంకలు గుద్దుకోవడం, బాగోలేదని విపక్షాలు విమర్శించడం కూడా యథాలాపంగా జరిగిపోతూ ఉంటుంది. అందుకే పార్లమెంట్ సమావేశాల పట్ల రాజకీయ వర్గాల్లోనే కాకుండా, సామాన్యులలో కూడా ఏయేటికాయేడు ఆసక్తి సన్నగిల్లుతోంది. ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలను చర్చించి, పరిష్కార మార్గాలు చూపించవలసిన పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా సాగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటిదని పార్లమెంట్ గురించి గొప్పలు చెబుతున్న నేతలు కావచ్చు, అధికార ప్రతిపక్షాలు రెండూ కూడా పార్లమెంట్‌కు తగిన గౌరవం ఇవ్వడం లేదు. ఏదో మొక్కుబడి తంతుగా, సమావేశాలు నిర్వహించడమే కానీ, పద్ధతిగా, ప్రజాస్వామ్య బద్ధంగా సభను నిర్వహించాలనే ఆలోచన, ఇరుపక్షాల్లోనూ కనిపించడం లేదు. అందుకే బడ్జెట్ సమావేశాలే కాదు..ఎప్పుడు సమావేశాలు జరిగినా మమ అనిపించేస్తున్నారు. గత శీతాకా పార్లమెంట్ సమావేశాలు కూడా ఇలాగే ముగించేశారు. అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించాలన్న నెపంతో కాంగ్రెస్ నానాయాగీ చేసిన సంగతి దేశం మరచిపోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, ప్రారంభమవుతున్నాయని అంటే, సమావేశాల్లో ఏయే అంశాలు చర్చకు వస్తాయి, ప్రజాసమస్యలు ఏ మేరకు చర్చకు వస్తాయి, అనే చర్చ ఒకప్పుడు జరిగేది. అధికార పార్టీ ఒళ్లు దగ్గర పెట్టుకుని ఉండేది. ప్రతిపక్షం కూడా ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధం అయి వచ్చేది. ఇప్పుడా శ్రమ ఇరువర్గాలకు లేకుండా పోయింది. బడ్జెట్ సమావేశాలు అనగానే ధరలు తగ్గిస్తారా, పెంట్రోల్‌పై సుంకాలు ఎత్తేస్తారా, ఇనకమ్ ట్యాక్స్ స్లాబులు తగ్గుతాయా అని చూస్తుంటారు. కానీ ఇవేవీ పట్టడం లేదు. అంతెందుకు ఇవన్నీ చర్చించడానికి అసలు పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగుతాయా అన్నదే అనుమానం. ఎందుకంటే విపక్షాలు ఏదో ఒక గొడవను ముందుకు తీసుకుని వచ్చి బాయ్‌కాట్ చేయడం అలవాటు చేసుకున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత నుంచి ఏమో గానీ మన్మోమన్ నాటి నుంచి నేటి మోడీ వరకు పార్లమెంట్ సమావేశాలు, దేశంలో రాజకీయాలు దిగజారయని చెప్పడానికి సంకోచించాల్సిన పనిలేదు. సమావేశాలు జరిగినప్పుడల్లా ప్రజాధనం వృథా కావడం మినహా మరో ప్రయోజనం కానరావడం లేదు. దిగజారుతున్న పార్లమెంట్' ప్రమాణాలకు గత పార్లమెంట్ సమావేశాలన్నీ కళ్లకు కట్టాయి. అందుకే ఇప్పుడు బడ్జెట్ సమావేశాల్లో ఏదో పొడుస్తారని అనుకోవడానికి లేదు. పార్లమెంట్ సమావేశాల సమయం వృథా కారణంగా కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. దీనికి పార్లమెంట్ సభ్యులు సమాధానం చెప్పాలి. ప్రజలకు జవాబుదారీతనం లేని ప్రజాస్వామ్యం అవసరమా అన్న చ ర్చ చేయాలి. పార్లమెంట్ సభ్యులను రీకాల్ చేయగలిగేలా రాజ్యాంగం ఉండాలి. ప్రజా ధనం వృథా చేయడం, వరుసగా కొందరే పార్లమెంట్ సభ్యులుగా ఎన్నిక కావడం వంటివన్నీ పోయినప్పుడే మన దేశం బాగుపడగలదు.

## బెట్టింగ్, సామాజిక మాధ్యమాలకు
# బానిసలుగా యువత



**నేడు యువత సామాజిక మాధ్యమాల బారిన పడి విలువయిన భవిష్యత్ ని సర్వ నాశనం చేసుకుంటూ వున్నారు.కొంత మందికి క్రికెట్ అంటే పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపీఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు విన వస్తూ వున్నాయి.**

ఆరంభంలో నగదు రావడంతో మరింత ఉత్సాహం చూపిస్తారు.. తరువాత పందేల్లో రూ.వేల నగదు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. తొలుత బంధువులు, తెలిసినవారి వద్ద అప్పులు చేయడం,. నగదు కోసం ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకున్న తర్వాత బకాయిలు పెరిగిపోవడంతో చోరీలకు దిగి పోలీసులకు చిక్కిపోతూ వున్నారు.అరచేతిలో ఇమిడే సెల్‌ఫోన్‌తో సమస్త ప్రపంచాన్ని వీక్షించే అవకాశం వచ్చింది. తాము చదివే కోర్సులకు సంబంధించి సమాచారాన్ని సేకరించి, జ్ఞానాన్ని విస్తృతం చేసుకుంటున్నారు. కొందరు మాత్రం సామాజిక మాధ్యమాలు, క్రికెట్ బెట్టింగ్‌లు, ఓటీటీల్లో సినిమాల వీక్షణతో కాలక్షేపం చేస్తూ జీవితాన్ని బలిచేసుకుంటున్నారు. డిగ్రీ,ఇంజినీరింగ్ విద్యార్థులు సెల్ ఫోన్‌లను ఎక్కువగా వాడతారు. తల్లిదండ్రులు కొని ఇస్తే అప్పటి నుంచి వానిని రోజూ రాత్రి ఫోన్లో ఓటీటీ ప్లాట్‌ఫాం, యాప్‌లలో వీడియోలు చూడటం ప్రారంభించడము, నిద్రపోకుండా తెల్లవారు జామున రెండు, మూడు గంటల వరకు సెల్‌ఫోన్ చూస్తూ గడిపేస్తున్నారు. రాత్రి నిద్రపోకపోవడం వల్ల ఉదయం తరగతి గదిలో మత్తుగా ఉండి అధ్యాపకులు చెప్పే పాఠాలు వారికి అర్థం కావడం లేదు. ఏకాగ్రత దెబ్బతిని చదువుపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి . కరోనా లాక్‌డౌన్ కారణంగా ఇంట్లోనే ఉండాల్సి రావడం, ఖాళీ సమయం ఎక్కువగా లభించడంతో యువత ఓటీటీలు, యాప్‌లు చూడటానికి అలవాటుపడ్డారు. ఓటీటీలో కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో అశ్లీల సన్నివేశాలు, సంభాషణలు నేరుగా ప్రసారమవుతున్నాయి. ప్రస్తుతం ఎలాంటి సెన్సార్‌షిఫ్ లేకపోవడంతో వీటిని చూసి పిల్లలు, యువత పాడైపోతున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హింసాత్మక, లైంగిక కార్యకలాపాల దృశ్యాలు నేరుగా ప్రసారం అవుతుండటంతో యువత తీవ్రంగా ప్రభావితమై చెడిపోతున్నారు. విద్యార్థులు ఏకాగ్రత దెబ్బతిని సరిగా చదువుపై దృష్టిసారించలేకపోతున్నారు. తలనొప్పి, కంటిచూపు ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. యాంత్రిక జీవనంలో సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపోతున్నారు. నైతిక విలువలు, ప్రమాణాలు దిగజారిపోయి అడ్డదారులు తొక్కుతున్నారు. గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. జల్సాలకు అలవాటు పడి ఈ దందాలోకి దిగినట్లు పోలీసుల విచారణలో తేలుతుంది. ఎనిమిది నుంచి పది గంటలు స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లలో సినిమాలు, వీడియోలు చూడటం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పిల్లలు, యువతలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తలనొప్పి, కంటి చూపు సమస్యలు వస్తున్నాయి. మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు. మత్తుపదార్థాల సేవనానికి అలవాటుపడి బానిసలై నగదు కోసం నేరాలకు దిగడం చాలా ఆందోళనకరం.ఆన్‌లైన్ బెట్టింగ్‌లు వచ్చిన తర్వాత పోలీసులు నిఘా పెట్టి పట్టుకోవడం కష్టసాధ్యంగా మారింది. ఐపీఎల్ సమయంలో పెద్దఎత్తున బెట్టింగ్‌లలో యువత భారీ ఎత్తున నగదు పోగొట్టుకున్నారు. రూ.లక్షల అప్పు చేసి తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగుల్చుతున్నారు.సెల్‌ఫోన్‌ను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చు విద్యార్థులు, యువత పలు రకాల ఆటలు ఆడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు. వారికి ఇష్టమైన కళలో శిక్షణ ఇప్పిస్తే రాణిస్తారు. యోగ, ధ్యానం సాధన చేయించడం ద్వారా ఏకాగ్రత సాధిస్తారు. పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి పెట్టి దారితప్పక ముందే వారు సన్మార్గంలో నడిచేలా చూడాలి. తల్లిదండ్రులు ఎంత తీరిక లేకుండా ఉన్నా పిల్లలకు మాత్రం తగిన సమయం కేటాయించాలి. వారితో ప్రేమగా మాట్లాడి ఇష్టాయిష్టాలు తెలుసుకోవాలి. మంచి, చెడు గురించి వివరంగా చెప్పాలి. సానుకూల దృక్పథంలో ఆలోచించేలా వుండాలి.. విద్యార్థులు, యువత బలహీనతలను ఆసరాగా తీసుకొని బెట్టింగ్ తరహా వ్యాపారాలు కొంతమంది చేస్తున్నారని సామాజికవేత్తలు అభిప్రాయము వెలి బుచ్చుతూ వున్నారు. తొమ్మిది గంటల కల్లా పిల్లలని నిద్రపుచ్చి తెల్లవారుజామున ఐదు గంటలకే నిద్ర లేపి ధ్యానం, యోగా సాధన చేయించాలి.యువత సెల్ ఫోన్ కి దూరంగా వుండి మితం గా వాడాలి.అనారోగ్య సమస్యలకు దూరంగా వుండాలి.

**తంగళ్ళపల్లి కుమార స్వామి**
**టీచర్, హసన్ పర్తి**
**ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు**
**హనుమకొండ**
***జిల్లా.8106133144***



## ఆందోళన కలిగిస్తున్న
# ట్రంప్ నిర్ణయాలు

### ఉద్యోగుల సంఖ్యను తగ్గించే యత్నాలు
### బై అవుట్‌ను ప్రకటిస్తూ మెమో విడుదల



వాషింగ్టన్,జనవరి29(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆందళన కలిగిస్తున్నాయి. తాజాగా అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బైఅవుట్‌ను ప్రకటించింది. ఈమేరకు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో వెలువడింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు, ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడిరచారు. ఈమేరకు ఒక ఈమెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాల ను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోపు ఓ నిర్ణయానికి రావాలని దానిలో వెల్లడిరచారు. ఉద్యోగాలు మానేద్దామని అనుకొని ఆగిపోయినవారు దీనిని ఎంచుకోవచ్చు. కొవిడ్ తర్వాత చాలామంది ఉద్యోగులు రిమోట్ విధానంలో పని చేస్తున్నారు. తాజాగా వారు వారానికి ఐదు రోజులు ఆఫీసులకు రావాలని ట్రంప్ సర్కారు తేల్చిచెప్పింది. ఈ కార్యాలయాల్లో విధులకు హాజరుకావడం ఇష్టం లేని ఉద్యోగులు దీనిని ఎంచుకోవచ్చని చెబుతున్నారు. సుమారు 10–15శాతం మంది దీనిని ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఇది విజయవంతంగా అమలైతే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకు తగ్గవచ్చని భావిస్తున్నారు. ఓవైపు ఫెడరల్ నిధులు, రుణాలను నిలిపివేసిన వేళ ఈ వార్త బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. చాలా స్థానిక సంస్థల ప్రభుత్వాలు, నాన్ ప్రాఫిట్ సంస్థలపై దీని ప్రభావం ఉండనుంది. గతేడాది చివరికి అమెరికాలో దాదాపు 30 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దేశం మొత్తం ఉద్యోగుల్లో ఇది 1.9శాతానికి సమానం. ప్యూ రీసెర్చి సెంటర్ లెక్కల ప్రకారం ఒక్కో ప్రభుత్వ ఉద్యోగి సగటున 12
ఏళ్లపాటు పని చేస్తాడు. తాజాగా ట్రంప్ ఆఫర్‌ను కొద్ది శాతం మంది ఆమోదించినా.. అది ప్రభుత్వ పాలన, ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అనుభవం ఉన్న ఫుడ్ఇన్‌స్పెక్టర్లు, నీటి పరీక్షల విభాగం, వైమానిక రంగం, నిత్యావసర వస్తువుల రక్షణకు సంబంధించిన ఉద్యోగుల సంఖ్య తగ్గవచ్చని భావిస్తున్నారు. మరోవైపు అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంఎ లాయిస్ అధ్యక్షుడు ఎవరెట్ కెల్లీ మాట్లాడుతూ దీనిని వాలంటరీ బైఅవుట్‌గానే చూడాలన్నారు.

## క్రిటికల్ మినరల్స్ రంగంలో
# స్వయంసమృద్ధి లక్ష్యం

### నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేబినేట్ ఆమోదం
### రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు
### సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ :
క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు చేయాలని నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు తీసుకుందన్నారు. ఈ రంగంలో స్వావలంభన సాధించాలనే విజన్‌కు అనుగుణం గా 2024–25 బడ్జెట్‌లో క్రిటికల్ మినరల్ మిషన్ ఏర్పాటును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని గుర్తు చేశారు. అరుదైన ఖనిజ వనరులు ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచుకోవడం, దేశీయంగా ఖనిజ నిల్వల అభివద్ధికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటీ కంపెనీలను నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సహిస్తుందని మంత్రి చెప్పారు. మన దేశంలో, ఆఫ్‌షోర్ ప్రదేశాల్లో కీలకమైన ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ మిషన్‌ను చేపట్టనుంది. అరుదైన ఖనిజాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఈ రంగంలో దేశ స్వావలంబనను సాధించడమే ఈ మిషన్ లక్ష్యమన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు కంపెనీలు ఈ తరహా వనరులు అధికంగా ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచడంతో పాటు దేశీయంగా అరుదైన ఖనిజ నిల్వల్ని అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు, సి హెచ్‌వీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధర లీటర్‌కు రూ.56.28 నుంచి రూ.57.97కు పెంచేందుకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడిరచారు. అలాగే, బి హెవీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్, చెరకు రసం/చక్కెర/చక్కెర సిరప్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదన్నారు. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలపాలన్న లక్ష్యానికి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# మహాకుంభమేళాలో భారీ విషాదం



**తొక్కిసలాటలో కనీసం 20మంది మృత్యువాత**
**మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు**
**చీకట్లో ఎటు వెళ్లాల్లో తెలియక గందరగోళంతో ఘటన**
**భారీ చెత్తడబ్బాలు కూడా కారణమంటున్న సాక్షులు**
**తక్షణం స్పందించిన యూపి ప్రభుత్వం**
**అంబులెన్సుల్లో హుటాహుటిన క్షతగాత్రుల తరలింపు**

**ప్రయాగ్‌రాజ్, నినాదం:**
గత పక్షంరోజులుగా కోట్లాది మంది వచ్చినా..సాఫీగా సాగిన మహాకుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట చోటు చేసుకుంది. బుధవారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 20మంది మృతిచెందారని ప్రాథమిక సమచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువుకలు అప్పగించనున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు మూడు గంటల పాటు తరలింపు పక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో.. కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం.. ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.మౌని అమావాస్య కారణంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అనేకమంది గాయపడ్డారు. ఆ భయానక క్షణాలను కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో పంచుకున్నారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడంతో చాలామంది కింద పడిపోయారని పేర్కొన్నారు. 'తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మౌని అమావాస్య నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ఒక్కసారిగా భక్తులు బయల్దేరారు. తలపై పెద్దపెద్ద లగేజీలతో భక్తులు తరలివచ్చారు. అయితే, ఎటునుంచి వెళ్లాలి.. ఎక్కడ స్నానమాచరించాలన్న దానిపై ఎవరికీ అవగాహన లేదు. పైగా.. యాత్రికుల కోసం ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఇనుప చెత్త డబ్బాలను ఏర్పాటుచేశారు. చిమ్మచీకట్లో అవి ఎవరికీ కన్పించలేదు. దీంతో వాటికి తగిలి చాలామంది కింద పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. చెత్త డబ్బా తగిలి తాను కూడా కింద పడిపోయాయని, ఎలాగోలా అక్కడినుంచి కుటుంబంతో బయటపడ్డానని చెప్పారు. వేరే భక్తులను కాపాడే క్రమంలో స్వల్పంగా గాయపడినట్లు వివరించారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతం నుంచి బయటకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. దానివల్లే పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చాలామంది మా కళ్ల ముందే కింద పడిపోయారని తెలిపారు.

**త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది.**

భక్తులంతా సంగమం ప్రధాన ఘాట్ వద్దే స్నానాలు చేసేందుకు యత్నించగా ఆ మార్గంలోని బారికేడ్లు విరిగి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడిరచారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే, మృతుల సంఖ్యపై యూపీ సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొంతసేపు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్ కు చేరుకున్నారు. బుధవారం తెల్లవారు జాము నుంచి ఉదయం 9 గంటల వరకు దాదాపు 3 కోట్ల మంది పుణ్య స్నానమాచరించినట్లు అధికారులు తెలిపారు. 12 పూర్ణ కుంభమేళాలతో సమానమైన మహా కుంభమేళాను 144 ఏళ్లకోసారి నిర్వహిస్తారు. అందుకే ఈసారి భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది. ఇప్పటివరకు 20 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాను దర్శించుకొని పుణ్య స్నానాలు ఆచరించారు.

## రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
## ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి డా, సి సువర్ణ



**మంచిర్యాల బ్యూరో:**-రాష్ట్రంలోని ఎంపిక చేయబడిన అటవీ డివిజన్లలో సరైన అనుమతులతో రోడ్లు, బాల న్సింగ్ రిజర్వాయర్ నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి డా, సి సువర్ణ అన్నారు. బుధవారం హైదరాబాద్ అరణ్య భవనంలోని పిసిసిఎఫ్ కార్యాలయం నుండి ఇరిగేషన్, క్యాట్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీలోని జిల్లాల కలెక్టర్లు, అటవీ అధికారులు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఎంపిక చేయబడిన అటవీ డివిజన్లలో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణానికి అవసరమైన అనుమతులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నల్గొండ, మంచిర్యాల, మహబూబాబాద్, ములుగు అటవీ డివిజన్లలో పర్యావరణ, వన్యప్రాణి సంరక్షణ శాఖలకు సంబంధించి అనుమతుల కొరకు సరైన పత్రాలతో ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. మంచిర్యాల డివిజన్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో రాచెర్ల నుండి అర్జునగుట్ట మీదుగా వెచల్లి, రొయ్యలపల్లి, సిర్సా, అన్నారం వరకు 7 మీటర్ల వెడల్పుతో 7.4228 హెక్టార్లలలో బిటి రోడ్డు నిర్మాణానికి, నల్గొండ డివిజన్లో బాలన్సింగ్ రిజర్వాయర్, మహబూబాబాద్ డివిజన్లో రహదారి వెడల్పు, బిటి రోడ్లు, ములుగు డివిజన్ పరిధిలో రహదారుల నవీకరణ కొరకు సరైన వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, రోడ్లు-భవనాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## మహిళల రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యం
## వసతి గృహాల వద్ద సిసి కెమెరాలు, సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు తప్పనిసరి

**మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్**




**మంచిర్యాల బ్యూరో:**-బాలికల, మహిళల రక్షణ, భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత, లక్ష్యమని మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్, ఐపీఎస్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు బుధవారం మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ మహిళా కళాశాలల ప్రిన్సిపాల్ లు, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేటు బాలికల, మహిళ వసతి గృహాలకు సంబంధించిన బాధ్యులు, వార్డెన్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్లో తీసుకోవలసిన భద్రత పరమైన చర్యల గురించి, సీసీ కెమెరాలు ప్రాముఖ్యత గురించి, సెక్యూరిటీ గార్డు ఏర్పాటు గురించి వివరంగా చర్చించి, తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వసతి గృహాల యాజమాన్యం తమ హాస్టల్లో తప్పనిసరిగా సిసి కెమెరాలు 30 రోజుల నిడివి సామర్థ్యం కలిగినవి, రిసెప్షన్, కారిడార్ నలువైపుల పరిసరాలు క్షుణ్ణంగా కనిపించే విధంగా బిగించుకోవాలని సూచించారు. హాస్టల్ పరిసరాలు వెలుతురు కలిగి ఉండాలని, హాస్టల్లో పనిచేస్తున్న సిబ్బంది పూర్తి సమాచారం కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా బాలికల ప్రవర్తన, వారి కదలికలను గమనిస్తూ, వారితో ప్రేమగా, మనస్సు విప్పి మాట్లాడి, వారి మానసిక ప్రవర్తనను గమనించి, వారికి ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఏదైనా ఇబ్బందికరమైన ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్న అదే విధంగా వసతి గృహాల ప్రాంతంలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన, ఇబ్బందులు గురిచేస్తున్నారనే సమాచారం ఉన్న వెంటనే పోలీసుల దృష్టికి తీసుకువస్తే, తగిన చర్యలు చేపడతామని, పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల పట్టణ సిఐ ఎస్ ప్రమోద్ రావు, షీ టీం ఇంచార్జ్ హైమ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైల క్షేత్రంలో ఘనంగా అమావాస్య పూజలు



**శ్రీశైలం:** శ్రీశైల మహా క్షేత్రంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత శక్తివంతుడు, మహిమాన్వితుడు, క్షేత్ర పాలకుడైన బయలు వీరభద్రస్వామికి బుధవారం ప్రదోషకాల సమయంలో పంచామృతాలు, ఫలోదకాలు, పసుపు కుంకుమ విభూది గంధ జలాలు, బిల్వోదక సుగంధద్రవ్యాలు, శుద్ధజలాలతో అభిషేకాలు చేశారు. విశేష పుష్పార్చన జరిపి.. మహా నైవేద్యం సమర్పించినట్లు ఈవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. లోక కల్యాణార్థం ప్రతి మంగళవారం, అమావాస్య రోజుల్లో స్వామివారికి అభిషేకార్చనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆరుబయట ఆలయంలో దర్శనమిచ్చే స్వామిని పూజించడంతో భూతప్రేత పిశాచ దుష్ట గ్రహదోషాలు తొలిగి సర్వకార్యానుకూలతతోపాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అర్చకులు తెలిపారు.ప్రతి నెలా వచ్చే అమావాస్య రోజుల్లో సేవాకర్తలు తమ గోత్రనామాలను వెబ్సైట్లో పరోక్షసేవ ద్వార నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమాన్ని శ్రీశైల టీవీ ఛానల్ సాంఘిక మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు. దేవస్థానం వివరాలను తెలుసుకునేందుకు కాల్సెంటర్ 8333901351, 2, 3, 4, 5, 8 నంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు. అదే విధంగా సాక్షి గణపతికి, ఆలయ ప్రాకారంలోని జ్వాలా వీరభద్రస్వామికి వార పూజలు జరిపించి భక్తుల దర్శనాలకు అనుమతిచ్చినట్లు ఈవో తెలిపారు. ఆలయ మాడవీధిలోని కళారాధన వేదికపై ధర్మవరానికి చెందిన శ్రీలలితా కళానికేతన్ బృందం వారిచే జరిగిన సాంప్రదాయ నృత్యాలు అందరినీ అలరించాయి.

## ఏంటి.. చింతపండును తింటే ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..? ఆశ్చర్యంగా ఉందే..!



భారతీయులు ఎంతో పురాతన కాలం నుంచే చింతపండును తమ వంటి ఇంటి సామగ్రిగా ఉపయోగిస్తున్నారు. చింతపండు లేకుండా వంట లను పూర్తి చేయరు. పప్పు లేదా పప్పు చారు వంటకాల్లో, పులుసు వంటకాల్లో చింతపండు పడాల్సిందే. చింత పండు రుచి అంటే చాలా మందికి ఎంతో ఇష్టంగా కూడా ఉంటుంది. అయితే పుల్లగా ఉంటుందని చెప్పి చింత పండును తినేందుకు చాలా మంది ఇష్ట పడరు. ఇక కొందరు గ్యాస్ ట్రబుల్ అని చెప్పి చింత పండును దూరం పెడుతుంటారు. అయితే వాస్తవానికి ఆయుర్వేదం చెబుతున్న ప్రకారం మనం ఆరు రకాల రుచులను ఆహారంలో భాగం చేసుకోవాలి. వాటిల్లో చింత పండు కూడా ఒకటి. ఈ క్రమంలోనే చింత పండును తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. అసలు చింత పండును తింటే ఏమవుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.కంటి సమస్యలకు..చింతపండులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన శరీరంలోని కణాలు నాశనం కాకుండా రక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుంచి మనల్ని సురక్షితంగా ఉంచుతాయి. శరీరంలో ఉత్పత్తి అయ్యే హానికర ఫ్రీ ర్యాడికల్స్ను నిర్మూలిస్తాయి. దీంతో ఆటో ఇమ్యూన్ వ్యాధులు రాకుండా రక్షించుకోవచ్చు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి




**మంచిర్యాల బ్యూరో:**-ప్రజా యుద్ధనౌక గద్దర్ ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ వెంటనే ఆ వాఖ్యాలను వెనక్కి తీసుకొని, రాష్ట్ర ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సంఘం కార్యాలయం బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గద్దర్ ను విమర్శించడం అంటే తెలంగాణ ఉద్యమాన్ని కించ పరచడమే అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన ప్రజా యుద్ధనౌక గద్దర్ పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. బిజెపి నేతలను హత్య చేయించిన గద్దర్ కు అవార్డు ఇవ్వాలంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ, మీడియా సాక్షిగా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ, అప్రజాస్వామ్యకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బిజెపి చరిత్ర దేశ ప్రజలకు స్పష్టంగా తెలుసునని, గాంధీని చంపిన గాడ్సే ది బిజెపి, ఆర్ఎస్ఎస్ కాదా అని ప్రశ్నించారు. వాస్తవానికి బిజెపి ది హత్య రాజకీయాల చరిత్ర అని విమర్శించారు. దేశంలో హిందుత్వం పేరుతో అణగారిన వర్గాల ప్రజలను గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో మరణ హోమం చేసిన బిజెపి దేశానికి పెను ప్రమాదమని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బిజెపి పాత్ర లేదని, దేశంలో జరిగిన పోరాటంలో బిజెపి పాత్ర లేకుండా చరిత్రను వక్రీకరించడంలో బీజేపీ నీచ రాజకీయాలు చేస్తూ, దేశంలో మత ఎజెండాను అవలంబిస్తుందని, దీనికి బిజెపి తగిన మూల్యం చెల్లించక తప్పదని తెలిపారు. అవార్డులకు అందని ఉద్యమ శిఖరం గద్దర్ అని, ఆయన ఊపిరి విశ్వమంతా వ్యాపించి ఉందన్నారు. గద్దర్ ప్రజాకవి మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల స్వరాన్ని ప్రపంచానికి వినిపించిన గొంతుక అని, అలాంటి ఆయనను బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అనాగరికమన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు కేవలం గద్దర్ మీద మాత్రమే కాదని, తెలం గా ణ ఉద్యమ స్ఫూర్తిపై దాడి అని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, తెల ం గాణ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చే శా రు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఇందారపు రాజేష్, నాయకులు కొండ సాయికుమార్, కంబాల చందు, ఠాగూర్ శ్యామ్ సింగ్, రామయ్య, సత్తయ్య లు పాల్గొన్నారు.

# రైతుల భూములు కాజేసీ బీసీ దళిత రైతుల ప్రాణాలు తీసిన చరిత్ర నీది

**నీకు ఎమ్మెల్యేకు పోలిక ఏంటి.**
**కోట్ల రూపాయలు విలువచేసే భూములను కాజేసి**
**గుళ్ళు గోపురాలకు చందాలు ఇవ్వడం గొప్ప కాదు**
**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి ధ్వజం**
**రైతుల తలలు పగలగొట్టి వారిపైనే క్రిమినల్ కేసులు రౌడీషీట్లు ఓపెన్ చేయించిన ఘనత నీది**
**కాలేజీకి ఇస్తున్న నిధులు రూపాయి రూపాయి లెక్క చూపిస్తాం**



**,షాద్ నగర్ జనవరి 29:** అమాయక బీసీ దళి తుల భూములు కొల్లగొట్టి కొందరి అమాయక బీసీ దళిత రైతుల ప్రాణాలు తీసిన చరిత్ర నిది నువ్వు మా ఎమ్మెల్యేకు నీతు లు చెప్పడమేంటి నీ చిట్టా మొత్తం ఏంటో సాధారణ ప్రజలకే కాదు తెలంగాణ రాష్ట్రమంతా తెలుసు నీపై నువ్వు చేసిన ఘనకార్యాలకు 32 కేసులు నమోదు చేసుకున్న క్రిమినల్ వు నువ్వు అమాయక రైతుల తలలు పగలగొట్టి వారి రక్తం కళ్ళజూ సిన చరిత్ర నిది ఆ పాప ఊరికే పోదు అంటూ షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పై ధ్వజమెత్తారు నీ క్రిమినల్ రాజకీయాలు అందరికీ తెలుసు అని మీ బిఆర్ఎస్ హయాంలో 10 ఏళ్లలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని మీ గ్రామ చుట్టుపక్కల ఉన్న రైతులు నువ్వు నీ భూకబ్జాలపై మంత్రి హరీష్ రావు కేటీఆర్ దగ్గరికి వెళ్లిన చరిత్ర నీది ఆ రైతులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదు అది గమనించుకోవాలంటూ హెచ్చరించారు నిన్ను ఏమి చూసి నీ ప్రవర్తన ఏమి నచ్చి బిఆర్ఎస్ లో చేర్చుకున్నారో ఇంకా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అర్థం కావడం లేదని అన్నారు షాద్ నగర్ జూనియర్ కాలేజీకి ఇస్తున్న రూపాయి రూపాయి లెక్క చూపిస్తామని దమ్ముంటే తడి బట్టలతో షాద్ నగర్ చౌరస్తాకు రావాలని సవాల్ విసిరారు నీలాగా దొంగ లెక్కలు దొంగ రాజకీయాలు చేయమని హెచ్చరించారు అభివృద్ధికి వీలైతే సహకరించాలని లేదంటే అనవసరమైన మాటలు మానుకోవాలని అన్నారు జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరుకోవడంతో పేద విద్యార్థులకు ఇబ్బందులు అవుతాయనే నేపథ్యంలోనే చరిత్రలో నిలిచిపోయే విధంగా పేద విద్యార్థులకు ఉపయోగపడాలని చదువుకు ఉపయోగపడాలని కళాశాల నిర్మాణం చేపడుతున్నట్లు అన్నారు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మండలాల ఏర్పాటు విషయంలో నీతిమాలిన రాజకీయం చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్ విమర్శించారు ఇటీవల శాసనమండలిలో మొగిలిగిద్ద మండల అంశాన్ని ప్రస్తావించిన నవీన్ కుమార్ రెడ్డి ఎందుకు చించోడు గురించి మాట్లాడలేదని నిలదీశారు కేవలం
రాజకీయం కోసం మం డల అంశాన్ని తనకు అనుకూలంగా మలు చుకు ంటున్నారని విమర్శించారు ఈ మీడియా సమావేశంలో కొందుర్గు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి తదితరు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# చెరువు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యల ఇసుక అక్రమ రవాణాని అరికట్టాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**చెరువు భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను**







**తేదీ, జనవరి 29, 2025-నిర్మల్:** పట్టణంలోని బుధవారం రోజున సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో చెరువుల సంరక్షణ, ఇసుక, గంజాయి అక్రమ రవాణా నియంత్రణ, ఫోక్సో, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, మాదకద్రవ్యాల నియంత్రణ, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలోని పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని చెరువుల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు చెరువుల స్థితిగతులను పరిశీలిస్తూ వాటిని పరిరక్షించాలన్నారు. చెరువులు ఆక్రమణకు గురైనట్లు తెలిస్తే, వెంటనే అక్రమణలను తొలగించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులకు శాస్త్రీయంగా సరిహద్దులను గుర్తించి ఆక్రమణలకు గురికాకుండా రక్షణ చర్యలను చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సి పాలిటీలలో అనుమతులు లేని భవనాలను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసిల్దార్ లు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అక్రమ లే అవుట్లను గుర్తించి, వాటి వివరాలను అందజేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు అన్ని మండలాలలో పట్టుబడిన ఇసుక అక్రమ రవాణా సంబంధించి వివరాలను తహసిల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ సంబంధ అవసరాల కోసం పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్ ల నుండి సంబంధిత రుసుము చెల్లించడం ద్వారా టోకెన్లు పొందిన వారికి, భూగర్భజల అధికారుల పరిమితుల వరకు మాత్రమే ఇసుక తవ్వకాలని అనుమతించాలన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 లోపు మాత్రమే ఇసుక త్రవ్వకం, రవాణాను అనుమతి ఇవ్వాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసిన, అక్రమంగా ఇసుకను నిల్వ ఉంచిన జరిమానాలు విధించడం, లైసెన్సులను రద్దు చేయడం, ట్రాక్టర్లను, జెసిబిలను జప్తు చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు. మొరం అక్రమ రవాణాని అరికట్టాలన్నారు. జిల్లాలో గంజాయి ఇతర మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లలో నమోదైన గంజాయి, మాదకద్రవ్యాల కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గంజాయిని వినియోగించిన, నిల్వ ఉంచిన, సాగు చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ లను నిర్వహించి మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలన్నారు. అలాగే జిల్లాలో ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు పరిష్కారంలో అలసత్వం వహించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. కేసుల విషయంలో బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుల బహిష్కరణకు సంబంధించిన విషయాలలో వెంటనే స్పందించి కేసులు నమోదు చేయాలన్నారు. లింగ నిర్ధారణ అనేది చట్టరీత్యా నేరమని తెలిపారు. జిల్లాలోని ఆసుపత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు జరపకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన చట్టాలు, చట్టాలను ఉల్లంఘిస్తే విధించే శిక్షల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి రాథోడ్ సుదర్శన్, భూగర్భ జల శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస బాబు, రెవెన్యూ, పోలీస్, వైద్య, మున్సిపల్, భూగర్భజల, నీటిపారుదల, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మౌని అమావాస్య సందర్భంగా అన్నదానం



**మద్దూరు (జనవరి 29) :** మద్దూరు మండలం దోరేపల్లి శ్రీ గండి హనుమాన్ దేవాలయం దగ్గర మౌని అమావాస్య సందర్భంగా శ్రీమతి మంజుల శివయ్య గౌడ్ అన్నప్రసాద వితరణ చేశారు. అలాగే అరవింద చారిచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విఠలయ్య గౌడ్, కృష్ణయ్య, కనకప్ప, నరేష్ గౌడ్, మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే క్రీడలలో రాణించాలి

**- ఏడూళ్ళబయ్యారం సిఐ వి వెంకటేశ్వరరావు**




**పినపాక :**మండలంలోని రాధిక కాన్సెప్ట్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ క్రీడలను ఏడూళ్ళబయ్యారం సీఐ వి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడలపై మక్కువ చూపించి రాణించాలని విద్యార్థులకు సూచించారు. క్రీడలు ఆడటం వల్ల శారీరికంగా, మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు. అంతేకాకుండా విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని, ప్రతిరోజు క్రీడలు ఆడటం వల్ల దృఢంగా తయారవుతారని తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు, సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను, గురువులను గౌరవించి వారు చెప్పిన విధంగా నడుచుకోవాలని అలాంటి వారే భవిష్యత్తులో మంచి స్థానంలో నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సిహెచ్ జయ సింహారెడ్డి, సంపత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నిరోషా, పాంశాల ప్రిన్సిపల్ సాజీమన్ వర్మ, ఇన్చార్జి టీచర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి కేరాఫ్ “నవ లిమిటెడ్”

**సామాజిక సేవలతోనే గుర్తింపు**
**ప్రధానంగా విద్య ఆరోగ్యంపై ఫోకస్ పెట్టడం శుభ సూచకం**
**తాసిల్దారు ఎండి.ముజాహిద్**
**జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు సదుపాయాల కల్పన**
**ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**ప్రభుత్వ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న నవ లిమిటెడ్ సేవలు మరువలేనివని తాసిల్దార్ ఎండి.ముజాహిద్ అన్నారు.పాల్వంచ నవ లిమిటెడ్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం బూర్గంపాడు మండల పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్మించిన వాష్ రూమ్స్ ప్రహరీ గోడను తాసిల్దార్ ఎండి.ముజాహిద్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంచి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడం హర్షణీయమన్నారు. అంతేకాకుండా ఆరోగ్య సేవలకు సైతం చేయూత నివ్వడం వంటి సేవలు చేయడం మరువలేని విషయమని పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి నవ లిమిటెడ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.పద్మ మాట్లాడుతూ తరగతి గదులకు ఫ్యాన్ లు ట్యూబ్ లైట్స్ ఏర్పాటు అలాగే ప్రహరీగోడా వాష్ రూమ్స్ వంటి మౌలిక సదుపాయములు కల్పించడంలో నవ లిమిటెడ్ ఎంతో కృషి చేసిందని తెలిపారు.జనరల్ మేనేజర్ సి ఎస్ ఆర్ ఎం జి ఎం ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం విద్య జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు. గత నాలుగు దశాబ్దాలుగా పలు ప్రభుత్వ పాఠశాలలో చేస్తున్న విద్యా కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థితిని అధిరోహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏజి.శంకర్, లైసెన్ ఆఫీసర్ ఖాదరేంద్రబాబు, పాఠశాల అధ్యపాక సిబ్బంది, విద్యార్థులు,సియస్ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు సహకారం మరువలేనిది

**జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** దేవుడు మనకిచ్చిన దాన్ని సాటి మానవు లకు సహాయం చేయడం వల్ల కలిగే మాన సిక ఆనందం అనంతమైనదని జమా తే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. మున్సిపల్ పరిధి లోని బూడిదగడ్డలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారికి నెల రోజులకు సరిపడా బిస్కెట్లు పండ్లు అల్పాహారంగా గౌరి శంకర్ వారి కుటుంబ సభ్యులు సహకారంతో బుధవారం అందచేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో మంచి చెడుల విచక్షణ చూపే విద్యా దానం మిన్న అని పేర్కొన్నారు. సమాజంలోని పెద్దలు పేద విద్యార్థుల చదువుకు సహకరించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధురవాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందచేసి వారి చదువుకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు భరత్ సందీప్ కాంతి రేఖ ఉపాద్యాయులు దస్తగిరి బాలు తదితరులు పాల్గొన్నారు.

# మెరుపు సమ్మెకు సిద్ధమైన 1962 సిబ్బంది

**-నిలిచిపోనున్న 1962 పశు సంచార వాహన సేవలు**
**-కొన్ని నెలలుగా వేతనాలు అందక 1962 సిబ్బంది వెతలు**




**29/1/2025/ నారాయణపేట జిల్లా :**-దిన దిన గండంగా కుటుంబ పోషణ -1962 సిబ్బంది పై కరుణ చూపని ప్రజా ప్రభుత్వం నారాయణపేట జిల్లా: (మక్తల్ మరియు నారాయణ్ పేట ) వారు మూగజీవాల సేవలో ముందుంటారు కానీ వారు అందిస్తున్న సేవలపై ప్రభుత్వం మాత్రం శీతకన్ను చూపిస్తుందని 1962 సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో మూగజీవాల ప్రాణాలు నిలుపుతున్న సిబ్బందికి మాత్రం చాలి చాలని జీతాలతో అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియక అర్ధాకలి తో అలమటిస్తున్నారు. ప్రభుత్వం సిబ్బంది జీతాల నిధులను విడుదల చేయక పోవడంతో కుటుంబ పోషణ రోజు రోజుకు భారంగా మారుతుందని సిబ్బంది వాపోతున్నారు. ప్రజా ప్రభుత్వం లోనైనా తమ బతుకులు మారుతాయని ఆశలు పెట్టుకున్న సిబ్బందికి నిరాశే మిగిలింది. ఇక చేసేది ఏమీ లేక సిబ్బంది సమ్మె సైరన్ మోగిం చారు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందిస్తున్న సుమారు 100 వాహనాలసేవలు నిలిచి పోను న్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజక వర్గానికీ ఒక వాహనం చొప్పున 100 వాహనాలు సేవలు అంది స్తున్నాయి. 1962 పశు సంచార వాహన సేవల్లో పశు వైద్యులు పారామెడిక్, సహాయకులు, డ్రైవర్ లు సేవలు అందిస్తుండగా సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు లేక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతు న్నారు. క్షేత్రస్థాయిలో మూగ జీవాలకు సేవలు అందిస్తున్న ప్రజల నుండి అభినందనలు తప్ప ప్రభుత్వం నుండి నిధులు అందక సిబ్బంది వేతనాలు మాత్రం అండడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిం చి 1962 మూగజీవాల సేవల ను పటిష్టంగా అమలుపరిచి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి సిబ్బం దిని ఆదుకోవాలని కోరారు. గతంలోమెరుపు సమ్మె కు పిలు పునివ్వడం తో ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ప్రజా ప్రభుత్వం మీద నమ్మకంతో సిబ్బంది కుటుంబ పోషణ భారం అవుతున్న సేవలు మాత్రం నిబద్ధతతో చేస్తున్నామని ప్రభుత్వం స్పందించి తక్షణమే నిధులను విడుదల చేయాలని లేదంటే ఫిబ్ర వరి 01 నుండి సమ్మెకు దిగుతామని ఉద్యోగులు హెచ్చరించారు.

# ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు**





**తేదీ, జనవరి 29, 2025 నిర్మల్:** పట్టణ కేంద్రంలో బుధవారం రోజున. రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా, స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియం నుంచి శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ మిని స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ అభిలాష్ అభినవ్ పాల్గొన్నారు. రవాణా శాఖ అధికారులు కలెక్టర్ కు పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించే విధంగా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్మల్ ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాల నియంత్రణ చర్యలను చేపట్టడం ద్వారా 23 ప్రమాద రహిత ప్రదేశాలుగా మార్చినట్లు తెలిపారు. హెల్మెట్ లేని డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేని ప్రయాణం, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. పోలీసు శాఖ సహకారంతో ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. భద్రత నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వాహనదారుడుకి కచ్చితంగా వాహన బీమా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగితే, బాధిత కుటుంబాలకు బీమాతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించి, వాహనదారులందరికీ బీమా, లైసెన్స్ కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో ‘గిఫ్ట్ ఎ హెల్మెట్’ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు వేడుకలు, పండుగలలో బహుమతులు, మిఠాయిలకు బదులుగా సోదరులకు హెల్మెట్ లను బహుమతిగా ఇవ్వాలి అన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి కలెక్టర్, ఇతర అధికారులు కలిసి హెల్మెట్ లను అందజేశారు. జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే రోడ్డు భద్రత పై అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్పి జానకి షర్మిళ, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్రారెడ్డి లు, ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలి, ఆటో యునియన్ అధ్యక్షులు మల్లేష్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు,డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్లు, ఎన్సీసీ విద్యార్థులు, డ్రైవర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**:-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా గుండెపూడి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సూరబోయిన.ఉప్పలయ్య పెద్దపులి శ్రీను గడ్డం వెంకట్ రెడ్డి రేఖ శ్రీనివాస్ గడ్డం దామోదర్ రెడ్డి వడ్లకొండ.బాబు కృషి తో మనగ్రామానికి సీసీ రోడ్స్ సాంక్షన్ అవ్వడం జరిగింది కావున సీసీరోడ్డుల నిర్మాణం ఈరోజు మొదలు పెట్టడం జరిగింది.ఇందులో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరబోయిన ఉప్పలయ్య. పెద్దపులి శ్రీను గడ్డం వెంకట్ రెడ్డి దామోదర్ రెడ్డి రేఖ శ్రీనివాస్ వడ్లకొండ బాబు పులుసు మల్లేష్ ఓరా బాబు మరి యు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేఖ ప్రవీణ్ కుమార్.రేఖ నరేష్. బోడపట్ల ఏక స్వా మి. బింగి అశోక్.బైరోజు నాగేంద్ర చారి. బైరోజ్ మదుచారి పార్టీ కార్యకర్తలు అలాగే సిపిఐ (యం )మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ కందాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక కుమ్మర సంఘం మరిపెడ మండల కమిటీ



**మండల అధ్యక్షులు అలువాలఉపేందర్**

**మరిపెడ :**మహబూ బాబాద్ జిల్లా గిరిపురం గుండెపుడి బావోజి గూడెం వెంకంపాడు గ్రామాలను కలిపిఉమ్మడి గ్రామకు మ్మరసంగ కమిటీని మరిపెడ మండల కమిటీ మరియు జిల్లా ఉపాధ్యక్షులు అలువాల వెంకన్న ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అలువాలఉపేందర్ ప్రజాపతిమాట్లాడుతూ మన కుల బాంధవులు వన జీవి రామయ్య దంపతులను ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి సన్మానించడం మన రాష్ట్ర కుమ్మరి కులానికి గర్వకారణం అని తెలిపారు గ్రామ గ్రామాన ఈ నూతన కమిటీలతో మనంఐక్యంగా ముందుకు సాగుతూ మన కుమ్మర కులస్తుల సమస్యలను సాధించడానికి ఉపయోగపడతాయని తెలిపారు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో మన కులస్తులకు ఉన్న సమస్యలను సాధించడానికి అహర్నిశలు సంఘం కోసం కష్టపడతానని హామీ ఇచ్చారు ఈ నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా కొల్లూరి వెంకటేశ్వర్లు గౌరవ సలహాదారులుగా కోడి మాల మల్లయ్య ఉమ్మడి గ్రామ అధ్యక్షునిగా అలువాల అశోక్ ప్రధాన కార్యదర్శిగా ఏనుగుతల వెంకటరమణ సహాయ కార్యదర్శిగా గణ పారపు విజయ్ కుమార్ కోశాధికారి కుడిమాల శీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యక్రమంలో మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి దూకుంట్ల వెంకన్న కోశాధికారి పాల బిందెల సోమయ్య సలహాదారులు రాచకొండ రామచంద్రయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురు పాక విష్ణువర్ధన్ అసోసియేట్ అధ్యక్షులు బొమ్మనపల్లి రమేష్ మరియు చిల్లంచర్ల గ్రామ కమిటీ అధ్యక్షులు అలువాల మల్లయ్య వివిధ గ్రామాల కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు

## జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం



**మంచిర్యాల బ్యూరో:**-తెలుగు సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ (రి.నెం. 34/23) ఆధ్వర్యంలో గురు రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మాచవరం గౌరీశంకర్, సభ్యులు బట్టు శ్రీనివాస్ రావు లు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషిచేసిన వారికి జాతీయ నవ స్ఫూర్తి, నవ కీర్తి, మహానంది, స్వర్ణనంది, స్వర్ణ కంకణం, ఐరావతం, కామదేనువు, మయూరి, లైఫ్ టైం అచీవ్మెంట్, లెజెండరీ పురస్కారాలతో సత్కరించి, వారి సేవలను అభినందిస్తూ, వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అర్చకులు, జర్నలిస్టులు సామాజిక సేవకులు, ఆధ్యాత్మికం, రంజు వావిద్యం, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్ర జాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థల కళాకారులు, జ్యోతిష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, వాస్తు, యోగ, డోలక్ హార్మోనియం, భజన కళా సామాజిక సేవ, క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా పౌర ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ తో సత్కరించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 25, 2025 వరకు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. హైదరాబాద్ చిక్కడపల్లి లోని శ్రీ త్యాగరాయ గాన సభ మెన్ హాల్ లో మే 4, 2025న నిర్వహించు కార్యక్రమంలో వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9985275385, 7382592852 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## డయల్ యువర్ డిఎం విజయవంతం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం ఇల్లందు పట్టణాలకు చెందిన ఆర్టీసీ ప్రయాణికుల సలహాలు సూచనలను తెలుసుకు నేందుకు బుధవారం కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన డయల్ యువర్ డిఎం కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా డయల్ యువర్ డిఎం ఫోన్ ఇన్ ప్రోగ్రామ్ కు ప్రయాణికులు తమ సమస్యలు సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది. ఇల్లందు నుండి మాణిక్యారంకు బస్సు కావాలని ఇల్లందు నుండి గుండాల నుండి శెట్టుపల్లికి బస్సును నడిపించాలని కోరడం జరిగిందన్నారు. ఖమ్మం నుండి వయా ఇల్లందు కొత్తగూడెం మీదుగా మణుగూరుకు బస్సు కావాలని భద్రాచలం మణుగూరు నుండి వచ్చే కొత్తగూడెం కలెక్టర్ ఆఫీస్ దగ్గర బస్సులు ఆపాలని కొత్తగూడెం నుండి సాయంత్రం 5.30 నిమిషాల తర్వాత బస్సు ఖమ్మంకు పల్లెవెలుగు కావాలని ఇల్లందు నుండి ఖమ్మంకు ఎక్స్ప్రెస్ సర్వీస్ శాంతినగర్ దగ్గర రిక్వెస్ట్ గా ఆపాలని కోరినట్లుగా వివరించారు. తదితర సమస్యలను తమ దృష్టికి తీసుకురాగా వినతులను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని విద్యార్థులు చేసిన వారికి తెలియజేయడం జరిగిందని డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ వివరించారు.

## ఎన్టీపీసీ స్టేజ్ -2 ప్లాంట్‌లో స్థానికులకే ఉద్యోగావకాశాలు కల్పించాలి : కోరుకంటి చందర్



**పెద్దపల్లి :** ఎన్టీపీసీ స్టేజ్ -2 ప్లాంట్ విస్తరణలో ప్రభావిత ప్రాంతాల ప్రజల సమస్యలు పరిష్కరించి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ సమర్పించారు. కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పి ంచిన అనంతరం కోరుకంటి చందర్ మీడియాతో మాట్లాడారు. ఎన్టీపీసీ గతంలో 10 వేల ఎకరాలు సేకరించింది.. మళ్ళీ 600 ఎకరాలు భూసేకరణ చేస్తున్నది. గత ప్రజాభిప్రాయ సేకరణకు ఇప్పుడు తేడా ఉంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పోలీస్ పహారా నడుమ నడుస్తుంది.
ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజల నుండి అభిప్రాయాలు తీసుకోవాలి. ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలి అని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది. బద్రిపల్లి, మల్యాలపల్లి, యాష్ ప్లాంట్‌తో ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు. అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. పోలీస్ కమిషనరేట్ పక్కన ఖాళీ స్థ లాన్ని తరలించాలి అని కోరుకంటి చందర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావణ్, వడ్లకొండ మహేందర్ పాల్గొన్నారు.

## తల్లి ప్రియుడ్ని.. దారుణంగా చంపిన ఆమె కుమారులు



**అహ్మదాబాద్:** తల్లి ప్రియుడ్ని ఆమె ఇద్దరు కుమారులు దారుణంగా హత్య చేశారు. తల్లితో అతడి సంబంధంపై ఆగ్రహించిన అన్నాదమ్ములు ఆ వ్యక్తిని కత్తితో పొడిచి పేగులు బయటకు లాగి చంపారు. ఇది చూసి అక్కడున్న వారు షాక్ అయ్యారు. గుజరాత్‌లోని గాంధీనగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఒక మహిళ భర్త 15 ఏళ్ల కిందట మరణించాడు. వితంతురాలైన తల్లితో 45 ఏళ్ల రతాన్జీ ఠాకూర్ సంబంధంపై ఆమె ఇద్దరు కుమారులైన 27 ఏళ్ల సంజయ్, 23 ఏళ్ల జయేష్ ఠాకూర్ కలతచెందారు. తమ తల్లికి దూరంగా ఉండాలని పలుమార్లు అతడ్ని హెచ్చరించారు. కాగా, తల్లితో రతాన్జీ ఠాకూర్ సంబంధం కొనసాగించడంపై ఆ అన్నాదమ్ములు ఆగ్రహంతో రగిలిపోయారు. చనిపోయిన తమ తండ్రికి అగౌరవం, కుటుంబానికి అవమానం కలిగించిన ఆ వ్యక్తి పట్ల వారు కక్షగట్టారు. ఈ నేపథ్యంలో జనవరి 26న గ్రామంలో ఇల్లు నిర్మిస్తున్న రతాన్జీ ఠాకూర్ వద్దకు సంజయ్, జయేష్ వెళ్లారు. వెంట తెచ్చిన కత్తి, రాడ్‌తో అతడిపై దాడి చేశారు. రతాన్జీ ఠాకూర్‌ను కత్తితో పొడిచి పొట్టలోని పేగులను బయటకు లాగి హత్య చేశారు. ఇది చూసి అక్కడున్న వారు షాక్ అయ్యారు. మరోవైపు అడ్డుకునేందుకు ప్రయత్నించిన హతుడి అనుచరుడిపై కూడా వారు దాడి చేశారు. కత్తిని చూపించి అక్కడున్న కార్మికులను భయపెట్టారు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రతాన్జీ హత్యపై కేసు నమోదు చేశారు. నిందితుల మొబైల్ ఫోన్లను ట్రాక్ చేశారు. పరారీలో ఉన్న అన్నాదమ్ములైన సంజయ్, జయేష్ ఆచూకీని గుర్తించి వారిని అరెస్ట్ చేశారు. ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## వరుసగా రెండోరోజు లాభాల్లో ముగిసిన మార్కెట్లు.. 76వేల ఎగువన ముగిసిన సెన్సెక్స్..!



**ముంబై:** భారత స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో సెషనల్‌లో లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 76వేలు, నిఫ్టీ 23వేల పాయింట్ల ఎగువ ముగిసింది. గ్లోబల్ మార్కెట్లలో మిశ్రమ ఫలితాల మధ్య లాభాల్లో మొదలైన మార్కెట్లు చివరి వర కు అదే జోరును కొనసాగించాయి. టీసీఎస్, ఇన్ఫోసిస్, జొమోటో షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఫిబ్రవరి 1న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సారి బడ్జెట్‌లో పన్ను మినహాయింపులు ప్రకటించనున్నారని భావిస్తున్నారు. అలాగే, ఆర్‌బీఐ సైతం వడ్డీ రేట్లను తగ్గించనున్నదనే అంచనాల నేపథ్యంలో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే 76,138.24 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 75,975.80 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. గరిష్ఠంగా 76,599.73 పాయింట్లను తాకింది. చివరకు 631.5 పాయింట్ల లాభంతో 76,532.96 వద్ద ముగిసింది. నిఫ్టీ 205.85 పాయింట్లు పెరిగి 23,163.10 వద్ద స్థిరపడింది. దాదాపు 2,874 షేర్లు పురోగమించగా.. మరో 937 షేర్లు పతనమయ్యాయి. మీడియా, క్యాపిటల్ గూడ్స్, ఐటీ, మెటల్, రియల్టీ రెండు నుంచి మూడుశాతం.. ఆటో, బ్యాంక్, ఫార్మా, ఆయిల్, గ్యాస్ 0.5 నుంచి 1.5 శాతం మధ్య లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ సూచీ 0.5 శాతం పతనమైంది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.5 శాతం, స్మాల్ క్యాప్ సూచీలు 3.2 శాతం పెరిగాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, విప్రో, టాటా మోటార్స్, ఎస్‌బీఐ లైఫ్ అత్యధికంగా లాభపడగా.. ఏషియన్ పెయింట్స్, మారుతీ సుజుకీ, బీపీసీఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్, ఐటీసీ నష్టపోయాయి.

## దొంగతనాలు, గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముఠా అరెస్ట్



**సిటీబ్యూరో, జనవరి 29 :** దొంగతనాలు, డ్రగ్ స్మగ్లింకు పాల్పడుతున్న ముఠాను కీసర, మల్కాజిగిరి సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేసి రూ.9.56 లక్షల విలువైన సొత్తును రికవరీ చేశారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డీజే ఆపరేటర్‌గా పనిచేస్తున్న రాంపల్లి గ్రామానికి చెందిన చెరుకుపల్లి శ్రీకాంత్, సురారానికి చెందిన ఆటో డ్రైవర్ బేగరి వేణుకుమార్, మొబైల్ దుకాణం నిర్వహించే ఘట్‌కేసర్‌కు చెందిన చంద్రగిరి సంపత్, ర్యాపిడో రైడర్‌గా పనిచేస్తున్న బాలానగర్‌కు చెందిన పాడ్యి భరత్, సెంట్రింగ్ వర్క్ నిర్వహించే అబ్దుల్ రహీమ్, వ్యాపారం నిర్వహించే అడ్డాల కల్యాణ్‌కుమార్ ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఈ ముఠా దొంగతనాలు చేయడంతో పాటు గంజాయి కూడా స్మగ్లింగ్ చేస్తుంది. ఇదిలాఉండగా మల్కాజిగిరి సీసీఎస్ పోలీసులు కీసర పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు జరుపుతుండగా ఈ ముఠా బుధవారం పట్టుబడింది. నిందితులను అరెస్ట్ చేసి విచారించడంతో దొంగతనం కేసులు వెలుగులోకి వచ్చాయి. వీరి వద్ద నుంచి 100 గ్రాముల బంగారం, 264 గ్రాముల వెండి ఆభరణాలతో పాటు రూ.లక్ష నగదు లభించింది, నిందితుల ఇంట్లో 1.25 కిలో గంజాయి కూడా లభ్యమైందని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం: ఎమ్మెల్యే తలసాని



**కాచిగూడ, జనవరి 29 :** భూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. బుధ వారం బీఆర్ఎస్ కార్యకర్తల మాట్లాడారు.

# లోకేష్ స్థానం ఎవరికి? బ్రాహ్మణి ఎంట్రీ ఫిక్స్ ..!



**విశాఖ జిల్లా :** రాజకీయాల్లో ఎప్పుడు ఏదైనా జరగొచ్చు. నిన్న మొన్నటి వరకు ఇంటికే పరిమితం అయిన.. వ్యక్తులు కూడా మంత్రులుగా రాణిస్తున్న కాలం ఇది. రాజకీయాల్లో ఎప్పుడు ఏదైనా జరగొచ్చు. నిన్న మొన్నటి వరకు ఇంటికే పరిమితం అయిన.. వ్యక్తులు కూడా మంత్రులు గా రాణిస్తున్న కాలం ఇది. సో.. రాజకీయాల్లో ఇప్పుడున్నవారే పరిమితం అనుకునే రోజులు ఎప్పుడో పోయాయి. తాజాగా టీడీపీలో మార్పులు జరిగే సూచనలు స్పష్టం గా కనిపిస్తున్నాయి. మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటన దరిమిలా.. మార్పుల దిశగా టీడీపీ లో అడుగులు పడితే.. తొలి మార్పు ఆయన నుంచే ప్రారంభం అవుతుందని కూడా పరిశీలకులు చెబుతున్నారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న నారా లోకేష్.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కూడా బాధ్యతలు నిర్వహి స్తున్నారు. ఇది పార్టీ పరంగా చూసుకుంటే.. నెంబర్ 2 పొజిషన్. పార్టీ అధ్యక్షుడిగాఉన్న నారా చంద్రబాబు నాయుడు తర్వాత.. అంతే స్థాయిలో పార్టీపై నిర్ణయాలు తీసుకోవడం, నాయకులను ముందుండి నడి పించడంలోనూ.. వ్యూహాలు వేయడం, వాటి ని అమలు చేయడంలోనూ జాతీయ ప్రదాన కార్యదర్శి కీలక బాధ్యతలు. ఈ క్రమంలోనే 2014లో తొలిసారి జాతీయ ప్రదాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ తనదైన పంథాలో ముందుకు సాగుతున్నారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడ లో నూ.. పార్టీ తరఫున పోరాటాలు చేయడంలో నూ ఆయన తన ను తాను నిరూపించుకున్నారు. తాజా గా విశాఖలో చేసిన ప్రకటన దరిమిలా.. ఆయన తన పదవికి రాజీనామా చేసే అవకాశం ఉందని పరిశీలకులు, పార్టీసీనియర్లు కూడా అంచనా వేస్తున్నారు. ఇప్పటికి.. 10 సంవత్సరాలకు పైగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నేపథ్యంలో ఆయన స్థానానికి రాజీనామా చేస్తే.. కీలకమైన ఈ పదవిని ఎవరికి అప్పగిస్తారన్న చర్చ ఉంది. అయితే.. పార్టీలో అత్యంత కీలకమైన ఈ పదవిని వేరే వారికి అప్పగించే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణిని పార్టీలోకి తీసుకుని.. జాతీయ ప్రధాన కార్యదర్శి పదవిని ఆమెకు ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నది పార్టీ వర్గాల్లో అప్పుడే చర్చ ప్రారంభమైంది. ఈ మె రాకతో.. మహిళలకు ప్రాధాన్యం ఇచ్చినట్టు ఉండడం తో పాటు.. విద్యావంతులను కూడా పార్టీవైపు ఆకర్షించే అవకాశం ఉంటుందన్న లెక్కలు వేసుకుంటున్నారు. గత ఏడాది ఎన్నికలకు ముందు ఆమె పార్టీకి చేసిన సేవలను గమనిస్తే.. జాతీయ ప్రదాన కార్యదర్శి పోస్టుకు అన్ని విధాలా ఆమె అర్హురాలేనన్న వాదన కూడా బలంగా వినిపిస్తుండడం గమనార్హం. సో.. ఆమెకు అవకాశం దక్కవచ్చని మెజారిటీ నాయకులు అభిప్రాయ పడుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# తప్పటడుగులు వేస్తే ఆమెకు 30.. అతడికి22 కట్ చేస్తే విషాదం



**విశాఖ జిల్లా :** విశాఖ జిల్లా పద్మనాభం మండలం పరిధిలోని ఒక గ్రామంలో చోటు చేసుకున్న విషాద ఘటనలు ఎన్నో కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఒక్క తప్పటడుగు ఎందరినో ప్రభావితం చేస్తుంది. అంతులేని విషాదానికి గురి చేస్తుంది. తప్పు వారు చేసి.. శిక్ష మాత్రం కుటుంబాలకు వేసే ఈ తీరు.. ఇటీవల కాలంలో ఎక్కువ అవుతోంది. ఇప్పుడు చెప్పే ఉదంతం గురించి చదివిన తర్వాత.. చేతులారా నాశనం చేసుకోవటం అంటే.. ఏమిటో అర్థమవుతుంది. అనైతిక బంధాలతో అనూహ్య సమస్యలు మాత్రమే కాదు.. కోలుకోలేని విషాదాలకు కారణమవుతుంటాయి. అందుకే.. అలాంటి వాటికి దూరంగా ఉండాల్సిన అవసరం అందరి మీదా ఉంది. ఇలాంటి ఉదంతాల్ని పాఠాలుగా మార్చుకొని.. ఇలాంటి తప్పులకు ఫలితం ఏమిటన్న దానిపై అవగాహన పెంచుకోవటం చాలా అవసరం.
విశాఖ జిల్లా పద్మనాభం మండలం పరిధిలోని ఒక గ్రామంలో చోటు చేసుకున్న విషాద ఘటనలు ఎన్నో కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆమెకు 30 ఏళ్లు. పెళ్లైంది. ఇద్దరు పిల్లలు. అన్యోన్య దాంపత్యం. చక్కగా సాగిపోతున్న ఆమె జీవితం.. ఆమె వేసిన ఒక్క తప్పటడుగు ఆమె ప్రాణాలు పోయేలా చేయటమే కాదు.. ఆ కుటుంబానికి అంతులేని శోకాన్ని..ఎప్పటికి వదలని మానసిక వేదన బారిన పడేసింది. 22 ఏళ్ల యువకుడితో ఆమె సాగించిన అనైతిక బంధం బయటకు పొక్కటంతో.. ఆత్మహత్య చేసుకుంది. ఆ కుర్రాడు సూసైడ్ చేసుకొని చనిపోయాడు వీరిద్దరి తప్పుడు పనులతో ఈ రెండు కుటుంబాలు ఇప్పుడు రోడ్డున పడిన పరిస్థితి.
పద్మనాభం మండలం క్రిష్ణాపురానికి చెందిన 30 ఏళ్ల లక్ష్మీ.. అదే ఊరికి చెందిన 22 ఏళ్ల ఆదిత్య వేర్వేరు చోట్ల ఆత్మహత్యలు చేసుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేయగా. షాకింగ్ వాస్తవాలు వెలుగు చూశాయి. వీరిద్దరి పరిచయం ఆ తర్వాత వేరే మార్గంలోకి వెళ్లటం..వీరిద్దరి సంబంధం బయటకు రావటం.. కలిసి ఉండటం సాధ్యం కాదన్న విషయంపై క్లారిటీ వచ్చినంతనే.. వీడియో కాల్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్న లక్ష్మీని చూసి.. ఆ వెంటనే ఆదిత్య కూడా సూసైడ్ చేసుకున్నాడు. ఇద్దరి మధ్య ఆర్థిక లావాదేవీలు కూడా జరిగినట్లుగా తెలుస్తోంది. వీరిద్దరి ఆత్మహత్యల కారణంగా.. లక్ష్మి ఇద్దరు పిల్లలు తల్లి లేని అనాథలయ్యారు. మరోవైపు ఆదిత్య ఆత్మహత్య తో చేతికి వచ్చిన కొడుకు తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయిన వైనం ఆ పెద్ద వయసులో ఉన్న తల్లిదండ్రులకు తీర్చలేని వేదనను మిగిల్చింది. వీరిద్దరి మధ్య జరిగిన రికార్డింగులు.. చాటింగ్ లు వీరిద్దరి మధ్య ఉన్న బంధాన్ని తెలియజేస్తుందని చెబుతున్నారు.

# హైదరాబాద్ ఇంకా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్న చంద్రబాబు

### : శ్రీధర్ బాబు ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** తెలంగాణ ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును పొగడ్తలతో ముంచెత్తారు. ఇటీవల ప్రపంచ ఆర్థిక సదస్సు కోసం దావోస్ వెళ్లిన చంద్రబాబును శ్రీధర్ బాబు కలిశారు. ఆ సమయంలో మైనస్ డిగ్రీల చలి ఉండగా, 74 ఏళ్ల వయసు ఉన్న చంద్రబాబు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడంపై శ్రీధర్ బాబు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పక్కరాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పటికీ ఆయన ఇప్పటికీ హైదరాబాద్ అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారట. దీంతో శ్రీధర్ బాబు వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. తెలంగాణ సచివాలయంలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశంసల్లో ముంచెత్తారు. చంద్రబాబుది విశాల దృక్పథమని, పెట్టుబడుల విషయంలో ఒక వ్యూహం ప్రకారం నడుచుకున్నారని చెప్పారు. హైదరాబాద్ ఇంకా అభివృద్ధి చెందాలనుకుంటున్న చంద్రబాబు.. ఏపీ రాజధాని అమరావతి కోసం ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. ఆయన పెద్ద ప్లాన్ తో దావోస్ వచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అపార వనరులు ఉన్నాయి. సుదీర్ఘ సముద్ర తీరం ప్రాంతం ఉండటం వల్ల దానికి అనువైన పరిశ్రమలు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎంవోయూలు సిద్ధం చేశారు. అయితే వీటిపై ప్రకటనలు ఎందుకు చేయలేదని ఐటీ మంత్రి లోకేశును ప్రశ్నిస్తే అన్నీ తమ రాష్ట్రంలోనే వెల్లడిస్తామని చెప్పారు. దీనిబట్టి వారు పెద్ద ప్రణాళిక, వ్యూహంతోనే దావోస్ వచ్చినట్లు అర్థమైందని శ్రీధర్ బాబు వివరించారు. ఇక హైదరాబాద్ ను డిస్టర్బ్ చేయాలన్న ఆలోచన చంద్రబాబుకు ఏ మాత్రం లేదు. ఇంకా మన రాజధాని అభివృద్ధి చెందాలనే ఆయన కోరుకుం టున్నారు. దావోసులో మైనస్ 8 నుంచి 11 డిగ్రీల చలి ఉంట ుంది. మేమంతా స్వెట్టర్లు, జాకెట్లు వేసుకుంటే చంద్రబాబు మా త్రం సాధారణ దుస్తులతోనే ఉన్నారు. ఈ వయసులో కూడా ఆ యన చాలా ఫిట్. ఇక ఎవరు అధికారంలో ఉన్నా ప్రభుత్వ విధా నాలు కొనసాగించాలి. మేము కూడా అలా నడుచుకుంటున్నాం. ప్రధాని మోదీ కూడా మాజీ ప్రధాని మన్మోహన్ విధానాలను అనుసరిస్తున్నారు. అలా గత ప్రభుత్వ విధానాలను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వంగా ఏపీలోని వైఎస్ జగన్ ప్రభుత్వం పేరు తెచ్చుకుందని శ్రీధర్ బాబు విమర్శించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ కాంగ్రెస్ మంత్రి శ్రీధర్ బాబు ఎప్పుడూ వైరి పక్షాల్లోనే ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబును తీవ్రంగా విమర్శించేవారు శ్రీధర్ బాబు. కాంగ్రెస్ వాదిగా చంద్రబాబు పార్టీ టీడీపీని వ్యతిరేకించేవారు. అలాంటి నేత ఇప్పుడు ఆకస్మాత్తుగా చంద్రబాబును ప్రశంసించడం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.

# ఉత్కంఠ : పెద్దిరెడ్డిపై ఎలాంటి చర్యలు!



**చిత్తూరు :** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.
మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూ ఆక్రమణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. పుంగనూరు నియోజకవర్గంలోని సుమారు 75 ఎకరాల అటవీ భూములను పెద్దిరెడ్డి ఆక్రమించుకున్నట్లు ప్రభుత్వానికి నివేదిక అందింది. దీంతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి ఆక్రమణలో ఉన్న మొత్తం భూములపైనా సీఎం నివేదిక తెప్పించుకున్నారని చెబుతున్నారు. వీటిపై బుధవారం సమీక్షించనున్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రోజు రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షిస్తున్నారు. ఇందులో ప్రధాన అజెండాగా పెద్దిరెడ్డి భూ ఆక్రమణల ఫైలు చేర్చినట్లు సమాచారం. పెద్దిరెడ్డి నుంచి అటవీ భూములను రక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కూడా నిర్ణయం తీసుకున్నారు. ప్రధానంగా పుంగనూరు మండలం పులిచర్ల మండలంలోని మంగళంపేటలో 75 ఎకరాల అటవీ భూములను పెద్దిరెడ్డి కుటుంబం ఆక్రమించుకున్నట్లు ప్రభుత్వానికి నివేదిక అందింది. ఒక్క మంగళంపేటలోనే కాకుండా పుంగనూరు, తంబళ్లపల్లి, రేణిగుంట మండలాల్లోనూ పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులు, బినామీల పేర్లతో వందల ఎకరాలు ఆక్రమణలో ఉన్నట్లు ప్రభుత్వానికి నివేదిక అందింది. రికార్డుల తారుమారు, బినామీల పేర్లతో పెద్దిరెడ్డి ఆక్రమించుకున్నట్లు బాధితులు గతంలో ఫిర్యాదు చేశారు. మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో రికార్డుల దహనం సందర్భంగా ఈ వ్యవహారంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. సీనియర్ ఐఏఎస్ అధికారి ఆర్పీ సిసోడియాకు విచారణ అధికారిగా నియమించింది. ఇప్పుడు ఆయన పెద్దిరెడ్డిపై వచ్చిన ఫిర్యాదులు, వాస్తవ పరిస్థితులు వివరిస్తూ ప్రభుత్వానికి నోట్ పెట్టినట్లు చెబుతున్నారు. అయితే ప్రధానంగా మంగళంపేట అటవీ భూముల విషయంలో ఆయనపై కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని ప్రభుత్వ వర్గాల సమాచారం. అటవీ భూముల్లో ఏ పని చేయాలన్నా, చివరికి ప్రభుత్వ భవనం కట్టాలన్నా ఎన్నో అనుమతులు తీసుకోవాల్సివుంటుంది. కానీ, ఎకరాల కొద్దీ కబ్జా చేసిన పెద్దిరెడ్డి విలాస వంతమైన భవనాలతోపాటు వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించినట్లు అధికారులు గుర్తించారు.

# యమునా నీళ్ల వివాదం చేతలతో సీఎం సమాధానం తగ్గని కేజ్రీవాల్!

**ఢిల్లీ :** ఈ సమయంలో హర్యానా సీఎం నాయబ్ సింగ్ కేజ్రీవాల్ విమర్శలకు చేతలతో సమాధానం చెప్పారు!యమునా నదిని హర్యానా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విషపూరితం చేస్తోందంటూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఈ వ్యాఖ్యలు ఆప్ - హర్యానాలోని బీజేపీ ప్రభుత్వానికి మధ్య వివాదానికి దారితీసింది. ఈ సమయంలో హర్యానా సీఎం నాయబ్ సింగ్ కేజ్రీవాల్ విమర్శలకు చేతలతో సమాధానం చెప్పారు!అవును... యమునా నదిని హర్యానా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విషపూరితం చేస్తోందంటూ అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు ఢిల్లీ ఎన్నికల వేళ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. దీనిపై ఢిల్లీ, హర్యానాలోని బీజేపీ నేతల నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరకూ తీవ్రంగా స్పందించారు. తాను కూడా యమునా నది నీరే తాగుతానని తెలిపారు.మరోపక్క.. అరవింద్ కేజ్రీవాల్ యమునా నదిని మురుగు కాలువగా మార్చారని ఢిల్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి



ఆధిత్యానాథ్ తీవ్ర విమర్శలు చేశారు. దీనిపై స్పందించిన అఖిలేష్ యాదవ్... ముందు సొంత రాష్ట్రంలోని పరిస్థితులను సరిచూసుకోవాలని స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.ఇందులో భాగంగా... ఇతరులను సవాల్ చేసే ముందు, విమర్శించే ముందు ఉత్తరప్రదేశ్ లో పరిస్థితి ఎలా ఉందో చూసుకోవాలి.. మథుర నుంచి ప్రవహించే యమునా నది నీరు తాగేందుకు సిద్ధమా..? అని సీఎం యోగి పేరు ప్రస్తావించకుండానే అఖిలేష్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇన్ని పరిణామాల మధ్య హర్యానా సీఎం ఆసక్తికర నిర్ణయం తీసుకున్నారు.ఇందులో భాగంగా... తాజాగా హర్యానా రాష్ట్ర ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ యమునా నదిలోకి దిగి నీటిని తాగి కేజ్రీవాల్ కు కౌంటర్ ఇచ్చారు. దీంతో... ఈ యమునా నీటి కలుషితంపై విమర్శలు ఇకపై ఆగిపోయే అవకాశాలున్నాయనే చర్చ మొదలైంది.మరోపక్క.. యమునా నది కలుషితంపై తాను చేసిన వ్యాఖ్యలపై కేజ్రీవాల్ ఫుల్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగా.. ఢిల్లీలో యమునా నీటిలో 7 పార్ట్స్ పర్ మిలియన్ (పీపీఎం) వద్ద ప్రమాదకర స్థాయిలో అమ్మోనియా ఉందని.. 7 పీపీఎం అమ్మోనియా అంటే అది విషంతో సమానమని నొక్కి చెప్పారు.వాస్తవానికి ఢిల్లీకి సరఫరా అవుతున్న నీటిలో అమ్మోనియా స్థాయిలు సుమారు 3 పీపీఎం ఉండగా.. జనవరి 21 తర్వాత అది 7 పీపీఎంకు పెరిగిందని కేజ్రీవాల్ ఆరోపించారు. హర్యానాలోని బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం నదిని కలుషితం చేస్తూ, ఢిల్లీ ప్రజల జీవితాలను ప్రమాదంలో పడేస్తోందని పునరుద్ఘాటించారు.

# ఇంకా 17 మంది మాత్రం అండర్ గ్రౌండ్లో!.. డీజీపీ షాకింగ్ స్టేట్మెంట్




**అమరావతి :** ఏపీ నుంచి మావోయిస్టుల సమస్య శాశ్వతంగా సమసి పోయిందని భావిస్తున్న తరుణంలో డీజీపీ ప్రకటన చర్చనీ యాంశమవుతోంది.ఏపీలో మావోయిస్టుల ఆలజడి మళ్లీ మొదలైంది. తీవ్ర నిర్బంధాన్ని తట్టుకోలేక ఒడిశా, ఛత్తీస్ గఢ్ పారిపోయిన మావోయిస్టులు మళ్లీ ఏపీలో అడుగుపెట్టారంట. ప్రస్తుతం 30 మంది మావోలు ఏపీ వచ్చారని, అందులో 13 మంది ఉద్యమం నుంచి తప్పుకున్నారని, ఇంకా 17 మంది మాత్రం అండర్ గ్రౌండ్లో ఉన్నారని డీజీపీ ద్వార కాతిరుమలరావు వెల్లడించారు. ఏపీ నుంచి మావోయిస్టుల సమస్య శాశ్వతంగా సమసిపోయిందని భావిస్తున్న తరుణంలో డీజీపీ ప్రకటన చర్చనీయాంశమవుతోంది.ఛత్తీస్ గఢ్ నుంచి 30 మంది మావోయిస్టులు ఏపీకి వచ్చారని తమకు సమాచారం అందినట్లు డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. ఈ విషయం బయటకు చెప్పకూడదు అంటూనే డీజీపీ బాంబ్ పేల్చారు. శ్రీకాకుళం పర్యటనలో ఉన్న డీజీపీ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని చెప్పారు. ఇదే క్రమంలో మావోయిస్టులు రాష్ట్రానికి వచ్చినట్లు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిజాన్ని అంతం చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో ఇటీవల కాలంలో ఛత్తీస్ గఢ్ అడవుల్లో దండయాత్ర చేస్తోంది. గత నెల రోజుల్లో 50 మందిని ఎన్ కౌంటర్ చేసింది.ఆపరేషన్ కగార్ పేరుతో ప్రత్యేకంగా కూంబింగ్ చేపడుతున్న భద్రతా బలగాలు మావోయిస్టులను తీవ్రంగా దెబ్బతీశారు. దీంతో గత ఏడాదిన్నరలో సుమారు 700 మంది హతమయ్యారు. భద్రతా బలగాల ఆపరేషన్ తో మావోయిస్టులకు సేఫ్ జోన్ అంటూ లేకపోయింది. ఒకప్పుడు ఏపీలోని నల్లమల, ఏవోబీ కేంద్రంగా మావోయిస్టులు కార్యకలాపాలు కొనసాగేవి. ఈ ప్రాంతంలో ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో ఒడిశా, ఛత్తీస్ గఢ్ సరిహద్దులకు తమ మకాం మార్చారు. విశాఖ ఏజెన్సీలోని మూడు రాష్ట్రాల సరిహద్దులు కలుస్తుంటాయి. దీంతో ఆ ప్రాంతంలో ఎక్కువగా మావోయిస్టులు యాక్షన్ ఉండేది. ఆ ప్రాంతంలోనూ నిర్బంధం ఎక్కువగా ఉండటం వల్ల ఛత్తీస్ గఢ్ అడవుల్లోని దండకారుణ్యాన్ని తమ షెల్టర్ జోన్ గా చేసుకునేవారు.ఇప్పుడు ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోటగా చెప్పిన ప్రాంతాల్లోనూ పోలీసులు పాగా వేయడంతో రహస్య ప్రదేశాల్లో తలదాచుకుంటున్న వారంతా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారు. ఇలా ఏపీలో 30 మంది అడుగుపెట్టారని ప్రభుత్వానికి సమాచారం అందింది. వీరిలో కొందరు ప్రభుత్వానికి లొంగిపోయే ప్రయత్నాలు చేస్తుండగా, మరికొందరు అండర్ గ్రౌండ్ లో ఉన్నారు. వీరి భవిష్యత్ కార్యకలాపాలపై నిఘా విభాగం ఓ కన్నేసి ఉంచేది. ఏదిఏమైనా మావోయిస్టులు మళ్లీ రాష్ట్రంలో అడుగుపెట్టారనే వార్త ఆలజడి రేపుతోంది. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు హై అలర్ట్ అయ్యారు.


# ఏపీ ప్రభుత్వ సంచలనం వాట్సాప్ ద్వారా 161 రకాల సేవలు

**అమరావతి :** ఒక క్లిక్ తో ప్రజలకు కావాల్సిన సర్టిఫికెట్లు క్షణాల్లోనే తీసుకోవచ్చునని ప్రభుత్వం తెలియజేసింది.ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. జనవరి 30 గురువారం నుంచి వాట్సాప్ గవర్నెస్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబరులోనే వాట్సాప్ మేనేజింగ్ సంస్థ మెటాతో ఒప్పందం కుదుర్చుకున్న ప్రభుత్వం సాంకేతిక మార్పులు పూర్తి చేసింది. దీంతో గురువారం నుంచి 8 శాఖల పరిధిలోని 161 రకాల సేవలు వాట్సాప్ లోనే అందుబాటులో ఉంటాయి. ఒక క్లిక్ తో ప్రజలకు కావాల్సిన సర్టిఫికెట్లు క్షణాల్లోనే తీసుకోవచ్చునని ప్రభుత్వం తెలియజేసింది.రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర సందర్భంగా విద్యార్థులు క్యాస్ట్ సర్టిఫికెట్లు, ఆర్టీసీ బస్సు పాసుల కోసం రోజుల తరబడి సమయం వెచ్చించాల్సివస్తుందని, దీనివల్ల సమయాభావంతోపాటు ఎన్నో వ్యయప్రయాసలకు గురవుతున్నామని చెప్పుకున్నారు. ఈ సమస్యను గుర్తుపెట్టుకున్న యువనేత లోకేశ్ అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులతోపాటు సామాన్య ప్రజలకు అవసరమైన సేవలను వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు.అక్టోబరులో మెటాతో ఒప్పందం కుదుర్చుకున్న ప్రభుత్వం వాట్సాప్ గవర్నెస్ ను అందుబాటులోకి తెస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిప్రకారం ఇకపై దేవాదాయ, విద్యుత్, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ, అన్నా క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖల్లో ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది. మొత్తం 161 పౌర సేవలు ఒక క్లిక్ తోనే అందుబాటులోకి రానున్నాయి.గతంలో క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలంటే మూడు ఆఫీసులు, నలుగురు అధికారులను కలవాల్సివచ్చేది. ఇక కరెంటు, నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లుల చెల్లింపులకు ఇబ్బందులు




ఎదురయ్యేవి. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెస్ అందుబాటులోకి రావడంతో ఈ సమస్యలన్నింటికి చెక్ పెట్టేందుకు ఏపీ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది.

# సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు టెస్లా నుంచి వేరే లెవెల్ వీడియో!



**అమెరికా:** ప్రీమియం ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ అయిన టెస్లా.. తాజాగా ఓ వీడియో విడుదల చేసింది. ప్రపంచ వ్యాప్తంగా తనదైన సరికొత్త టెక్నాలజీ ఆలోచనలతో ముందుకు వెళ్తున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తాజాగా మరో సంచలనాన్ని పూర్తిగా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా... మనిషి ప్రమేయం ఏమాత్రం లేకుండా తనకు తానే డ్రైవ్ చేసుకుంటూ ముందుకు వెళ్లే సెల్ఫ్ డ్రైవ్ కార్లకు సంబంధించిన ఓ వీడియోను విడుదల చేశారు! అవును... ప్రీమియం ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ అయిన టెస్లా.. తాజాగా ఓ వీడియో విడుదల చేసింది. ఇందులో భాగంగా... మేనుఫ్యాక్చరింగ్ యూనిట్ నుంచి సెల్ఫ్ డ్రైవింగ్ తో ముందుకు వెళ్లిన కార్లు.. నిర్దేశిత లోడింగ్ డాక్ లేన్ లోకు వెళ్లిపోయాయి. దీనికి సంబంధించిన ఈ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది.ఈ సందర్భంగా ఈ వీడియోను పోస్ట్ చేసిన టెస్లా ఏఐ... పర్యవేక్షణ అవసరం లేని పూర్తి ఎఫ్.ఎస్.డీ. (ఫుల్ సెల్ఫ్ డ్రైవింగ్) ఒక అడుగు దూరంలో ఉన్నట్లు తెలిపింది. ఇదే సమయంలో ఈ పోస్ట్ పై స్పందించిన ఎలాన్ మస్క్... పర్యవేక్షించబడని పూర్తి సెల్ఫ్ డ్రైవింగ్ ప్రారంభమవుతుంది అని వ్యాఖ్యానించారు.దీంతో... ఈ కార్లు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయంటూ నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. మరి కొంతమంది మాత్రం... ఇది వేరే లెవెల్ అంటూ స్పందిస్తున్నారు. ఈ కార్లు యూరోపియన్ కంట్రీస్ కి ఎప్పుడు అందుబాటులోకి ప్రశ్నించారు.

# గుండె పోటుతో కానిస్టేబుల్ మృతి



**బేగంపేట్ జనవరి 29 :** గుండెపోటుతో ఓ కానిస్టేబుల్ హఠాన్మరణం చెందాడు. మార్కెట్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని గుంటూరు జిల్లా బాపట్ల మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన కార్తీక్ (25) కార్తీక్ 2020 బ్యాచ్కు చెందిన వ్యక్తి. ప్రస్తుతం కార్తీక్ మార్కెట్ పోలీ స్స్టేషన్ లోకానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవలే వివాహం కూడా చేసుకున్నాడు. ఈ నెల 18 పోలీస్స్టేషన్లో లీవ్ తీసుకోని స్వగ్రామానికి వెళ్లాడు.బుధవారం ఉదయం ఇంట్లో సాధారణంగా తిరుగుతూ ఒక్కసారిగా గుండె పోటు రావడంతో కుప్పకూలిపోయాడు.
కుటుంబ సభ్యులు అతన్ని హాస్పిటల్కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారని పోలీసులు తెలిపారు. కార్తీక్ మృతితో మార్కెట్ పోలీస్ స్టేషన్లో విశాద ఛాయలు అలుముకున్నాయి.

# పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక సాయం అందించిన ఘనత కేసీఆర్దే

: ఎమ్మెల్యే తలసాని



**బేగంపేట్ జనవరి 29 :** పేదింటి ఆడపడుచుల పెండ్లికి మొట్టమొదటగా ఆర్థిక సహాయం అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మాజీ మంత్రి, సనత్నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్యాదవ్ అన్నారు. బుధవారం వెస్ట్ మారేడ్పల్లిలోని తన కార్యాలయంలో అమీర్పేట్, బేగంపేట్ డివిజన్లకు చెందిన 30 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెండ్లి చేయాలంటే ఆర్థికంగా ఎంతో భారంగా మారిందన్నారు.
దీనిని దృష్టిలో పెట్టుకొని వారికి చేయూత నివ్వాలనే ఆలోచనతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక లక్షా నూట పదహార్లు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమానికి నాడు కేసీఆర్ శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. అర్హులైన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్ ముదిరాజ్, శ్రీనివాస్గౌడ్, నర్సింహా, గోపిలాల్ చౌహాన్, అఖిల్, ఆరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# తోటి సిబ్బంది నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన వెటర్నరీ వైద్యుడు



**ఆదిలాబాద్ :** తోటి సిబ్బంది నుంచి లంచం తీసుకుంటూ వెటర్నరీ వైద్యుడు ఏసీబీకి పట్టుబడిన ఘటన ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో చోటు చేసుకుంది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉట్నూరు మండలం వెటర్నరీ వైద్యుడిగా పనిచేస్తున్న రమేష్ రాథోడ్ తన కార్యాలయంలో పనిచేసే సిబ్బంది పని కోసం లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు.ఉట్నూర్ మండలంలోని షాంపూర్ సబ్ సెంటర్లో వెటర్నరీ అసిస్టెంట్గా పని చేస్తున్న జుగునాక మాధవ్ ఇటీవల వేరే ప్రాంతానికి బదిలీ అయ్యాడు.మాధవ్కు సంబంధించిన రెండు నెలల వేతనం పెండింగ్లో ఉంది. వేతనం మంజూరు విషయమై మాధవ్ తన పై అధికారి రమేష్ రాథోడ్ను సంప్రదించాడు. అందుకు రూ.30 వేలు డిమాండ్ చేయగా రూ.15వేలకు ఒప్పందం కుదిరింది. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు బుధవారం మధ్యాహ్నం షాంపూర్ సబ్ సెంటర్లో రూ.15 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డాడు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం.. 9 మంది భారత పౌరులు దుర్మరణం




**సౌదీ ఆరేబియా:** సౌదీ ఆరేబియా బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 9 మంది భారత పౌరులు దుర్మరణం పాల య్యారు. సౌదీ అరేబియా పశ్చిమ ప్రాంతంలోని జిజాన్ నగరంలో ఈ ప్రమాదం జరిగింది. జెడ్డా లోని భారత రాయబార కార్యాలయం ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది. బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని, స్థానిక అధికారులతో బాధిత కుటుంబాలతో తాము ఘటనపై ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని ఆ ప్రకటనలో పేర్కొన్నది.ప్రమాదంపై బాధిత కుటుంబాలు సమాచారం తెలుసుకోవడం కోసం అక్కడి భారత రాయబార కార్యాలయం హెల్ప్లైన్ నెంబర్లను కూడా ఏర్పాటు చేసింది. సమాచారం కోసం 8002440003 0122614093, 0126614276, 0556122301 నెంబర్లలో సంప్రదించాలని సూచించింది. కాగా ప్రమాదంపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. సౌదీ రోడ్డు ప్రమాదంలో భారత పౌరులు ప్రాణాలు కోల్పోయిన వార్త తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు.జెడ్డాలోని రాయబార కార్యాలయంతో తాను మాట్లాడానని, ప్రమాదం గురించి సమాచారం అడిగి తెలుసుకున్నానని విదేశాంగ మంత్రి జైశంకర్ చెప్పారు. భారత రాయబార కార్యాలయం బాధిత కుటుంబాలతో ఎప్పటికప్పుడు మాట్లాడుతోందని అన్నారు. ఈ విషాద పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన లింగంపేట ఎస్ఐ



**కామారెడ్డి :** ఓ కేసు విషయంలో లంచం తీసుకుంటూ కామారెడ్డి జిల్లా లింగంపేట సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కాడు. వివరాల్లోకి వెళ్తే..ద్విచక్ర వాహనాలను విక్రయించే వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హనుమాన్ జంక్షన్ వద్ద రూ.12,500 లంచం తీసుకుంటుండగా ఏసీబీ బృందానికి రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డాడు.కాగా, గతేడాది డిసెంబర్ మొదటి వారంలో స్టేషన్ బెయిల్ విషయంలో లంచం తీసుకుంటూ అప్పటి ఎస్ఐ అరుణ్ లంచం తీసుకుంటూ దొరకడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను గాడిలో పెట్టేందుకు ప్యాకేజీ : కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ



**అమరావతి :** విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపించేందుకు కేంద్రం మొదటి విడతగా ప్యాకేజీని ప్రకటించిందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈనెల 30న కేంద్ర మంత్రి కుమారస్వామి, తాను మరోసారి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శి ంచను న్నామని స్పష్టం చేశారు.ప్లాంట్‌కు సంబంధించిన ఇతర అంశాలపై అధికారులతో చర్చలు జరుపనున్నట్లు వెల్లడించారు.స్టీల్‌ప్లాంట్‌పై కేంద్రం చిత్తశుద్ధిని అనుమానించాల్సిన అవసరం లేదని అన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు ఉన్న బకాయిలు రూ.35 వేల కోట్లను ఒకేసారి ప్రకటిస్తేనే సమస్యకు ప్రయోజనం అనే ఆలోచన సరైనది కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మొదటి ప్రయత్నంగా రూ. 11,440 కోట్ల ప్యాకేజీ ఇచ్చింది. వీటితో ఆగస్టు నెలలోగా రెండు,మూడు బ్లాస్ట్ ఫర్నేసులు పూర్తిగా పనిచేసి 7.3 మిలియన్ల టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకుంటే నష్టాలు పూడ్చుకోవచ్చనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని అన్నారు.ప్యాకేజీ ఆధారంగా గాడిలో పడిన తరువాత కేంద్రం మరోసారి సాయం చేస్తుందని తెలిపారు. సెయిల్‌లో విలీనం అంశాన్ని ప్రస్తావిస్తూ సెయిల్ పూర్తిగా ప్రభుత్వ సంస్థ కాదని, పబ్లిక్ రంగ సంస్థ అని అన్నారు.


ప్లాంట్‌కు కేంద్రం ప్యాకేజీ అందజేస్తే ఆ తరువాత ప్లాంట్ మేనేజ్‌మెంట్ బాధ్యత తీసుకుని సమర్థవంతంగా నిర్వహించి విలీనం చేసుకుంటామని సెయిల్ చెప్పిందని తెలిపారు. ఆ తరువాత కూడా సెయిల్‌లో విలీనం అంశాన్ని స్టీల్‌ప్లాంట్, కార్మికుల ప్రయోజనాలు కాపాడే విధంగా కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు.

## వైభవంగా సింగరాయ జాతర.. పోటెత్తిన భక్తజనం



**సిద్దిపేట :**సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని కూరెల్ల, తంగళ్లపల్లి, గుండారెడ్డిపల్లి, బస్వాపూర్ గుట్టల్లో బుధవారం జరిగిన ప్రతాప రుద్ర సింగరాయ జాతర వైభవంగా జరిగింది. జాతరకు మూడు దార్ల గుండా జనం పోటెత్తారు. భక్తులు ఉదయం 4గంటల నుంచే వచ్చి తూర్పు నుంచి పడమరకు ప్రవహించే వాగులో స్నానాలు చేసి గుట్టపై వెలిసిన లక్ష్మినర్సింహస్వామిని దర్శించుకొని మొక్కులు సమర్పించుకున్నారు.

## బొల్లారం ఆర్మీ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు





**హైదరాబాద్ :** బొల్లారంలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. గుర్తు తెలియని వ్యక్తి ఐడీ నుంచి ఈమెయిల్ వచ్చిందని బుధవారం ఉదయం స్కూల్ వర్గాలు తెలిపాయి.బాంబు బెదిరింపు ఈమెయిల్‌పై అప్రమత్తమైన స్కూల్ టీచర్లు పిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి.. పిల్లలను ఇంటికి తీసుకెళ్లాలని సూచించారు. ఇక స్కూల్ వద్దకు చేరుకున్న ఆర్మీ అధికారులు, పోలీసులు, బాంబు స్క్వాడ్ కలిసి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాలేదని పోలీసులు, బాంబు స్క్వాడ్ నిర్ధారించారు. దీంతో టీచర్లు, పిల్లలు, వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ బెదిరింపు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాంబు బెదిరింపు మెయిల్ చేసిన వ్యక్తిని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

## ‘ట్రిపుల్ తలాక్’పై కేంద్రం స్పందన కోరిన సుప్రీంకోర్టు.. ! దాఖలైన కేసులు, చార్జిషీట్ల వివరాలు ఇవ్వాలని ఆదేశం..!




**ఢిల్లీ :**ట్రిపుల్ తలాక్ చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం విచారణ జరిపింది. ముస్లిం మహిళల వివాహ హక్కుల పరిరక్షణ చట్టాన్ని ఉల్లంఘించి.. తమ జీవిత భాగస్వామానికి ట్రిపుల్ తలాక్ ఇచ్చిన భర్తలపై దాఖలైన ఎఫ్ఐఆర్‌లు, చారిషీట్ల సంఖ్యపై సమాచారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన 12 పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.ఆయా పిటిషన్లపై లిఖితపూర్వక వాదనలు దాఖలు చేయాలని కేంద్రంతో పాటు ఇతర పక్షాలను కోర్టు కోరింది. ముస్లిం మహిళల వివాహ హక్కుల పరిరక్షణ చట్టంలోని 2019లోని సెక్షన్లు 3, 4 కింద పెండింగ్‌లో ఉన్న మొత్తం ఎఫ్ఐఆర్, చారిషీట్ల సంఖ్యను కేంద్ర ప్రభుత్వం దాఖలు చేస్తుందని.. మిగతా పార్టీలు లిఖితపూర్వక వాదనలు సమర్పించాలని చెప్పింది. మార్చి 17న పిటిషన్లపై తుది విచారించనున్నట్లు బెంచ్ పేర్కొంది. 2019 జూలై 30న దేశంలో ట్రిపుల్ తలాక్‌పై కేంద్రం చట్టం తెచ్చింది. చట్టం ప్రకారం తలాక్ ఇవ్వడం చట్టవిరుద్ధం. ట్రిపుల్ తలాక్ ఇస్తే భర్తకు మూడేళ్ల వరకు శిక్ష విధిస్తారు.2019 తీసుకువచ్చిన చట్టం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ కేరళకు చెందిన జమియాతుల్ ఉలేమా పిటిషన్ దాఖలు చేసింది. ట్రిపుల్ తలాక్ చల్లదని సుప్రీంకోర్టు తీర్పును సవాల్ చేశారు. సుప్రీంకోర్టు 2017 ఆగస్టు 22న ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ విరుద్ధమంటూ చారిత్రాత్మక తీర్పును ఇచ్చిన విషయం తెలిసిందే. వివిధ మతాలకు చెందిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 3-2 తేడాతో తీర్పును ఇచ్చింది. ఆరు నెలల్లోగా ట్రిపుల్ తలాకప్‌పై చట్టం చేయాలని ప్రభుత్వానికి సూచించింది.

## పెళ్లి వేడుకలో గుర్రం డ్యాన్స్.. ఆ తర్వాత ఏం జరిగిందంటే?



**లక్నో:** ఒక పెళ్లి వేడుకలో గుర్రం డ్యాన్స్ చేసింది. అయితే దాని వెనుక ఆడుకుంటున్న చిన్నారిని అది కాళ్లతో తన్నింది. దీంతో ఆ బాలుడు అక్కడికక్కడే మరణించాడు. ఈ నేపథ్యంలో ఆ వివాహ వేడుకలో విషాదం నెలకొన్నది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. జనవరి 27న రాత్రి వేళ హనుమంత్ విహార్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని ఠాకూర్ చౌక్‌లో ఒక వివాహం జరిగింది. బ్యాండ్ మేళం మ్యూజిక్‌కు అనుగుణంగా ఒక గుర్రం డ్యాన్స్ చేసింది.కాగా, అక్కడ ఆడుకుంటున్న బాలుడు డ్యాన్స్ చేస్తున్న గుర్రం వెనుకకు వచ్చాడు. అయితే ఆ గుర్రం వెంటనే వెనుక కాళ్లతో ఆ చిన్నారిని తన్నింది. దీంతో అక్కడున్న గట్టుకు ఆ బాలుడి తల బలంగా తగిలింది. ఈ నేపథ్యంలో తీవ్రంగా గాయపడిన ఆ చిన్నారి అక్కడికక్కడే మరణించాడు. ఇది చూసి బాలుడి కుటుంబంతో పాటు అక్కడున్న వారు షాక్ అయ్యారు. ఈ సంఘటన వల్ల ఆ పెళ్లి వేడుకలో సంతోషం మాయమైంది.మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన మీడియాలో వైరల్ అయ్యింది.

# మౌని అమావాస్య ఎఫెక్ట్.. మహా కుంభమేళాకు ఒకేరోజు 6 కోట్లకుపైగా భక్తులు..!

**ప్రయాగ్‌రాజ్:**ఉత్తరప్రదేశ్ జరుగుతున్న మహా కుంభమేళాభక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మౌని అమా వాస్య ప్రభావంతో భక్తుల సంఖ్య ఇవాళ భారీగా పెరిగింది. బుధవారం ఒక్కరోజే సాయంత్రం నాలుగు గంటల వరకే ప్రయాగ్‌రాజ్ లోని త్రివేణి సంగమంలో అమృతస్నానాలు చేసిన భక్తుల సంఖ్య 6 కోట్లు దాటింది. దాంతో త్రివేణి సంగమంలోని ఘాట్‌లు అన్ని కిటకిటలాడుతున్నాయి. ఇవాళ మొత్తంగా కుంభమేళాకు వచ్చే భక్తుల సంఖ్య 8 కోట్లు దాటవచ్చునని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.అయితే మౌని అమావాస్య సందర్భంగా మహా కుంభమేళాకు భక్తుల తాకిడి భారీగా పెరగడంతో బుధవారం ఉదయం తీర్థరాజ్ సంగం తీరంలో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 14 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వారు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.



ఈ నేపథ్యంలో భక్తులు రద్దీని తగ్గించేందుకు యూపీ సీఎం ఒక ప్రకటన చేశారు. మౌనీ అమావాస్య సందర్భంగా పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు త్రివేణి సంగమానికి తరలి రావాల్సిన అవసరం లేదని, వారివారి సమీప ఘాట్‌లలో స్నానాలు చేసినా సరిపోతుందని చెప్పారు.అయినా భక్తుల తాకిడి ఏ మాత్రం తగ్గలేదు. ప్రవాహంలా త్రివేణి సంగమానికి తరలి వస్తూనే ఉన్నారు. మౌని అమావాస్య నేపథ్యంలో పలువురు సాధువులు, యోగులు కూడా భారీ సంఖ్యలో అమృత స్నానాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సాధువులు, యోగులపై యూపీ ప్రభుత్వం హెలికాప్టర్‌లతో ఆకాశం నుంచి పూలు చల్లించింది. కాగా, బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకే మహా కుంభమేళాకు విచ్చేసిన భక్తుల సంఖ్య 5.71 కోట్లు దాటిందని, అదేవిధంగా జనవరి 28 వరకు మొత్తం 16 రోజుల్లో కుంభమేళాకు హాజరైన భక్తుల సంఖ్య 19.94 కోట్లు దాటిందని ఉత్తరప్రదేశ్ సమాచార శాఖ తెలిపింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఈ నెల 13 నుంచి మహా కుంభ మేళా ప్రారంభమైంది. ఫిబ్రవరి 26న ఈ మహా కుంభమేళా ముగియనుంది. ఈ మహా కుంభమేళా ముగిసేనాటికి భక్తుల సంఖ్య 50 కోట్లు దాటే అవకాశం అంచనా వేస్తున్నారు.

# ‘మళ్లీ నీకు ఆడపిల్లే పుడుతుంది.. ఇంట్లో నుంచి వెళ్లిపో..’ అర్ధరాత్రి వేళ నిండు గర్భిణిని గెంటేసిన భర్త

**హైదరాబాద్ :** మళ్లీ నీకు ఆడపిల్లే పుడుతుంది.. నువ్వు ఇంట్లో నుంచి వెళ్లిపో.. అని ఓ నిండు గర్భిణిని అర్ధరాత్రి వేళ బయటకు గెంటేశాడు ఓ భర్త. తన ఇద్దరు పిల్లలతో రోడ్డున పడ్డ భార్య.. తన భర్త వ్యవహార శైలిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటన హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో బుధవారం ఉదయం వెలుగు చూసింది.వివరాల్లోకి వెళ్తే.. రాజేంద్రనగర్‌కు చెందిన అక్బర్ ఖాన్‌కు హుమేరాతో కొన్నేండ్ల క్రితం పెద్దల సమక్షంలో పెళ్లైంది. ఈ దంపతులకు తొలి కాన్పులో ఆడబిడ్డ జన్మించింది. ఆడబిడ్డ పుట్టడంతో.. భర్త అక్బర్ భార్యను వేధింపులకు గురి చేశాడు. అదనపు కట్నం తీసుకురావాలని డిమాండ్ చేశాడు. పుట్టింటికి పంపించాడు. అల్లుడి డిమాండ్ మేరకు హుమేరా తల్లిదండ్రులు అడిగినంత కట్నం మళ్లీ అప్పజెప్పారు.డిమాండ్ మేరకు కట్నం రావడంతో.. అక్బర్ ఖాన్ తన భార్యతో కొన్నాళ్లు మంచిగానే ఉన్నాడు. అంతలోనే ఆమె రెండోసారి గర్భం దాల్చింది. రెండో కాన్పులో కూడా మళ్లీ ఆడశిశువే జన్మించింది. ఈసారి అక్బర్ తనలో ఉన్న రాక్షసాత్వాన్ని బయటపెట్టాడు. తనకు మగబిడ్డ కావాలని భార్యను వేధించాడు. ఇద్దరు పిల్లలను, ఆమెను పలుమార్లు ఇంట్లో నుంచి బయటకు తోసేశాడు. మరింత కట్నం తీసుకురావాలని కొట్టేవాడు. దీంతో అక్బర్ వేధింపులు భరించలేక రైన్ బజార్ పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసింది. అయినా కూడా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చివరకు రాజేంద్రనగర్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేసింది.మూడోసారి గర్భవతైన హుమెరాను ఆరు నెలల క్రితం మళ్లీ పుట్టింటికి పంపించాడు. కొన్నిరోజుల కిందట మళ్లీ ఆమె అత్తగారింటికి తిరిగి వచ్చింది. ఈ క్రమంలో వారిద్దరి మధ్య గొడవలు తీవ్రమయ్యాయి. ‘మళ్లీ నీకు ఆడపిల్లే పుడుతుంది. నువ్వు ఇంట్లో నుంచి వెళ్లిపో’ అంటూ అర్ధరాత్రి నిండు గర్భిణిని, ఇద్దరు



చిన్నారులను బయటకు గెంటేసాడు అక్బర్. తనకు న్యాయం చేయాలంటూ అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆడపిల్లలు పుట్టినందుకు తనను వేధిస్తున్న డిమాండ్ చేస్తుంది.


# యమున నీటిలో విషం అంటూ ఆరోపణ.. కేజ్రీవాల్‌పై కేసు నమోదు..!



**ఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ రాజధానిలో పొలిటికల్ హీట్ నెలకొంది. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. ఇక బీజేపీ అధికారంలో ఉన్న హర్యానా ప్రభుత్వంపై ఆప్ నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. హర్యానా ప్రభుత్వం తమకు సరఫరా చేస్తున్న నీటిలో విషం కలుపుతోందని మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. కేజ్రీ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో కేజ్రీపై చట్టపరమైన చర్యలకు హర్యానా ప్రభుత్వం సిద్ధమైంది.హర్యానా ప్రభుత్వంపై కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలకు గానూ ఆయనపై కేసు నమోదు చేయనున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి విపుల్ గోయల్ బుధవారం తెలిపారు. కేజ్రీవాల్ బాధ్యతా రహితమైన ప్రకటన చేశారని.. ఆయన ప్రకటన వల్ల హర్యానా, ఢిల్లీ ప్రజల్లో భయాందోళన నెలకొందన్నారు. సోనిపట్‌లోని చీఫ్ జ్యుడీషియల్ కోర్టులో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెక్షన్ల కింద కేసు నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.కాగా, హర్యానా ప్రభుత్వం తమకు సరఫరా చేస్తున్న నీటిలో విషం కలుపుతున్నదని, దీని కారణంగా రాజధానిలో సామూహిక మరణాల ప్రమాదం ఉందని సోమవారం మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ ఆరోపించారు. దీని కారణంగా ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలకు ఆ కలుషిత నీటి సరఫరాను నిలిపివేయాల్సిన పరిస్థితి రావచ్చునని చెప్పారు. ఈ ఆరోపణలను తిరస్కరించిన హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, ఎంపీ ధరంవీర్ సింగ్, ఇతర ఎంపీలు వారిపై మండిపడ్డారు. తమ గౌరవానికి భంగం కలిగించేలా ఆరోపణలు చేస్తున్న అరవింద్ కేజ్రీవాల్‌పై పరువునష్టం దావా వేస్తామని హెచ్చరించారు. ఈ ఆరోపణలు హర్యానా ప్రజల మనోభావాలను దెబ్బతీశాయని ధరంవీర్ సింగ్ తెలిపారు.మీ ఆరోపణలపై ఆధారాలు చూపండి:ఈసీకేజ్రీవాల్ చేసిన ఆరోపణలు రుజువు చేసే వాస్తవిక ఆధారాలను చూపాలని భారత ఎన్నికల సంఘం ఆయనను కోరింది. యమునా నీటిని విషపూరితంగా మార్చే రసాయనాల స్వభావం, వాటి వివరాలను బుధవారం రాత్రి 8 గంటల్లోగా తమకు సమర్పించాలని ఒక లేఖలో ఆదేశించింది.

## ఫిబ్రవరి 1న హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాకు అడ్డంకి..!

**హైదరాబాద్ :**హైదరాబాద్ మహా నగరంలోని పలు ప్రాంతాలకు ఫిబ్రవరి 1న తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. నసర్లపల్లి సబ్‌స్టేషన్ లోని 132 కేవీ బల్క్ లోడ్ ఫీడర్ కి మరమ్మత్తులు చేయాల్సి ఉందని, ఫిబ్రవరి 1న తెలంగాణ ట్రాన్స్‌కో అధికారులు మరమ్మత్తులు చేయనున్నారని, అందువల్ల ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు తాగునీటి సరఫరా సాధ్యపడదని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లయ్ అండ్ సివరేజ్ బోర్డు తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది.ఫీడర్ పరిధిలోని రిజర్వాయర్‌లు, కృష్ణా ఫేజ్ 1, 2, 3 ల ద్వారా తాగునీరు సరఫరా అయ్యే ఏరియాలకు ఫిబ్రవరి 1న ఆరు గంటలపాటు పాక్షికంగా అంతరాయం ఏర్పడనుందని బోర్డు తన ప్రకటనలో పేర్కొన్నది. తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనున్న ఏరియాల్లో మీరాలం, కిషన్ బాగ్, అల్జుబైల్ కాలనీ, శాస్త్రిపురం, సంతోష్‌నగర్, వినయ్ నగర్, సైదాబాద్, చంచల్‌గూడ, అస్మాన్‌గఢ్, యాకుత్‌పుర, మాదన్నపేట్, మహబూబ్ మాన్షన్, భోజగుట్ట,



షేక్‌పేట్, బొగ్గుల కుంట, అఫ్జల్‌గంజ్, ఆళ్లబండ, నారాయణగూడ, అడిక్‌మెట్, శివమ్‌రోడ్, చిలుకలగూడ, జూబ్లీహిల్స్, ఫిలిమ్ నగర్, ప్రశాసన్ నగర్, తార్నాక, లాలాపేట్, బౌద్ధనగర్, మారేడుపల్లి, రైల్వేస్, ఎంఈఎస్, కంటోన్మెంట్, ప్రకాశ్ నగర్, పాటిగడ్డ, రియాసత్ నగర్ ఉన్నాయి.వీటితోపాటు అలియాబాద్, బండ్లగూడ, హస్మత్‌పేట్, ఫిరోజ్‌గూడ, గౌతమ్ నగర్, సాహెబ్ నగర్, వైశాలినగర్, అల్కపురి, బీఎన్‌రెడ్డి నగర్, వనస్థలిపురం, ఆటోనగర్, మహేంద్ర హిల్స్, రామాంతాపూర్, ఉప్పల్, నాచారం, హబ్సిగూడ, చిలుకనగర్, దేవేందర్ నగర్, గచ్చిబౌలి, మాధాపూర్, అయ్యప్ప సొసైటీ, దుర్గానగర్, బుద్వేల్, గోల్డెన్ హైట్స్, హార్డ్‌వేర్ పార్క్, భరత్ నగర్, ఏర్పడనుంది.

## ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని ఖమ్మం జిల్లాలో ధర్నా




**ఖమ్మం రూరల్, జనవరి 29 :** ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి మలీదు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మహిళలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామని చెప్పి కొంతమందికే కల్పించి, మిగతా వారిని విస్మరించిందని ఆరోపించారు.వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల చొప్పున చెల్లిస్తామని చెప్పి దానిని విస్మరించిందన్నారు. సొంత జాగా ఉన్న వారికి ఇందిరమ్మ ఇంటి కోసం రూ.5 లక్షలు, రైతు భరోసా పథకం ద్వారా రూ.15 వేలు, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు రెంటాల యాదగిరి, వీర్ల వెంకటనారాయణ, ఎడ్లపల్లి ఉపేందర్, బాల్ని యాదగిరి, మాధవరావు, మోహన్‌రెడ్డి, రామదాసు, శ్రీను, లలిత, కోటయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తోటకూర కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చి తినండి



మనకు అందుబాటులో ఉన్న అనేక రకాల ఆకుకూరల్లో తోటకూర కూడా ఒకటి. ఇది మనకు సీజన్లతో సంబంధం లేకుండా దాదాపుగా అన్ని సీజన్లలోనూ ఎప్పుడంటే అప్పుడు లభిస్తుంది. పైగా చవకగా కూడా ఉంటుంది. అయితే ఇతర ఆకుకూరలను తిన్నట్లుగా తోటకూరను తినేందుకు చాలా మంది ఇష్టపడరు. తోటకూరతో పప్పు, పచ్చడి వంటివి చేసుకోవచ్చు. దీన్ని కిచిడీ వంటి ఆహారాల్లోనూ వేసి వండుకోవచ్చు. తోటకూరను సరిగ్గా వండాలే కానీ ఎంతో రుచిగా ఉంటుంది. అయితే తోటకూరను చాలా మంది తేలిగ్గా తీసుకుంటారు. కానీ ఇందులో ఉండే పోషకాల గురించి తెలిస్తే మాత్రం విడిచిపెట్టకుండా తింటారు. తోటకూరలో మన శరీరానికి ఉపయోగపడే అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇవి మనకు పోషణను, శక్తిని అందిస్తాయి. రోగాల బారి నుంచి రక్షిస్తాయి. ఈ క్రమంలోనే తరచూ తోటకూరను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**హైబీపీ తగ్గుతుంది..**

తోటకూరలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులను తొలగిస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి తోటకూర ఒక వరమనే చెప్పవచ్చు. దీంతో బీపీని కంట్రోల్‌లో ఉంచుకోవడంతోపాటు గుండెను కూడా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. హార్ట్ ఎటాక్ రాకుండా ఉంటుంది. తోటకూరను తరచూ తింటుంటే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ముఖ్యంగా విటమిన్ సి, బీటా కెరోటిన్ ఇందులో సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెను సంరక్షిస్తాయి. వాపులు రాకుండా చూస్తాయి. దీంతోపాటు ఆక్సీకరణ ఒత్తిడిని తక్కువ చేస్తాయి. దీని వల్ల ప్రాణాంతక క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

**కంటి చూపు పెరుగుతుంది..**

తోటకూరలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల దీన్ని తింటే కంటి చూపు మెరుగు పడుతుంది. రేచీకటి సమస్య ఉన్నవారు, కంటి చూపు స్పష్టంగా లేని వారు తరచూ తోటకూరను తింటుండాలి. దీంతో కంటి చూపు పెరగడంతోపాటు ఇతర కంటి సమస్యలు కూడా తగ్గుతాయి. తోటకూరలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటీన్ వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా నిరోధిస్తాయి. దీంతో కళ్లు ఎల్లప్పుడూ సురక్షితంగా ఉంటాయి.

## రోజూ పెసర్లను ఉడకబెట్టి తింటే ఇన్ని లాభాలా

**తెలిస్తే వెంటనే మొదలు పెడతారు..!**





మనకు తినేందుకు ఎన్నో రకాల ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది మాత్రం జంక్ ఫుడ్‌నే తింటున్నారు. సాయంత్రం అయిందంటే చాలు బేకరీలలో ఐటమ్స్ లేదా బజ్జీలు, పునుగులు వంటి చిరు తిండ్లను తింటున్నారు. వీటి వల్ల తాత్కాలికంగా మనకు జిహ్వా చాపల్యం అయితే తీరుతుంది. కానీ ఇవి మన ఆరోగ్యానికి ఏమాత్రం మేలు చేయవు సరికదా.. అనారోగ్య సమస్యలనే కలిగిస్తాయి. దురదృష్టవశాత్తూ చాలా మంది అనారోగ్య కరమైన ఆహారాలనే రోజూ తింటున్నారు. అయితే సాయంత్రం సమయంలో అలాంటి జంక్ ఫుడ్స్‌కు బదులుగా ఆరోగ్యకరమైన స్నాక్స్ తింటే దీంతో ఆరోగ్యానికి ఆరోగ్యం, పోషకాలకు పోషకాలు రెండూ లభిస్తాయి. ఇక ఈ రెండింటినీ అందించే ఆహారాల్లో పెసలు చాలా ముఖ్యమైనవని చెప్పవచ్చు. పెసలను రోజూ మొలకెత్తించి తినవచ్చు. లేదా ఉడకబెట్టి తినవచ్చు. ఎలా తిన్నా సరే పెసల వల్ల మనకు అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**అధిక బరువు తగ్గేందుకు..**

పెసలను రోజూ తినడం వల్ల బరువు తగ్గవచ్చు. వీటిల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ప్రోటీన్లు, ఫైబర్, మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కొవ్వును కరిగిస్తాయి. దీంతో అధిక బరువు తగ్గుతారు. పెసలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. పెసలలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదపడుతుంది. పెసలను తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గిపోతాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ పెసలను ఉడకబెట్టి తింటే ఎంతో ఫలితం ఉంటుంది. రక్త నాళాల్లో ఉండే కొవ్వు కడిగేసినట్లు క్లీన్ అవుతుంది. దీంతో గుండె పనితీరు మెరుగు పడి ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**జీర్ణ సమస్యలకు..**


పెసలను రోజూ తినడం వల్ల జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి సమస్య ఉండదు. అలాగే మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్, అసిడిటీ సమస్యలు తగ్గుతాయి. పెసలలో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పెసలను తింటే శరీరానికి పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది బీపీని తగ్గిస్తుంది. దీంతో హైబీపీ సమస్య నుంచి బయట పడవచ్చు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**క్యాన్సర్, గుండె పోటు రాకుండా..**

పెసలలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటుంటే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలను రక్షిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. పెసలను రోజూ తినడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గడంతోపాటు డయాబెటిస్ లేని వారికి అది వచ్చే రిస్క్ తగ్గుతుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. వీటిని తింటే గర్భంతో ఉన్న మహిళలకు ఎంతో మేలు జరుగుతుంది. బిడ్డకు కావల్సిన పోషకాలు లభిస్తాయి. ఇవి శిశువు ఎదుగుదలకు దోహదం చేస్తాయి. పెసలను తినడం వల్ల లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇలా పెసలను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## రాత్రి పూట ఈ ఆహారాలను తినండి..

**పడుకున్న వెంటనే గాఢంగా నిద్ర పట్టేస్తుంది..**



ప్రస్తుత తరుణంలో చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కోవడంతోపాటు ఆలస్యంగా భోజనం చేయడం, మెడిసిన్లను వాడడం వంటి కారణాల వల్ల చాలా మందికి సరిగ్గా నిద్ర పట్టడం లేదు. దీంతో రాత్రి పూట ఆలస్యంగా నిద్రపోతున్నారు. ఉదయం కూడా ఆలస్యంగా నిద్ర లేస్తున్నారు. అయితే కొన్ని రకాల ఆహారాలను రోజూ రాత్రి భోజనం అనంతరం తీసుకున్నట్లయితే దాంతో మైండ్ రిలాక్స్ అవడమే కాకుండా పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారని, నిద్ర కూడా చక్కగా పడుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నిద్ర బాగా పట్టాలంటే అందుకు ట్యాబ్లెట్లను వాడాల్సిన పనిలేదు, మద్యం సేవించాల్సిన అవసరం అసలే లేదు. పలు ఆహారాలను రోజూ రాత్రి పూట తీసుకుంటే చాలని అంటున్నారు. ఇక ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

## రోజూ పాలను అసలు ఏ సమయంలో తాగాలి..?



పాలలో మన శరీరానికి ఉపయోగపడే దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. ఒక్క విటమిన్ సి తప్ప పాలలో అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. ఈ క్రమంలోనే రోజూ ఒక గ్లాస్ పాలను తాగితే శరీరానికి కావల్సిన పోషకాలు అన్నింటినీ పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పాలను తాగితే అందులో ఉండ క్యాల్షియం మన ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. పాల ద్వారా మనకు సహజసిద్ధంగా క్యాల్షియం లభిస్తుంది. ఇక ప్రస్తుతం చాలా మంది విటమిన్ డి లోపం బారిన పడుతున్నారు. అలాంటి వారు రోజూ పాలను తాగితే ఈ విటమిన్ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో ఎముకలు ఆరోగ్యంగా ఉండడమే కాదు, శరీర రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.

**ఎముకల దృఢత్వానికి..**

పాలలో ఉండే ఫాస్ఫరస్ ఎముకలు బలంగా మారేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. కొవ్వు తీసిన పాలను సేవించడం వల్ల గుండె పోటు, టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది. అలాగే పాలను తాగితే హైబీపీ కంట్రోల్ అవుతుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. కండరాల పెరుగుదలకు అవసరం అయ్యే అనేక పోషకాలు పాలలో ఉంటాయి. పాలలో ఉండే ప్రోటీన్లు కండరాలను నిర్మించేందుకు, కండరాల మరమ్మత్తులకు సహాయ పడతాయి. వ్యాయామం చేసిన తరువాత పాలను తాగితే కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. అలాగే కండరాలు నిర్మాణమవుతాయి.

**గుండె ఆరోగ్యానికి..**

పాలలో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. అలాగే కండరాల కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో రాత్రి పూట పిక్కలు పట్టుకుపోవడం వంటి సమస్యలు ఉండవు. అలాగే నాడీ మండల వ్యవస్థ కూడా చురుగ్గా పనిచేస్తుంది. పాలలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కండరాలను నిర్మాణం చేయడంతోపాటు కండరాల దృఢత్వానికి పనిచేస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. పాలలో ఉండే రైబోఫ్లేవిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పగలకుండా చూస్తుంది. ఇలా పాలను తాగడం వల్ల అనేక అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. అయితే పాలను ఏ సమయంలో తాగాలి అని చాలా మంది సందేహిస్తుంటారు. అందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.


Crime News దిక్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

NINADAM MARKET


## ఆధార్ కార్డుతో పది లక్షల లోన్ తీసుకునే ఛాన్స్..

**అర్హతలేంటో తెలుసా?**




ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో రుణం తీసుకోవడం అనేది తప్పనిసరి అవసరంగా మారింది. ఇలాంటి వారికి వ్యక్తిగత రుణాలు అనువైన రీపేమెంట్ ఆప్షన్‌లు, త్వరిత చెల్లింపుల ప్రయోజనాన్ని అందిస్తాయి, ఊహించని ఖర్చులను నిర్వహించడానికి తక్షణ నిధులు అవసరమయ్యే వ్యక్తులకు ఆదర్శవంతమైన ఎంపికగా చేస్తుంది. ఈ నేపథ్యంలో ఆధార్ కార్డుతో రూ.10 లక్షల రుణం పొందే అవకాశం గురించి మరిన్ని తెలుసుకుందాం. భారతదేశంలో ఆధార్ కార్డ్ పౌరులందరికీ అవసరమైన పత్రంగా మారింది. బ్యాంక్ ఖాతా తెరవడం, పాన్ కార్డ్ పొందడం, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో ఉపాధిని పొందడం కోసం ఈ కార్డు తప్పనిసరిగా మారింది. గుర్తింపు, చిరునామాకు సంబంధించిన రుజువుగా ఆధార్ కార్డ్ వ్యక్తిగత రుణ దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేస్తుంది. అనేక ఆర్థిక సంస్థలు, ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్‌లు ఇప్పుడు ఆధార్ ఆధారిత ఈ–కేవైసీ ధ్రువీకరణ ద్వారా వ్యక్తిగత రుణాలను అందిస్తున్నాయి, అత్యవసర పరిస్థితులు, విద్య లేదా వ్యక్తిగత అవసరాల కోసం నిధులను త్వరగా యాక్సెస్ చేయడానికి అనుమతిస్తాయి. గుర్తింపు, చిరునామా రెండింటికీ ఆధార్ కార్డ్ కీలకమైన ధ్రువీకరణ సాధనంగా పని చేస్తుంది. ఆధార్ కార్డుతో మీ బ్యాంక్ ఖాతాకు నేరుగా ఎలాంటి ఇబ్బంది లేకుండా రుణం పొందవచ్చు. చాలా బ్యాంకులతో పాటు ఫైనాన్స్ సంస్థలు ఆధార్ కార్డునే ఆధారంగా చేసుకుని రూ. 10 లక్షల వరకు రుణం అందిస్తున్నాయి. ఆదాయ రుజువు, చిరునామా రుజువు, గుర్తింపు రుజువు వంటి బహుళ పత్రాల అవసరాన్ని తొలగించడం ద్వారా డాక్యుమెంటేషన్ ప్రక్రియను సులభతరం చేయడం ద్వారా ఆధార్ కార్డ్ ఆధారిత రుణాలను తాకట్టు అవసరం లేకుండా అందిస్తారు. ఈ విధానం రుణ ఆమోదాలను వేగవంతం చేస్తుంది. అలాగే పంపిణీ ప్రక్రియలో మాన్యువల్ జోక్యం అవసరాన్ని తొలగిస్తుంది. ఇది వేగంగా మరియు మరింత సమర్థవంతంగా చేస్తుంది. ఆధార్ ఆధారిత రుణం పొదడానికి మీకు పాన్ కార్డ్, గత 3 నుంచి 6 నెలల బ్యాంక్ ఖాతా స్టేట్‌మెంట్‌లు, మీకు జీతం వస్తుంటే ఆదాయ రుజువు అవసరం. స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తుల కోసం ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) పత్రాలను సమర్పించడం కూడా అవసరం.

## మీరు ట్యాక్స్ ఆదా చేసుకోవాలనుకుంటున్నారా




కొత్త ఆర్థిక సంవత్సరంలో ఆదాయపు పన్ను ఆదా చేసుకోవాలని చాలా మార్గాలు ఉన్నాయి. కొన్ని ట్రిక్స్ పాటిస్తే మీ పన్ను భారాన్ని తగ్గించుకోవచ్చంటున్నారు ఆర్థిక నిపుణులు. ప్రతి సంవత్సరం ఆర్థిక సంవత్సరం చివరలో అంటే జనవరి లేదా ఫిబ్రవరిలో పన్నులను ప్లాన్ చేయడం ఆలస్యం చేయడమే కాకుండా ఒత్తిడిని కూడా సృష్టిస్తుంది. ఈ పనిని ఆర్థిక సంవత్సరం చివరిలో చేస్తే, అది పన్ను ప్రణాళిక కాదు, పన్ను సమ్మతి. పన్ను ప్రణాళిక వాస్తవానికి పన్ను బాధ్యతను తగ్గించడానికి వ్యూహాన్ని సిద్ధం చేయడం, దీనిని ముందుగానే ప్రారంభించాలి.

**మీకు ఏ పన్ను విధానం ప్రయోజనకరం**


పన్ను ప్రణాళిక, ఆర్థిక ప్రణాళిక కలిసి ఉంటాయి. ఏడాది పొడవునా పన్ను ప్రణాళిక కొనసాగుతుంది. ఆదర్శవంతంగా ఇది ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే ప్రారంభించాలి. మీరు మీ పన్ను పరిస్థితి, ఖర్చులు, మినహాయింపులు, తగ్గింపులు మొదలైనవాటిని పరిగణించాలి. ఇది మీ పన్ను బాధ్యత గురించి, మీ పన్ను బాధ్యతను చట్టబద్ధంగా ఎలా తగ్గించుకోవచ్చో మీకు ఒక ఆలోచనను అందిస్తుంది. జీతం పొందే వ్యక్తులు అటువంటి పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. ఇది వారికి ప్రయోజనకరంగా ఉంటుంది. సరైన పన్ను ప్రణాళికతో మీరు మీ పన్ను బాధ్యతలను చాలా వరకు తగ్గించుకోవచ్చు.

**పన్ను ఆదా ఎంపికల గురించి తెలుసుకోండి**

చాలా మంది పన్ను చెల్లింపుదారులకు ఆదాయపు పన్ను సెక్షన్ 80 గురించి తెలిసిందే. అయితే ఇది కాకుండా, అనేక పన్ను ఆదా ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. వీటిని పాత పన్ను విధానంలో పొందవచ్చు. ఉదాహ రణకు మీరు సెక్షన్ 80 కింద రూ. 1.5 లక్షల పరిమితికి మించి పెట్టుబడి పెట్టాలనుకుంటే, మీరు సెక్షన్ రూపంలోకి సహకరించవచ్చు. దీని ద్వారా అదనంగా రూ.50,000 ఆదా చేసుకోవచ్చు. ఇది కాకుండా అనేక ఇతర ఎంపికలు కూడా ఉన్నాయి.

## డిజిటల్ పేమెంట్స్‌లో యూపీఐ హవా..


**2024లో రెండింతలైన చెల్లింపులు**




భారతదేశంలో యూపీఐ చెల్లింపులు కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేమెంట్ సిస్టమ్ నుంచి వచ్చిన డేటా ప్రకారం డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థకు యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)కు సంబంధించిన సహకారం ఐదేళ్లలో రెండింతలు పెరిగింది. ఇది 2019లో 34 శాతం నుంచి 2024లో 83 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో యూపీఐ చెల్లింపుల్లో వృద్ధి గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ (ఎన్‌ఈఎఫ్‌టీ), రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ (ఆర్‌టీజీఎస్), ఇమీడియట్ పేమెంట్ సర్వీస్ (ఐఎంపీఎస్), క్రెడిట్, డెబిట్ కార్డుల వంటి ఇతర డిజిటల్ చెల్లింపు పద్ధతుల వాటా 2019లో 66 శాతం ఉంటే 2024లో 17 శాతానికి తగ్గింది. 2024లోనే భారత్ 208.5 బిలియన్ల డిజిటల్ చెల్లింపు లావాదేవీలను నమోదు చేసింది. భారతదేశం మొత్తం మీద ఎక్కువ మంది వ్యాపారస్తులతో పాటు పౌరులు కూడా ఎక్కువ సంఖ్య యూపీఐ చెల్లింపుల స్వీకరణకు మద్దతు పలకడంతో రియల్ టైమ్ పేమెంట్ సిస్టమ్ యూపీఐ వాటా ఈ స్థాయిలో పెరిగిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. 2019 నుంచి 2024 మధ్య యూపీఐ పర్సన్ టు పర్సన్ లావాదేవీల కంటే యూపీఐ పర్సన్ టూ మర్చంట్ చెల్లింపుల పరిమాణం వేగంగా పెరిగింది. యూపీఐ పీటూఎం ఐదేళ్ల కాలంలో రూ. 500 కంటే తక్కువ లావాదేవీ విలువలకు 99 శాతం సమ్మేళనం వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) వద్ద పెరిగింది. దీనికి విరుద్ధంగా యూపీఐ పీటూపీ అదే కాలంలో 56 శాతం సీఏజీఆర్ వద్ద వృద్ధి చెందింది. ఎక్కువ పరిమాణ లావాదేవీలు అంటే రూ. 2,000 కంటే ఎక్కువ మొత్తం అంటే పీటూఎం ఐదేళ్ల కాలంలో 109 శాతం సీఏజీఆర్ వద్ద వృద్ధి చెందింది. యూపీఐ పీ2పీ 57 శాతం సీఏజీఆర్‌ను నమోదు చేసింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన తక్కువ విలువ లావాదేవీ చెల్లింపు పద్ధతి యూపీఐ లైట్ డిసెంబరు 2024లో రూ. 20.02 కోట్ల విలువైన రోజువారీ 2.04 మిలియన్ లావాదేవీలను నమోదు చేసింది. యూపీఐ లైట్ లావాదేవీకు సంబంధించిన సగటు పరిమాణంలో సంవత్సరానికి 13 శాతం పెరుగుదల ఉంది. పేటీఎం, ఫోన్‌పే వరుసగా ఫిబ్రవరి 15, 2023, మే 2, 2023న యూపీఐ లైట్‌ను ప్రవేశపెట్టినప్పుడు యూపీఐ లైట్ చెల్లింపు వాల్యూమ్‌లు, విలువలలో నిరంతర పెరుగుదలను గమనించామని ఆర్‌బీఐ నివేదికలో పేర్కొంది. డిజిటల్ వ్యాలెట్‌లను కలిగి ఉన్న ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాలు (పీపీఐ) వాల్యూమ్‌లో 12.3 శాతం క్షీణించాయి. 2023 క్యాలెండర్ సంవత్సరంలో 3.93 బిలియన్ల నుంచి క్యాలెండర్ సంవత్సరం 2024 రెండో సగంలో 3.45 బిలియన్ లావాదేవీలకు పడిపోయాయి. అదే సమయంలో పీపీఐలను ఉపయోగించి ప్రాసెస్ చేసిన లావాదేవీల విలువ 25 శాతం తగ్గింది. హెచ్2 సీవై 23లో రూ. 1.43 ట్రిలియన్ల నుంచి హెచ్2 సీవై24లో రూ. 1.08 ట్రిలియన్లకు పడిపోయింది.

## వరుస పతనాలకు బ్రేక్

**సెన్సెక్స్ 535, నిఫ్టీ 128 పాయింట్ల లాభం**



ముంబై, జనవరి 28 : దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనాలకు బ్రేక్ పడింది. బ్యాంకింగ్, వడ్డీరేటుకు సంబంధించిన రంగాల షేర్లకు లభించిన మద్దతుతో సూచీలు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. ఆర్థిక వ్యవస్థలోకి భారీగా నిధులను చొప్పించడానికి రిజర్వ్‌బ్యాంక్ సిద్ధమవుతున్నట్లు వచ్చిన వార్తలు మదుపరులను కొనుగోళ్లవైపు నడిపించాయి. దీంతో ఇంట్రాడే వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివర్లో ఈ భారీ లాభాలను నిలుపుకోలేకపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 535.24 పాయింట్ల లాభంతో సెన్సెక్స్ 75,901.41 వద్ద ముగియగా, 128.10 పాయింట్లు అందుకొని నిఫ్టీ 22,957.25 వద్ద స్థిరపడింది. గడిచిన రెండు రోజులుగా భారీగా పతనమైన సూచీలకు రిలీఫ్ ర్యాలీ దొరికిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. సూచీల్లో బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటర్స్, టాటా స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా, జొమాటో, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మారుతి, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, సన్‌ఫార్మా, లార్సెన్ అండ్ టుబ్రో, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఎన్‌టీపీసీ, పవర్‌గ్రిడ్, నెస్లె, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే బ్యాంకింగ్ సూచీ అత్యధికంగా 1.49 శాతం లాభపడగా, ఆర్థిక సేవలు 1.45 శాతం, రియల్టీ 1.27 శాతం, ఆటో 1.16 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు, హెల్త్‌కేర్, ఇండస్ట్రీయల్స్, యుటిలిటీ, క్యాపిటల్ గూడ్స్, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, ఎనర్జీ, ఐటీ, ఐటీ రంగ షేర్లు పతనం చెందాయి.

# సచిన్‌తో సమానంగా స్టీవ్ స్మిత్.. చూస్తుండగానే రేంజ్ మారిపోయింది

ప్రస్తుత క్రికెట్‌లో ఫ్యాబ్-4లో ఒకడిగా ఫుల్ క్రేజ్ సంపాదించాడు ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్. విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్, జో రూట్‌తో పాటు ఈ జనరేషన్‌లో అత్యుత్తమ బ్యాటర్‌గా అతడు ప్రశంసలు అందుకుంటున్నాడు. లెగ్ స్పిన్నర్‌గా ఇంటర్నేషనల్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన స్మిత్.. ఆ తర్వాత బ్యాట్‌తో ఆకట్టుకుంటూ ఇప్పుడు ఏకంగా లెజెండ్ స్థాయిని అందుకునే దిశగా వడివడిగా పరుగులు పెడుతున్నాడు. ముఖ్యంగా టెస్టు క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తూ దిగ్గజాల సరసన చోటు దక్కించుకుంటున్నాడు. అలాంటోడు తాజాగా మరో అరుదైన ఘతతను అందుకున్నాడు. అదేంటో ఇప్పుడు చూద్దాం..అరుదైన క్లబ్‌లో చోటు!శ్రీలంకతో జరుగుతున్న గాలె టెస్ట్‌లో స్టీవ్ స్మిత్ 10 వేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. ఈ క్లబ్‌లో స్థానం దక్కించుకున్న 15వ బ్యాటర్‌గా అతడు అరుదైన ఘనత సాధించాడు. 10 వేల పరుగుల మార్క్‌ను అందుకునేందుకు స్మిత్‌కు 205 ఇన్నింగ్స్‌లు పట్టాయి. పది వేల పరుగులను అందుకున్న 3వ అత్యంత వేగవంతమైన బ్యాటర్‌గా అతడు నిలిచాడు. ఈ లిస్ట్‌లో ఆ దేశానికి చెందిన పంటర్ రికీ పాంటింగ్ (194 ఇన్నింగ్స్‌లు) టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. ఆ తర్వాత స్థానంలో బ్యాటింగ్ గ్రేట్ సచిన్ టెండూల్కర్ (200 ఇన్నింగ్స్‌లు) రెండో స్థానంలో ఉన్నాడు.కొత్త రికార్డులు ఖాయం!లంకతో జరుగుతున్న టెస్ట్‌లో 104 పరుగుల స్టన్నింగ్ నాక్‌తో మెరిశాడు స్మిత్. ఇది అతడి కెరీర్‌లో 35వ సెంచరీ కావడం విశేషం. కెరీర్‌లో టెస్టుల్లో 205 ఇన్నింగ్స్‌లు ముగిసే సమయానికి అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్ల జాబితాలో సచిన్ (35 సెంచరీలు) సరసన స్మిత్ చోటు దక్కించుకున్నాడు. ఈ లిస్ట్‌లో కూడా పాంటింగ్ డామినేషన్ నడుస్తోంది. అతడు 36 సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇంకొన్నేళ్లు నిలకడగా ఆడితే ఈ రికార్డులన్నీ తుడిచిపెట్టేసి.. సరికొత్త రికార్డులను స్మిత్ సెట్ చేయడం ఖాయం. చూస్తుండగానే స్మిత్ తక్కువ వ్యవధిలో టెస్టుల్లో ఈ స్థాయికి చేరుకోవడం నమ్మశక్యం కావడం లేదని నెటిజన్స్ అంటున్నారు. కాగా, లంకతో మొదటి టెస్ట్ తొలి రోజు ఆట ముగిసేసరికి ఆసీస్ 2 వికెట్లకు 330 పరుగులతో ఉంది. స్మిత్ (104 నాటౌట్)తో పాటు ఉస్మాన్ ఖవాజా (147 నాటౌట్) క్రీజులో ఉన్నారు.



# ప్రపంచ రికార్డుకు అడుగు దూరంలో తిలక్.. ఆజామూ నీకు మూడింది

భారత యువ తరంగం తిలక్ వర్మ మ్యాచ్ మ్యాచ్‌కు మరింత ఇంప్రూవ్ అవుతున్నాడు. పొట్టి ఫార్మాట్‌లో వరుసగా నమ్మశక్యం కాన్ని నాక్స్ ఆడుతూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నాడు. 107 నాటౌట్, 120 నాటౌట్, 19 నాటౌట్, 72 నాటౌట్.. గత ఐదు ఇన్నింగ్స్‌ల్లో తిలక్ స్కోర్లు ఇవి. భారీ ఇన్నింగ్స్‌లతో టీమిండియా గెలుపులో కీలక పాత్ర పోషిస్తున్నాడతను. యాంకర్ ఇన్నింగ్స్‌లు ఆడుతూనే.. అవసరమైన సమయంలో తనలోని హిట్టింగ్ రాక్షసుడ్ని బయటకు తీసుకొస్తున్నాడు. భారీ షాట్లతో ప్రత్యర్థుల నుంచి మ్యాచ్‌ను లాగేసుకుంటున్నాడు. అద్భుతమైన బ్యాటింగ్‌తో పాత రికార్డులకు పాతర పెడుతున్నాడు. అలాంటోడు ఓ అరుదైన ఘనతకు అడుగు దూరంలో నిలిచాడు. అదేంటో ఇప్పుడు చూద్దాం..హెడ్‌ను దాటేయాలి!ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ ప్రకటించింది. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో కంగారూ ఓపెనర్ ట్రావిస్ హెడ్ (832 రేటింగ్ పాయింట్లు) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. హైదరాబాదీ తిలక్ వర్మ (832 రేటింగ్ పాయింట్లు) ఒక స్థానం మెరుగుపర్చుకొని రెండో స్థానంలో నిలిచాడు. అంతకంటే ముందు ఆ ప్లేస్‌లో ఉన్న ఇంగ్లండ్ విధ్వంసక ఓపెనర్ ఫిల్ సాల్ట్‌ను అతడు వెనక్కి నెట్టాడు. టాప్ ప్లేస్‌కు చేరుకోవాలంటే హెడ్‌ను అతడు వెనక్కి నెట్టాల్సి ఉంటుంది. ఇద్దరి మధ్య ఉన్న పాయింట్ల దూరం 23 మాత్రమే.వాటే చాన్స్!చాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ ఆడే ఆఖరి టీ20 సిరీస్ ఇంగ్లండ్‌తోనే. ఈ సిరీస్‌లో మరో 2 మ్యాచులు మిగిలి ఉన్నాయి. ఈ రెండింట్లో అతడు బిగ్ నాక్స్ ఆడితే హెడ్‌ను దాటిపోవడం ఖాయం. అప్పుడు టాప్ ప్లేస్‌కు చేరుకుంటాడు. అదే జరిగితే అత్యంత చిన్న వయసులో టీ20 ర్యాంకింగ్స్‌ల్లో అగ్రస్థానానికి చేరుకున్న బ్యాటర్‌గా పాకిస్థాన్ స్టార్ బాబర్ ఆజం పేరిట ఉన్న రికార్డు బద్దలవడం ఖాయం. బాబర్ 23 ఏళ్ల 105 రోజుల వయసులో 201 8లో టీ20ల్లో టాప్ ర్యాంక్ సాధించాడు. అదే తిలక్ విషయానికొస్తే.. ప్రస్తుతం అతడి వయసు



22 ఏళ్ల 82 రోజులు. ఒకవేళ అతడు త్వరలో టాప్ ర్యాంక్‌కు చేరుకుంటే పొట్టి ఫార్మాట్ ర్యాం కుల్లో అతిపిన్న వయసులో ఆ ఫీట్ నమోదు చేసిన బ్యాటర్‌గా వరల్డ్ రికార్డ్ క్రియేట్ అవుతుంది. ఇది తెలిసిన నెటిజన్స్.. ఆజామూ నీ రికార్డుకు మూడింది అంటూ బాబర్‌ను ట్రోల్ చేస్తున్నారు.

# పరువు కాపాడిన తిలక్-వరుణ్.. సీనియర్లను నమ్ముకుంటే అంతే సంగతులు

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు సంబంధించిన ఏ విషయమైనా భారత్ హవా మామూలుగా ఉండదు. ఐసీసీ టీమ్స్ గానీ అవార్డులు గానీ ర్యాంకింగ్స్ గానీ ఎందులోనైనా టీమిండియా రుబాబు చూపిస్తూ ఉంటుంది. సచిన్ టెండూల్కర్ ఎరా నుంచి విరాట్ కోహ్లీ జమానా వరకు ఇది చూస్తూనే ఉన్నాం. అయితే గత కొన్ని నెలలుగా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ ప్రభావం తగ్గిపోతూ వస్తోంది. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఒక ఫార్మాట్ నుంచి తప్పుకోవడం.. మిగిలిన రెండు ఫార్మాట్లలో విఫలమవుతుండటంతో మన టీమ్ ర్యాంకింగ్స్‌లో వెనుకబడుతోంది. అయితే టెన్షన్ అక్కర్లేదంటూ మెరుపులా దూసుకొచ్చారు యువ ఆటగాళ్లు. వాళ్లు ఎవరో ఇప్పుడు చూద్దాం..
దూసుకొచ్చిన వరుణ్!ఐసీసీ తాజాగా ప్రకటించిన టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్ సత్తా చాటింది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఏకంగా 25 స్థానాలు మెరుగుపర్చుకొని 5వ స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్‌తో మూడో టీ20లో 24 రన్స్ ఇచ్చి 5 వికెట్లు పడగొట్టడం అతడికి ప్లస్ అయింది. తాజా టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లీష్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ (718 పాయింట్లు) టాప్‌లో నిలిచాడు. అతడి తర్వాతి స్థానాల్లో వరుసగా వెస్టిండీస్ స్పిన్నర్ అకీల్ హొసేన్ (707 పాయింట్లు), శ్రీలంక స్టార్ వనిందు హసరంగ (698 పాయింట్లు), కంగారూ స్పిన్నర్ ఆడమ్ జంపా (694 పాయింట్లు), వరుణ్ చక్రవర్తి (679 పాయింట్లు) నిలిచారు. టాప్-5లో నిలవడం వరుణ్‌కు ఇదే ఫస్ట్ టైమ్. తద్వారా కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను అతడు నమోదు చేసినట్లయింది.తిలక్ హవా!ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో 13 స్థానాలు ఎగబాకి ఆరో ర్యాంకు సాధించాడు. టాప్-5లో మాత్రం మొత్తం స్పిన్నర్లే ఉండటం గమనార్హం. ఇక, టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నాడు. హైదరాబాదీ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. ఫిల్ సాల్ట్‌ను వెనక్కి నెట్టి అతడు ఏకంగా 2వ ర్యాంక్‌లో నిలిచాడు. సూర్యకుమార్ యాదవ్, జోస్ బట్లర్ నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగు తున్నారు. ర్యాంకింగ్స్‌లో అటు బ్యాటింగ్‌లో తిలక్.. ఇటు బౌలింగ్‌లో వరుణ్ సత్తా చాటడంతో సీనియర్లను నమ్ముకుంటే లాభం లేదని.. ఇక యంగ్‌స్టర్స్ మీద భారం పెట్టాలనే అభిప్రాయాలు సోషల్ మీడియాలో వ్యక్తం అవుతున్నాయి.



# సంజూ కెరీర్ ఫినిష్.. ఒక్క షాట్ ఎంత పని చేసింది



బ్యాటర్ల కెరీర్ స్పాన్ పెద్దగా ఉంటుంది. హ్యాండ్ అండ్ ఐ కోఆర్డినేషన్ సరిగ్గా ఉన్నన్ని రోజులు వాళ్లు గేమ్‌లో కంటిన్యూ అవ్వొచ్చు. అయితే కెరీర్ పొడిగించుకోవాలంటే ఎప్పటికప్పుడు తప్పుల్ని సరిదిద్దుకుంటూ ఉండాలి. బలహీనతలను అధిగమిస్తూ పోతేనే సుదీర్ఘ కాలం ఆటలో కొనసాగొచ్చు. ఒకవేళ వీక్‌నెస్‌ను దాటడంలో ఫెయిలైతే మాత్రం కెరీర్ క్లోజ్ అనే చెప్పాలి. టీమిండియా ఓపెనర్ సంజూ శాంసన్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది.
ఒక షాట్ అతడి ఖేల్ ఖతం చేసేలా కనిపిస్తోంది. మరి.. ఏంటా షాట్? అనేది ఇప్పుడు చూద్దాం.. టార్గెట్ చేసి మరీ..!ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమవుతున్నాడు. మెరుపు ఆరంభాలతో అపోజిషన్ టీమ్‌ను బ్యాక్ సీట్‌లోకి నెట్టే సంజూ.. ఇప్పుడు బంతిని బాదలేక చేతులెత్తేస్తున్నాడు. షార్ట్ పిచ్ డెలివరీస్‌తో అతడి పని పడుతున్నారు ఇంగ్లండ్ బౌలర్లు. 26, 5, 3.. గత మూడు ఇన్నింగ్స్‌ల్లో విధ్వంసక ఓపెనర్ బ్యాట్ నుంచి వచ్చిన పరుగులు ఇవి. షార్ట్ పిచ్ బంతులతో ఈ మూడుమార్లూ అతడ్ని దొరకబుచ్చుకున్నాడు జోఫ్రా ఆర్చర్. ఆఫ్ సైడ్‌లో మిడిల్ లెంగ్త్‌లో సంజూ తలను టార్గెట్ చేసుకొని బౌన్సర్లు వేసి ఫలితం రాబడుతున్నాడు ఇంగ్లీష్ పేసర్.ఆర్చర్ ఉచ్చుకు బలి!ఆర్చర్ వేస్తున్న బౌన్సర్లను అటు డిఫెన్స్ చేయలేక ఇటు షాట్స్‌గా మలచలేక వికెట్ పారేసుకుంటున్నాడు సంజూ. బ్యాట్ ఝుళిపించడానికి కావాల్సిన ఎలివేషన్ దొరక్కపోవడం, బ్యాట్ ఊపేందుకు అవకాశం ఇవ్వకుండా టార్గెట్ చేసి బంతులు వేయడంతో అతడికి ఏం చేయాలో పాలుపోవడం లేదు. ఈ వైఫల్యం నుంచి బయటపడేందుకు సిమెంట్ పిచ్ మీద ప్రాక్టీస్ చేస్తున్నాడట సంజూ. ప్లాస్టిక్ బాల్‌తోనూ సాధన చేస్తున్నాడట. అయితే అతడు ఇలాగే ఫెయిలైతే ఓపెనర్ బెర్త్ పోవడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వరుస చాన్సుల్ని మిస్ చేసుకుంటే పర్మినెంట్ ప్లేస్ కాదు కదా.. ఉన్న స్థానం కూడా పోతుందని సోషల్ మీడియాలో నెటిజన్స్ హెచ్చరిస్తున్నారు.
షాట్ బాల్‌ను బౌండరీలకు తరలించే పుల్ షాట్‌ను అతడు సరిగ్గా వాడకపోతే అతడి కెరీర్ ఫినిష్ అవుతుందని వార్నింగ్ ఇస్తున్నారు. మరి.. చివరి రెండు టీ20ల్లోనైనా ఈ బలహీనతను శాంసన్ అధిగమిస్తాడేమో చూడాలి.

# ఇంత పొగరు అవసరమా హార్దిక్.. ఆల్‌రౌండర్‌కు స్ట్రాంగ్ వార్నింగ్

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఇప్పుడు కొత్త కాంట్రవర్సీలో ఇరుక్కున్నాడు. ఒక్క పనితో అటు క్రిటిక్స్, ఇటు సీనియర్ క్రికెటర్లకు టార్గెట్‌గా మారాడు పాండ్యా. రాజ్‌కోట్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టీ20లో భారత బ్యాటింగ్ సమయంలో యువ బ్యాటర్ ధృవ్ జురెల్‌తో అతడు ప్రవర్తించిన తీరు వివాదాస్పదంగా మారింది. దీంతో పాండ్యాకు ఇంత పొగరు ఎందుకు? రుబాబు తగ్గించుకో అంటూ విమర్శలు వస్తున్నాయి. అసలు పాండ్యా చేసిన తప్పేంటి? అతడు ఇంతలా వార్తల్లోకి ఎక్కడానికి కారణం ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం..ఆ మాత్రం నమ్మకపోతే ఎలా?రాజ్‌కోట్ మ్యాచ్‌లో భారత్ 26 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఇంగ్లండ్ సంధించిన 171 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో విఫలమైంది సూర్య సేన. 20 ఓవర్లు ఆడి 145 పరుగులకే పరిమిత మైంది. ఒకదశలో మ్యాచ్ మనదేనని అంతా అనుకున్నారు. హార్దిక్ పాండ్యా (40) క్రీజులో ఉండటంతో గెలుపు తీరాలకు చేరుస్తాడని భావించారు. కానీ అతడి ఔట్‌తో మ్యాచ్ పూర్తిగా ప్రత్యర్థి జట్టు చేతుల్లోకి వెళ్లిపోయింది. అయితే టీమిండియా ఇన్నింగ్స్ సమయంలో 18వ ఓవర్‌లో పాండ్యా సింగిల్ తీసేందుకు నిరాకరించడం, జురెల్ మీద నమ్మకం ఉంచకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.



ఎందుకిలా చేశాడు?భారత ఇన్నింగ్స్ 18వ ఓవర్ ఆఖరి బంతిని స్క్వేర్ లెగ్ బౌండరీ దిశగా తరలించాడు జురెల్. అయితే నాన్ స్ట్రయికింగ్ ఎండ్‌లో ఉన్న హార్దిక్.. కనీసం సింగిల్ తీసేందుకు కూడా నిరాకరించాడు. ఈజీగా 2 పరుగులు రావాల్సిన చోట.. ఒక్క పరుగు కూడా తీయలేదు. తర్వాతి ఓవర్‌లో తాను స్ట్రయిక్ తీసుకొని భారీ షాట్లు కొడదామని భావించిన పాండ్యా.. జురెల్‌ను క్రీజులోనే ఆపేశాడు. దీంతో అంతా షాకయ్యారు. రన్‌రేట్ పెరిగిపోయిన వేళ ఒక్కో పరుగు కీలకంగా మారిన తరుణంలో హార్దిక్ అలా చేయడం ఎవరికీ అర్థం కాలేదు. హార్దిక్.. కాస్త తగ్గు!సింగిల్ నిరాకరించిన హార్దిక్..
తర్వాతి ఓవర్‌లో జేమీ ఓవర్టన్ బౌలింగ్‌లో జోస్ బట్లర్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. ఆ తర్వాత మరింత ఒత్తిడి పెరగడంతో జురెల్ కూడా భారీ షాట్‌కు వికెట్ పారేసుకున్నాడు. దీంతో పాండ్యాపై విమర్శలు వస్తున్నాయి. జురె ల్‌ను అతడు నమ్మలేదని.. ఓటమి కంటే కూడా యంగ్ బ్యాటర్‌తో పాండ్యా వ్యవహరించిన తీరు బాధాకరంగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అతడు కూడా స్పెషలిస్ట్ బ్యాటర్ అ ని.. తానే అందరికంటే తోపు అనే భావన మంచిది కాదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. క్రికెట్ టీ మ్ గేమ్ అని.. ఒకర్నొకరు నమ్ముకుంటే విజయాలు రావని సోషల్ మీడియాలో నెటిజన్స్ కామె ంట్స్ చేస్తున్నారు. ఇంత పొగరు అక్కర్లేదు.. కాస్త తగ్గు అంటూ పాండ్యాకు వార్నింగ్ ఇస్తున్నారు.

# ఓపెన్ ఏఐపై కాపీరైట్ దావా.. పరిరక్షణ కోసం ప్రయత్నాలు

టెక్నాలజీపై ఫుల్ క్రేజ్ కొనసాగుతున్న నేపథ్యంలో, తాజాగా భారతదేశంలో తీవ్ర వివాదంలో చిక్కుకుంది. కీలక మీడియా సంస్థలు, వార్తా సంస్థలు, పుస్తక ప్రచురణకర్తలు తమ కాపీరైట్ హక్కుల పరిరక్షణ కోసం పై కాపీరైట్ వ్యాఖ్యాలను దాఖలు చేశాయి. ఈ సమయంలో భారతదేశంలో పై న్యాయపరమైన పోరాటం కొనసాగుతోంది. 2023లో ఇప్పటికే కొంతమంది సంగీతకారులు, కళాకారులు, వార్తా సంస్థలు పుస్తక ప్రచురణకర్తల నుంచి వ్యాజ్యాలను ఎదుర్కొంటుంది.కంటెంట్ స్వాధీనంఈ కేసులు కాపీ చేసిన కంటెంట్ అనుమతులేకుండా తీసుకుంటుందని చెబుతున్నారు. ఈ వివాదం దేశంలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే పెద్ద వ్యాపారాలు, సృజనాత్మక వ్యక్తులు, మీడియా సంస్థలు తమ హక్కులను కాపాడుకోవడానికి పోరాడుతున్నాయి. ఈ విషయంపై తాజాగా భారత్‌లోని ప్రముఖ బిలియనీర్లైన గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీ నేతృత్వంలోని మీడియా కంపెనీలు కూడా చేరాయి. ఈ దావాలో ఆన్‌లైన్‌లో కంటెంట్ స్క్రాపింగ్ చేస్తుందని చెబుతున్నారు. ఆ కంటెంట్ స్వాధీనం చేసుకోవడాన్ని నిరోధించాలని ఆయా సంస్థలు కోరుతున్నాయి.
అంగీకారం లేకుండాగత సంవత్సరం భారతీయ వార్తా సంస్థ చేసిన వాదన ప్రకారం టెక్ కంపెనీలు చాలా వరకూ తమ ప్రచురణకర్తలతో అంగీకారం లేకుండా కంటెంట్‌ను చోరీ చేస్తున్నాయని తెలిపింది. దీని వల్ల టెక్ కంపెనీలకు భారీ ఆదాయం వస్తుందని వారు వెల్లడించారు. కానీ తమకు నష్టం వస్తున్నట్లు చెప్పారు. మరోవైపు తన వాదనలో "మేము కేవలం బహిరంగంగా అందుబాటులో ఉన్న డేటాను మాత్రమే ఉపయోగిస్తాము" అని చెబుతోంది.అయితే ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పబ్లిషర్స్ పుస్తక ప్రకురణకర్తల పెద్ద సంస్థ, ఈ వాదనను తిరస్కరించింది. వారి ప్రకటనలో టెక్ కంపెనీలు, అనధికారికంగా ఆన్‌లైన్ లో ఉన్న కాపీలు, పుస్తకాల సారాంశాలు, విశ్లేషణలను సృష్టించి వాటిని వ్యాపారం చేయడంతో మా పరిశ్రమ తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. చెందిన ప్రముఖ సంస్థలు, బ్లూమ్స్‌బరీ, పెంగ్విన్ రాండమ్ హౌస్, ఇంకా ఇతర పుస్తక ప్రచురణ సంస్థలు ఈ వాదనను సమర్థించాయి.ఈ కేసులో న్యాయవాది అమిత్ సిబల్ ఈ కేసులో పలు అంశాలను వెల్లడించారు. "మేము అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని సమాధానం ఇవ్వాలని భావిస్తున్నాము"
అని ఆయన కోర్టులో తెలిపారు. ఈ కేసు శుక్రవారానికి న్యాయవాదుల సమక్షంలో విచారణకు రాబోతోంది. భారతదేశం రెండో పెద్ద మార్కెట్ కాగా, న్యాయ వ్యవస్థ కాపీరైట్ పరిరక్షణకు కీలకమైన పద్ధతులను అభివృద్ధి చేస్తోంది. అయితే టెక్ కంపెనీల పరిధిని నిర్వచించే విధానం, కొత్త సాంకేతిక పరిజ్ఞానాలకు అను కూలంగా మారుతూ వ్యవహారాలపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి మరి. ఈ పరిణామాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా వ్యాపారాలు, సృజనాత్మక వ్య క్తులు సహా అనేక కంపెనీలు తమ హక్కుల పరిరక్షణ కోసం తమ తమ స్థానాల్లో పోరాటం చేస్తున్నారు.



# ఫిబ్రవరి 1 నుంచి ఈ యూపీఐ లావాదేవీలు రద్దు

వచ్చే నెల 1 నుంచి యూపీఐ చెల్లింపులు చేస్తున్నారా. అయితే జాగ్రత్త. ఎందుకంటే మీరు తరచుగా చేసే వివిధ చెల్లింపుల విధానాన్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ మార్చేసింది. ఇప్పుడు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక అక్షరాలు ఉన్న అన్ని లావాదేవీలను తిరస్కరించనున్నట్లు తెలిపింది. పేమెంట్ ఎంచుకున్నప్పుడు ప్రత్యేక అక్షరాలు (ఆల్ఫాన్యూమరిక్ కాకుండా) ఉన్న లావాదేవీ ఇకపై అమల్లో ఉండవు. అంటే మీరు చెల్లింపులు చేసినప్పుడు యాప్ లావాదేవీఆల్ఫాన్యూమరిక్ రూపంలో ఉన్న వాటిలో ప్రత్యేక అక్షరాలు ఉంటే అవి తిరస్కరించబడతాయి.ఇవి మాత్రమేగత జనవరి 9న జారీ చేసిన సర్క్యులర్‌లో సాంకేతిక వివరణలను అనుసరించి, లావాదేవీ సరైన రూపంలో ఉండాలని సూచించింది. ఇందులో కీలకంగా కేవలం ఆల్ఫాన్యూమరిక్ అక్షరాలతో మాత్రమే ఉండాలని నిర్ణయించబడింది. చెల్లింపుల వ్యవస్థలో పాల్గొనే సంస్థలు, వ్యక్తులు ఈ మార్పు ప్రకారం, అవసరమైన ఫార్మాట్‌లో ఉంచుకోవాలని సూచించారు. ఈ మార్పులన్నీ పూర్వం యూపీఐ ఫ్రేమ్‌వర్క్‌కు అనుగుణంగా ఉండటానికి, సాంకేతికంగా సరైనదిగా ఉండేలా మార్పు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రత్యేక అక్షరాలు, పంక్చుయేషన్లు లేదా ఇతర ఎక్స్‌ట్రా అక్షరాలు అనుమతించరు.





## కాంచన 4లో ఆ ఇద్దరు హీరోయిన్లకు ఛాన్స్

హార్రర్ కామెడీ జోనర్ సినిమాలకు దక్షిణాదితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ఫ్రాంఛైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్‌చాట్‌లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లనుందని.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీష్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు మనీశ్ షా. కాంచన సిరీస్‌కు హిందీలో కూడా మంచి క్రేజ్ ఉంది.




## దేవర -2 కోసం శివకు సెలవిచ్చా

### ఎన్టీఆర్ ఆసక్తికర విషాయాలు వెల్లడి

కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' మంచి విజయం సాధించి అభిమానుల్లో జోష్ నింపింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కావడంతో రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తారక్ 'దేవర2' గురించి మాట్లాడారు. 'దేవర' సీక్వెల్ ఎప్పుడొస్తుంది అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో మా బాధ్యత మరింత పెరిగింది. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుంది. దీన్ని ప్రేక్షకులకు నచ్చేలా తీయడానికి మేం కొంత సమయం తీసుకోవాలను కుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ కూడా సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. కొరటాల శివ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. అందుకే ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఏమీ ఆలోచించకుండా ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేసి రమ్మన్నాను. ఆ హాలీడేస్ నుంచి వచ్చాక దీని పనులు ప్రారంభిస్తాం' అని చెప్పారు. లాస్ ఏంజెలెస్ తనకు మరో హోంటౌన్ అని ఎన్టీఆర్ చెప్పారు. 'ఆర్ఆర్ఆర్' సినిమా తర్వాత ఆ ప్రాంతం తన మనసుకు దగ్గరైందన్నారు. 'దేవర' విడుదల సమయంలో తాను విదేశాల్లో ఉన్నట్లు చెప్పారు. 24 ఏళ్ల సినీ కెరీర్‌లో తన సినిమా రిలీజ్ రోజు ఇంట్లో లేకుండా ఉండడం మొదటిసారి అని తెలిపారు. ఇక ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే రికార్డులు సొంతం చేసుకున్న 'దేవర' విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగిస్తోంది.

## దక్షిణాదిలో హీరోయిన్‌లంటే చిన్నచూపే

### కథానాయిక మాళవికా మోహనన్

దక్షిణాది చిత్రసీమలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నాయికలకు ఇవ్వరని, ఏ విషయంలోనూ పెద్దగా పట్టించుకోరని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది కథానాయిక మాళవికా మోహనన్. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'యుద్రా'లో ఈ భామ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడుతూ 'దక్షిణాదిలో హీరో కేంద్రంగానే సినిమాకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరుగుతాయి. కథానాయికలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. సినిమా సక్సెస్ అయితే ఆ క్రెడిట్ మొత్తం హీరోకే ఆపాదిస్తారు. ఒకవేళ పరాజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్‌ను అన్‌లక్కీ అని, ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందని మాట్లాడతారు' అని చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ సొగసరి 'రాజా సాబ్' చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయమవుతున్నది. ప్రభాస్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, అభినయానికి ఆస్కారం ఉన్న మంచి పాత్ర ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పింది.



## జాన్వీతో పుష్ప-3లో స్పెషల్ సాంగ్..!

దేవర సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా అతిలోక సుందరి శ్రీదేవి కూతురు, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. అయితే ఈ సినిమా ఆమెకి డ్రీమ్ కాలేకపోయింది. ఆమె పాత్రకు సినిమాలో పెద్ద స్కోప్ లేకపోవడంతో సినీ ప్రేమికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కాగా, ఆమె సొగసు, డాన్సులకు మాత్రం ఫిదా అయిపోయారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్ ప్రాజెక్ట్స్ తో పాటు చరణ్–బుచ్చి బాబు కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. ఇదిలా ఉండగానే టాలీవుడ్ కి చెందిన ఓ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జాన్వీపై కన్నేశాడు. ఏమైందని ఆశ్చర్యపోతున్నారా? ఇంతకీ ఏం జరిగిందంటే..సినిమా టికెట్‌లు. సుకుమార్, అల్లు అర్జున్, దేవి శ్రీ ప్రసాద్ ఈ ముగ్గురి కాంబినేషన్ లో పాన్ ఇండియన్ షేక్ చేసిన ఫ్రాంచైజీ 'పుష్ప'. పుష్ప 1 సినిమాలో 'ఊ అంటావా.. ఊఊ అంటావా' అనే స్పెషల్ సాంగ్ తో సమంత ఉర్రూతలూగించా, 'పుష్ప 2'లో శ్రీలీల 'కిస్సిక్'మనిపించింది. ఈ నేపథ్యంలోనే ఓ ఆంగ్ల మీడియా ఛానెల్ 'పుష్ప' మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ తో మాట్లాడుతూ 'పుష్ప 3'లో స్పెషల్ సాంగ్ ఎవరు చేయనున్నారని ప్రశ్నించాడు. దీనికి దేవి సమాధానమిస్తూ.. " 'పుష్ప 2'లోని కిస్సిక్ పాటలో ఎవరు నటించినా అంతర్జాతీయ స్థాయిలో పాపులర్ అవుతారని మాకు ముందే తెలుసు. శ్రీలీల అద్భుతమైన డ్యాన్సర్ కాబట్టి ఆమెను తీసుకుంటే బాగుంటుందని మేకర్స్‌కు చెప్పాను. ఎంతోమంది అగ్ర కథానాయికలు మొదటిసారి నా కంపోజిషన్‌లోనే ప్రత్యేక గీతాల్లో అలరించారు. పూజా హెగ్డే, సమంత, శ్రీలీల, కాజల్ అగర్వాల్ వీళ్లందరూ అగ్రస్థానంలో ఉన్నప్పుడే ఐటెమ్ సాంగ్‌ల్లో నటించారు. ఇక పుష్ప 3 సినిమాలో ఐటెమ్ సాంగ్‌లో కనిపించేవారి గురించి ఎప్పటి నుంచో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై దర్శక నిర్మాతలు తుది నిర్ణయం తీసుకుంటారు. పాట ఆధారంగా హీరోయిన్‌ను ఎంపిక చేస్తారు. మంచి డ్యాన్సర్లు అయితే బాగుంటుంది.





## షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ది ఫ్యామిలీ మ్యాన్-3

ఓటీటీ ప్రియులకు పరిచయం అక్కర్లేని వెబ్ సిరీస్‌లలో 'ది ఫ్యామిలీ మ్యాన్' ఒకటి. మనోజ్ బాజ్‌పాయ్, ప్రియమణి లీడ్ రోల్‌లో నటించిన ఈ సిరీస్ రెండు భాగాలుగా వచ్చి అమెజాన్ ప్రైమ్‌లో రికార్డులు నమోదు చేసింది. స్పై, థ్రిల్లర్‌గా వచ్చిన ఈ సిరీస్‌ను దర్శకద్వయం రాజ్ డీకే తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్ షూటింగ్ గత ఏడాది మేలో ప్రారంభమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నట్లు రాజ్ డీకే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ మ్యాన్ టీమ్‌తో దిగిన ఫొటోలను పంచుకున్నారు. ఈ ఫొటోలలో సమంత కూడా ఉండడం విశేషం. ఫస్ట్ సీజన్ టెర్రరిజం బ్యాక్‌డ్రాప్‌లో రాగా.. సెకండ్ సీజన్ శ్రీలంక రెబల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి హిట్ అందుకుంది. ఇక సెకండ్ సీజన్‌లో సమంత లీడ్ రోల్‌లో నటించడం విశేషం. అయితే 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' ఎక్కడైతే పూర్తైందో అక్కడి నుంచే 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' మొదలవుతుందని మేకర్స్ తెలిపారు. సీజన్ 3 ఎక్కువగా నార్త్ ఈస్ట్ ఇండియాలో బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు ప్రకటించింది. శ్రీకాంత్ తివారీ (మనోజ్ బాజ్‌పాయ్) పిల్లలు పెద్దవాళ్లు అవుతారు. ఆయనకు వయసు పెరిగినా సవాళ్లు వెంటాడుతూనే ఉంటాయి. అయితే ఈ సవాళ్లను శ్రీకాంత్ ఎలా ఎదుర్కొన్నాడనేది తెలియాలంటే సీజన్ 3 వచ్చేవరకు ఆగాల్సిందే.



## ప్రతిదాన్ని చివరిగా భావించే దశలో ఉన్నా : సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ చాలా కాలం తర్వాత బిజీగా మారిపోయారు. వరుస ఈవెంట్స్‌లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే, జీవితంలో ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో తాను ఉన్నానని సామ్ తాజాగా తెలిపారు. ఈ మేరకు ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరించొచ్చన్నారు. తాను మాత్రం కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. సవాలుగా అనిపించే పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ అండ్ డీకే ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారని.. వారితో వర్క్ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉంటుందని సామ్ చెప్పుకొచ్చారు. గొప్ప సినిమాలో నటించాననే ఫీల్ రాకపోతే వర్క్ చేయలేనని సామ్ వివరించారు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ %ఋన్ దీఖ్షుఒఅన% వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com